ఉద్యోగ అవకాశములు
శ్రీయుయిర్ ప్రభుత్వ సర్టిఫికేట్ కలిగిన శిక్షణ
ప్రభుత్వ ఆధ్వర్యంలో DRAWING TEACHERS, TRACERS, ARTISTS గాను మరియు ప్రవేశము ఉచితముగను బాగు తక్కువ ఖర్చుతో బోధించుటకు శ్రీయుయిర్ సర్టిఫికేట్ POSTAL బ్యాచ్‌లతో శిక్షణ
విద్యార్హత: 7th PASS TO DEGREE PASS/FAIL (వయస్సుతో నిమిత్తము లేదు)
జీతము: ట్రైనింగు జీతము నెలకు రూ 1250/- లు మరియు రూ 1600/- లు వరకు పొందవచ్చును
NOTE: ఈ పత్రిక చదివిన వారు A.P.GOVT ప్రభుత్వ ఉద్యోగములకు సంబంధించిన ఉచితముగా కొనుగోలు చేసుకొనుటకు రూ. 6/- లు M.O. చేసి పంపవచ్చును.
జీతభత్యములు నెలకు 550 B.C., S.C., STలకు 250
CORRESPONDENT
I.T.E. TRAINING CENTRE
REG. NO 14/88, CHILAKALURIPET-522616.

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 281
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు: దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు బుధవారం 10-8-88 సంపుటం: 75 సంచిక: 131 పుటలు: 8 వెల: రు. 1.00

For superb silverware crafted with traditional care. Rely on Bapalal.
A renowned name for over 70 years
24, కేథెడ్రల్ రోడ్, మద్రాస్ 600 086
బెంగళూరు: 473030 తీరు: 'BAPALALCO'

ఇది బొంబాయిలోని గోవాలియాటాంక్ మైదానం. ఈస్థలంలోనే 1942 ఆగస్టు 8న క్విట్ ఇండియా తీర్మానాన్ని అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఆమోదించింది. మరు నాడు మహాత్మాగాంధీ "క్విట్ ఇండియా"–"డూఆర్ డై" పిలుపు యిచ్చారు.

ఇది ఆనాటి దృశ్యం. జాతీయ పతాకానికి వందనం చేస్తున్న వారిపై పోలీసులు విజృంభించారు. చెదరగొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించారు. అయినా ప్రజలు మొక్కవోని సాహసంతో నిలిచారు. బొంబాయి రోడ్లపై రాకపోకలు నిరోధించారు. వీరే అలనాటిస్ఫూర్తి? ఇవన్నీ "నిరుడు కురిసిన హిమసమూహములేనా?

ఫోన్ల నిఘాపై లోక్‌సభలో జనతా పట్టీ

న్యూఢిల్లీ, ఆగస్టు 9: కర్నాటకలో రాజకీయ నాయకుల ఫోన్లపై నిఘా విషయమై లోక్‌సభలో ప్రశ్నించదలచిన జనతాపార్టీ ఒక పత్రిక ప్రచురించిన వార్తవల్ల బోల్తాపడింది.

కర్నాటకలో కొందరు రాజకీయ నాయకులు, మంత్రులు, జర్నలిస్టుల ఫోన్లపై నిఘా విషయం లోక్‌సభ జీరో అవర్‌లో ప్రముఖంగా చర్చకువచ్చింది.

ఈ విషయంపై ప్రశ్నోత్తరాలపుయంలో కూడా సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. అప్పుడు ప్రధాని శ్రీ రాజీవ్ జోక్యం చేసికొని భారత టెలిగ్రాఫ్ చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం దుర్వినియోగం చేయకుండా చూస్తామని హామీ యిచ్చారు.

జీరో అవర్‌లో అధికారపక్షసభ్యులు దీనిపై ప్రత్యేక చర్చకు డిమాండ్ చేయగా జనతా నాయకుడు శ్రీ షడు రండావతే యీ విషయంపై న్యాయ విచారణ జరిపించాలన్నిడిమాండ్ చేశారు.

అయితే అసలు ఈ విషయం తె.దే సభ్యుడు శ్రీ సి. మాధవరెడ్డి, జనతా సభ్యుడు శ్రీ రండావతే టెలికమ్యూనికేషన్లశాఖకు వేసిన ప్రశ్న రూపంలో వుంది. మంగళవారం ఉదయం 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక ఒక వార్తను ప్రచురిస్తూ కర్నాటక ప్రభుత్వం ఇంటలిజెన్స్ ప్రత్యేక ఐ.జి. జూలై 11న ఫోన్లపై నిఘా వుంచవలసిందిగా జారీచేసిన ఆదేశాల పోలో ప్రతిని ప్రచురించింది. దానితో శ్రీ రండావతే యిరుకున పడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 51 మంది ఫోన్లపై నిఘా వుంచారని టెలికమ్యూనికేషన్ల మంత్రి శ్రీ వీర్ బహదూర్ సింగ్ వారిపేర్లు సభకు తెలిపారు. కర్నాటక ప్రభుత్వం టెలిగ్రాఫ్ చట్టాన్ని దుర్వినియోగపరుస్తోందని ప్రధాని శ్రీ రాజీవ్ యీ సందర్భంగా హెచ్చరించారు. అయితే ఫోన్లపై నిఘాకు శ్రీ హెగ్డే ఆదేశించారా! లేక యిది మరొక రికుట్రా అనే విషయం యింకా తేలవలసివుందని ఆయన అన్నారు. ఈ ఆదేశాలు శ్రీ హెగ్డే యిచ్చివుంటే శోచనీయ విషయమేనని అంటూ యీ విషయంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని శ్రీ మిశ్రా కోరారు.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే టెలిగ్రాఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తె. దే. నాయకుడు శ్రీ ఉపేంద్ర ఆరోపించారు. శ్రీ ఉపేంద్ర వ్యాఖ్యలను రికార్డు నుండి తొలగించాలని హోంమంత్రి శ్రీ బూటాసింగ్ డిమాండ్ చేశారు.

టెలిఫోన్లపై నిఘా అనేదిమౌలికంగా ప్రభుత్వానికి పౌరునికి సంబంధించినదని వాటిపై నిఘా చేయటం పౌరుని వికాసాన్ని భగ్నంచేయటమేనని బి. జె. పి నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వాని విమర్శించారు. ఈ పని కర్నాటక ప్రభుత్వమే చేసివుంటే విచారకరమనిఆయన అన్నారు.

రాజకీయ నాయకుల ఫోన్లపై నిఘా చేయటం ద్వారా శ్రీరామకృష్ణహెగ్డే వారిని 'బ్లాక్‌మెయిల్' చేస్తున్నారని వెంటనే ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ సురేష్ పభోరి డిమాండ్ చేశారు.

ఫోన్లపై నిఘా విషయంలో చాలా తీవ్రమయినదని అన్నారు. అయితే ఫోన్లపై నిఘాకు శ్రీ హెగ్డే ఆదేశించారా! లేక యిది మరొక రికుట్రా అనే విషయం యింకా తేలవలసివుందని ఆయన అన్నారు. ఈ ఆదేశాలు శ్రీ హెగ్డే యిచ్చివుంటే శోచనీయ విషయమేనని అంటూ యీ విషయంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని శ్రీ మిశ్రా కోరారు.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే టెలిగ్రాఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా వుండేవిధంగా టెలిగ్రాఫ్ చట్టాన్ని సవరించటానికి ప్రభుత్వం సిద్ధంగావుందని హోంమంత్రి శ్రీబూటా సింగ్ రాజ్యసభలో తెలిపారు.

రాజకీయ నాయకుల ఫోన్లపైనిఘాకు అనుమతించినందుకు ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే రాజీనామా చేయాలని కాంగ్రెస్ (ఐ) సభ్యులు డిమాండ్ చేశారు. అయితే యీనిర్ణయతంగగల అంతా కేంద్రం ఆధ్వర్యంలోనే సాగుతోందని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

హెగ్డేను ముంచినకర్నాటకఐ.జి.

పార్లమెంటు సభ్యులు ఫోన్లపై నిఘా చేయటం వారి హక్కులకు భంగకరమని స్పీకర్ శ్రీ బలరాం జాక్కర్ అన్నారు.

అధికార యంత్రాంగాన్ని తమ ప్రయోజనాలకు వాడుకుంటున్న శ్రీ హెగ్డే రాజీనామా చేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. నారాయణస్వామి డిమాండ్ చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ అజిత్‌సింగ్, కర్నాటక అమ్మతివాద నాయకుడు శ్రీ దేవెగౌడ ఫోన్ సంభాషణకూడా నిఘా వేసి తెలుసుకున్నారని శ్రీ స్వామి ఆరోపించగానే అధికారపక్ష సభ్యులు 'సిగ్గు సిగ్గు'అని కేకలు వేశారు.

బి.జె.పి. సభ్యుడు శ్రీ కైలాసపతి మిశ్రా మాట్లాడుతూ వార్తా పత్రికలలో వచ్చిన వార్త ఆరోపించారు.

పార్లమెంటు సభ్యుల ఫోన్లపై నిఘా చేయటం వారి హక్కులకు భంగకరమని స్పీకర్ శ్రీ బలరాం జాక్కర్ అన్నారు.

అధికార యంత్రాంగాన్ని తమ ప్రయోజనాలకు వాడుకుంటున్న శ్రీ హెగ్డే రాజీనామా చేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. నారాయణస్వామి డిమాండ్ చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ అజిత్‌సింగ్, కర్నాటక అమ్మతివాద నాయకుడు శ్రీ దేవెగౌడ ఫోన్ సంభాషణకూడా నిఘా వేసి తెలుసుకున్నారని శ్రీ స్వామి ఆరోపించగానే అధికారపక్ష సభ్యులు 'సిగ్గు సిగ్గు'అని కేకలు వేశారు.

బి.జె.పి. సభ్యుడు శ్రీ కైలాసపతి మిశ్రా మాట్లాడుతూ వార్తా పత్రికలలో వచ్చిన వార్త ఆధారంగా ఆరోపించారు.

హెగ్డే డిమాండ్

కర్నాటక అసమ్మతివాద నాయకుడు శ్రీ దేవెగౌడతోసహా కొందరి ఫోన్లపై నిఘా వున్న విషయం తనకు తెలియదని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే విలేఖరులతో అన్నారు. తనఫోన్లకూడానిఘాలో వున్నాయని యీ వ్యవహారంపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

పోలీసు అధికారుల గురించి తనకు ఏమీ తెలియదని, అయితే అన్ని రాష్ట్రాలలోనూ సమాచార సేకరణకు ఇంటెలిజెన్స్ విభాగం యీపనికి పాల్పడుతూ వుంటుందని తనకు చెప్పారని, అవిధానం పోవాలని తాను చెప్పానని శ్రీ హెగ్డే అన్నారు.

బూటా హామీ

రాజకీయ నాయకుల ఫోన్లపై నిఘా కేంద్రానికి కానీ, కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖకు కానీ ఎలాటి సంబంధమూలేదని హోంమంత్రి శ్రీ బూటా సింగ్ అన్నారు. రాజకీయ నాయకుల ఫోన్లపై నిఘా చేయవలసిందిగా తాము ఆదేశించలేదని అయన అన్నారు. శ్రీ వీర్‌బహదూర్‌సింగ్ కూడా యీ విషయాన్ని చెప్పారు.

టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిన వార్త కర్నాటకలో దిగజారిపోయిన రాజకీయాలను సూచిస్తోందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కుంకర్ణి విమర్శించారు. స్మగ్లర్లు, విదేశీ మారకద్రవ్యం నిబంధనలను ఉల్లంఘించిన వారి ఫోన్లపై నిఘా వుండవచ్చును కానీ కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ హెగ్డే అసమ్మతి వాదులపై యీ ఆయుధాన్ని ఉపయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు.

శ్రీయుతులు వీరప్ప మొయిలి, పి. గుండూరావు, దేవెగౌడ, బంగారప్ప, గుడుపాదస్వామి, మంత్రి శ్రీ రమపతి, ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి నాగరత్నమ్మ, కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీ కార్యాలయం, లంకేశ పత్రిక సంపాదకుని ఫోన్లపై నిఘా వుందని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ వీర్‌బహదూర్‌సింగ్ తెలిపారు.



ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 9: గత ఎనిమిదేళ్ళుగా గల్ఫ్‌లో నిరాఘాటంగా జరుగుతున్న ఇరాన్-ఇరాక్ పోరాటానికి తెరపడింది. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి మధ్యవ్యక్తిత్వంలో జరుగుతున్న రాజీ చర్యలు ఎట్టకేలకు ఫలించాయి.

తక్షణం పోరాటాన్ని నిలిపి వేస్తామని ఇరాన్, ఇరాక్ దేశాలు ప్రకటించాయి. ఈనెల 20వ తేదీ నుంచి కాల్పుల విరమణ పాటించాల్సిందిగా రెండు దేశాలను ఐక్యరాజ్యసమితి కోరినట్లు సమితి ఉన్నత కార్యదర్శి న్యూయార్క్‌లో సోమవారం రాత్రి తెలియచేశారు.

అయితే ఈ ప్రకటన వెలువడిన కొద్ది నిముషాల్లోనే ఇరాన్, ఇరాక్‌లు రెండూ కాల్పుల విరమణకు సుముఖంగా ఉన్నట్లు ప్రకటించాయి.

1980 సెప్టెంబర్ 22వ తేదీన ప్రారంభమయిన గల్ఫ్ యుద్ధంలోఇరు పక్షాలలోనూ పది లక్షల మంది వరకు చనిపోయివుంటారని భావిస్తున్నారు.

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జేవియర్ పెరెజ్ డీక్యూల్లర్ కాల్పుల విరమణకు సంబంధించి భద్రతా మండలిలో ప్రకటన చేశారు.

తమ ఆధ్వర్యంలో సమగ్ర శాంతి ఒప్పందం కుదుర్చుకునేందుకు ఈనెల 25 నుంచి ముఖాముఖీ సంభాషణలకు గాను తమతమ ప్రతినిధులను జెనీవా పంపించవలసిందిగా అయన ఇరాన్, ఇరాక్, దేశాలను కోరారు.

అంతర్జాతీయంగాగుర్తించినసరిహద్దుల నుండి సైన్యం ఉపసంహరణ సుమారు 10వేల మంది సైనికులను పరస్పరం మార్చిడి చేసుకోవడం ఇంకా అనేక విషయాలపై జెనీవాలో చర్చిస్తారు.

కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే తేదీకి 3 రోజుల ముందు మొత్తం 1100 కి.మీ సరిహద్దు వెంబడి 350 మంది గల ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళాన్ని నియమిస్తారని శ్రీ డీక్యూల్లర్ ప్రకటించారు.

భారత్ సాయం

భారతదేశంతోసహా మరో 25 దేశాలు ఈ శాంతి పరిరక్షణ దళంలో పనిచేసేందుకు, సైనికులను పంపడానికి తమ అంగీకారాన్ని తెలిపాడు.

సర్వత్రా హర్షం

గల్ఫ్‌లో కాల్పుల విరమణపట్ల ప్రపంచమంతటా హర్షం వ్యక్తమయింది. దీనివల్ల పోరాటం అంతం కాగలదన్న ఆశాభావాన్ని భద్రతా సమితి వ్యక్తంచేసింది.

ఈ సమస్యను పరిష్కరించినందుకు అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ సమితి ప్రధాన కార్యదర్శిని అభినందించారు.

ఇరాక్‌లో శెలవు

శాంతియుత వాతావరణానికి వేదిక ఏర్పడిన దృష్ట్యా ముఖ్యంగా కాల్పుల హోరు నుండి బాంబు భయాలనుండి ఉపశమనం కలిగిన దృష్ట్యా శేషమంతటా సంబరాలు జరుపుకోడానికి ఇరాక్ మూడురోజులు శెలవు దినాలను ప్రకటించింది.

టైనా కాల్పుల విరమణ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసింది.

చమురు ధరలు పెరుగుతున్నాయ్

గల్ఫ్‌లో యుద్ధం ముగుస్తున్నదన్న వార్తలు అందీ అందకముందే లండన్‌లోని మార్కెట్లలో చమురు ధరలు అప్పుడే పెరగడం మొదలుపెట్టాయి.

8 సంవత్సరాలుగా సాగిన ఈ యుద్ధం వల్ల ఇరాన్-ఇరాక్‌లు రెండూ ఆర్థికంగా చిక్కిపోయాయి.

ప్రాజెక్టులకోసం అన్న నిరాహారదీక్ష

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9:

రాష్ట్రానికి చెందిన పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర అనుమతిని సాధించేలావికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు నిరాహారదీక్ష చేయాలని, ప్రతిపక్షనిన్నింటినీ కలుపుకొని ఆందోళన జరపాలని భారతీయ జనతాపార్టీకి చెందిన శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి, జనతాకు చెందిన శ్రీ వి. నర్సిరెడ్డి సూచించారు.

మంగళవారం నాడు శాసనసభలో నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలకు సంబంధించిన పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ వారు పైసూచన చేశారు. నేర్యపునీరు, విద్యుచ్ఛక్తి శాఖలకు కేటాయించిన మొత్తాలను పరిశీలిస్తే అంచనాలేమో అకాశంలో, నిధులేమో పాతాళంలో వున్నాయని శ్రీ ఇంద్రసేనారెడ్డి వ్యాఖ్యానించారు.

ప్రాజెక్టుల విషయంలో మనం ప్రతిపాదించిన కేంద్రాన్ని విమర్శిస్తున్నామనీ, ఆ విమర్శలో కొంతమేరకు నిజంలేక పోలేదనీ కేంద్రం కాంగ్రెసేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలపట్ల పక్షపాతం చూపుతున్నదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ శాసన సభ్యులు ప్రాజెక్టుల సంజూడుకోసం కృషి చేయాలని ఆయన కోరారు.

గతంలో నర్సిరెడ్డి దియ్యం కోసం దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి నిరాహార దీక్ష చేశారనీ, అదే విధంగా మన ముఖ్యమంత్రి కూడ నిరాహారదీక్ష చేసి పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతిని సాధించాలని ఆయన సూచించారు.

ఇది ఇలా వుండగా కేటాయించిన నిధులను సరిగా ఖర్చుపెట్టకపోవటంలో నిధులు కూడ మురిగిపోయిన సంఘటనలు వున్నాయని ఆయన చెప్పారు. సచివాలయంలో పైరవీలు చేసుకున్న వారికే కాంట్రాక్టులు లభిస్తున్నాయని శ్రీ రెడ్డి ఆరోపించారు.

కాలువల నిర్వహణ సరిగాలేకపోవటంవల్ల చాలాచోటుల పూడిపోయాయనీ పూడికలు తీయించాల్సిన అవసరముందని ఆయన అన్నారు.

ఏప్రాంతానికి ఎంతనీటిని కేటాయించాలనే విషయంపై ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ రెడ్డి కోరారు. ఈ సమావేశం పలితంగా ప్రాంతీయ అసమానతలు, వైషమ్యాలు తలెత్తనివే అభిప్రాయాన్ని ఏర్పరచాలని ఆయన కోరారు.

ఏప్రాంతానికి ఎంతనీటిని కేటాయించాలనే విషయంపై ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ రెడ్డి కోరారు. ఈ సమావేశం పలితంగా ప్రాంతీయ అసమానతలు, వైషమ్యాలు తలెత్తనివే అభిప్రాయాన్ని ఏర్పరచాలని ఆయన కోరారు.

మంగళవారం నాడు శాసనసభలో నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలకు సంబంధించిన పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ వారు పైసూచన చేశారు. నేర్యపునీరు, విద్యుచ్ఛక్తి శాఖలకు కేటాయించిన మొత్తాలను పరిశీలిస్తే అంచనాలేమో అకాశంలో, నిధులేమో పాతాళంలో వున్నాయని శ్రీ ఇంద్రసేనారెడ్డి వ్యాఖ్యానించారు.

ప్రాజెక్టుల విషయంలో మనం ప్రతిపాదించిన కేంద్రాన్ని విమర్శిస్తున్నామనీ, ఆ విమర్శలో కొంతమేరకు నిజంలేక పోలేదనీ కేంద్రం కాంగ్రెసేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలపట్ల పక్షపాతం చూపుతున్నదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ శాసన సభ్యులు ప్రాజెక్టుల సంజూడుకోసం కృషి చేయాలని ఆయన కోరారు.

గతంలో నర్సిరెడ్డి దియ్యం కోసం దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి నిరాహార దీక్ష చేశారనీ, అదే విధంగా మన ముఖ్యమంత్రి కూడ నిరాహారదీక్ష చేసి పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతిని సాధించాలని ఆయన సూచించారు.

ఇది ఇలా వుండగా కేటాయించిన నిధులను సరిగా ఖర్చుపెట్టకపోవటంలో నిధులు కూడ మురిగిపోయిన సంఘటనలు వున్నాయని ఆయన చెప్పారు. సచివాలయంలో పైరవీలు చేసుకున్న వారికే కాంట్రాక్టులు లభిస్తున్నాయని శ్రీ రెడ్డి ఆరోపించారు.

కాలువల నిర్వహణ సరిగాలేకపోవటంవల్ల చాలాచోటుల పూడిపోయాయనీ పూడికలు తీయించాల్సిన అవసరముందని ఆయన అన్నారు.

ఏప్రాంతానికి ఎంతనీటిని కేటాయించాలనే విషయంపై ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ రెడ్డి కోరారు. ఈ సమావేశం పలితంగా ప్రాంతీయ అసమానతలు, వైషమ్యాలు తలెత్తనివే అభిప్రాయాన్ని ఏర్పరచ

సవాళ్లనుఎదుర్కోండి; కుతంత్రాలనుభగ్నంచేయండి

ఈ రోజు... ఆగస్టు 9... క్విట్ ఇండియా దిన వార్షికోత్సవం. 1942లో ఇదే రోజున గాంధీ మహాత్ముడు... దేశ స్వాతంత్ర్య సమర చరమఘట్టంగా... సాధించండి లేదా మరణించండి అన్న పిలుపును దేశ ప్రజలకు ఇచ్చాడు.

ఒకరోజు ముందు అఖిలభారత కాంగ్రెస్ సంఘం చరిత్రాత్మకమైన బొంబాయి మహాసభలో బ్రిటీష్ పాలన అంతంకావాలని కోరుతూ ప్రఖ్యాత క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించింది.

క్విట్ ఇండియా దిన వార్షికోత్సవ సందర్భంగా దేశ మంతటా పలు కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. దేశ రాజధాని నగరమయిన ఢిల్లీలో యూత్ కాంగ్రెస్(ఐ)కార్యకర్తలసమావేశంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రసంగించారు.

"క్విట్ ఇండియా." "డు ఆర్ డై" తీర్మానం చేసిన బొంబాయి ఎ. ఐ. సి. సి.లో మహాత్మాగాంధీ, నెహ్రూ, పటేల్, ఆజాద్ ప్రభృతులు

దేశానికి ఎదురవుతున్న సవాళ్ళను యువజనులు ధైర్యంగా ఎదుర్కొనాలని, దేశంలో అస్థిరత్వం సృష్టించడానికి ప్రయత్నిస్తున్న శక్తుల కుతంత్రాలను భగ్నం చేయాలని శ్రీ రాజీవ్ గాంధీ ఉద్బోధించారు.

మహాత్మాగాంధీ ఆదర్శాలకు యువజనులు పునరంకితులై, జాతి నిర్మాణ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు.

శ్రీయుతులు హెచ్.కె.ఎల్. భగత్, శివశంకర్, జగదీష్ టైట్లర్ ప్రభృత కేంద్ర మంత్రులు, అనేక మంది, స్వాతంత్ర్య సమరయోధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ వరద ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను చేపట్టడంలో వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముందు దర్నా జరిపిన రాష్ట్రయువజన కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీమతి మేరీ రవీంద్రనాథ్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ వి. సుధాకర్‌రెడ్డి.

టీచర్లభర్తీపై త్వరలో అఖిలపక్ష సమావేశం

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 9:

విద్యాశాఖ, స్థానికసంస్థల పరిధిలో గల పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీకాకుండా ఉండడంవల్ల అనేకమంది సభ్యులు మంగళవారం శాసనసభలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సమస్యను చర్చించి, పరిష్కరించడానికి ముఖ్యమంత్రి సమక్షంలో విద్య, పంచాయతీరాజ్, పురపాలకశాఖ మంత్రులతోబాటు శాసనసభలోని వివిధ పార్టీనాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయిస్తామని సభాపతి శ్రీ జి. నారాయణరావు సభ్యులకు చెప్పారు.

జిల్లా విద్యాశాఖాధికారి ఆధీనంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో 1218 ఉపాధ్యాయ పదవులు ఖాళీగా ఉన్నాయనీ, ఉపాధ్యాయుల నియామకంపై విధించిన ఆంక్షను తొలగించాలని తమ శాఖ చేసిన విజ్ఞప్తిని ఆర్థిక శాఖ మాత్రప్రాయంగా అంగీకరించిందనీ, కనుక 15రోజుల్లో ఈ ఖాళీలను భర్తీ చేస్తామని విద్యా శాఖ మంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి సభకు హామీ ఇచ్చారు.

శ్రీయుతులు కె. ఆదెన్న, ఎం. కాశిరెడ్డి, వి. రాంభూపాల్ చౌదరి, ఎల్. చెంగారెడ్డి, ఎన్. వెంకటయ్య, సి. సర్వితెడ్డి, ఎన్. నరసింహారెడ్డి యు, సాంబయ్య ఉపాధ్యాయుల నియామకంపై ఆంక్షలు గూర్చి అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి జవాబిస్తూ ఉపాధ్యాయుల నియామకంపై ఆంక్షలు విధించడం జరిగిందనీ, అయితే ఆర్థిక పనికి అంతరాయం కలుగరాదనే ఉద్దేశ్యంతో ఉర్దూ ఉపాధ్యాయుల నియామకంపై ఆంక్షను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు.

శ్రీ కె. ఆదెన్న (తె.దే) ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక ఒక్క విద్యార్థి కూడా ఉత్తీర్ణత పొందని విషయం వాస్తవమా? అని అడిగారు. వైస్, లెక్చరర్లు బోధించే ఉపాధ్యాయులు లేక కొన్ని పాఠశాలల్లో తెలివిగల విద్యార్థులతో ఆ సబ్జెక్టులు బోధింప చేస్తున్నారని ఆయన అన్నారు.

ఒకప్రక్క నిరుద్యోగంతో సతమతమవుతుంటే మరో ప్రక్క నియామకాలపై ఆంక్షలు ఎందుకని శ్రీ వి. రాంభూపాల్ చౌదరి ప్రశ్నిస్తూ ఈఆంక్షలు ఎప్పుడు తొలగిస్తారని అడిగారు.

పంచాయతీరాజ్ శాఖ ఉపాధ్యాయుల నియామకంపైన, విద్యా శాఖ లోని ఉర్దూ ఉపాధ్యాయుల నియామకంపైన ఆంక్షలు ఎత్తి వేసినట్లు మంత్రి శ్రీఇంద్రారెడ్డి చెప్పారు.

రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో కన్నడ మరాఠి తమిళ ఉపాధ్యాయులకు సంబంధించి 98 ఖాళీలు ఉన్నాయనీ వీటి భర్తీకి త్వరలో చర్యలు తీసుకొంటామని జనతా పక్ష నాయకుడు శ్రీ సి. నర్సిరెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు.

కర్నాటక రాష్ట్రంలోని పాఠశాలల్లో 8,9,10 తరగతులకు తెలుగు ఉపాధ్యాయులను నియమించడంలేదని ప్రతిపక్షనాయకుడు శ్రీఎం.భాగారెడ్డి ఫిర్యాదు చేయగా, మొన్న కర్నాటక గవర్నర్ శ్రీ వెంకటసుబ్బయ్యతో ఈ విషయం తాను చర్చించాననీ, కర్నాటకలోని తెలుగుమీడియం పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకానికి తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీఇచ్చారని మంత్రి చెప్పారు. అయినప్పటికీ ఈ విషయమై కర్నాటక రాష్ట్రప్రభుత్వంతో గూడా చర్చిస్తామని శ్రీ ఇంద్రారెడ్డి చెప్పారు.

ఈరాష్ట్రంలో 20వేల ఉపాధ్యాయ పదవులు ఖాళీగా ఉన్నాయనీ, ఈ విషయంపై ముఖ్యమంత్రి సమాధానంఇస్తే బాగుంటుందని శ్రీ ఎన్. నరసింహారెడ్డి (జ) అన్నారు.

రాష్ట్రంలో 20వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగావుండి పాఠశాలలు మూతబడ్డాయని సి. పి. ఎం. నాయకుడు శ్రీ ఎన్. రాఘవరెడ్డి అన్నారు.

ఇదే విషయాన్ని సి.పి.ఐ నాయకుడు శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి సమక్షంలో విద్య, పురపాలక, పంచాయతీరాజ్ శాఖల మంత్రుల సమావేశం ఏర్పాటు చేసి, ఈ ప్రణాళికాంతానికి 10, 15 వేల ఖాళీలు భర్తీచేస్తామని చెప్పాలని కోరారు.

ఉపాధ్యాయులు లేని కారణాన 18వేల మంది విద్యార్థులు ఒక్క నూజివీడులో పరీక్ష తప్పారని శ్రీ డి. కె. నరసింహారెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి సమక్షంలోమంత్రులు వివిధ పక్షాల నాయకుల సమావేశం శాసనసభ సమావేశాలు ముగిసేలోగా ఏర్పాటు చేస్తామని సభాపతి తెలిపారు.

కట్నం కేసులో భర్త అరెస్ట్

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 9:

కట్నంకోసం భార్యను వేధించి ఆమె మృతికి కారణమైనందుకు బి.హెచ్.ఇ.ఎల్.లో టర్నర్‌గా పని చేస్తున్న లక్ష్మణాచారిని అరెస్టుచేసి జుడిషియల్ కస్టడీకి పంపారని హోం మంత్రి శ్రీ కోడెల శివప్రసాదరావు మంగళవారం శాసనసభలో తెలిపారు.

మరణించిన శ్రీదేవికి లక్ష్మణాచారికి 1985 మేలో వివాహమైందనీ వారికి రెండున్నర ఏళ్ళ కుమార్తె కూడా ఉందనీ అధికార పార్టీకి చెందిన శ్రీమతి రాజాన రమణి తదితరులు 304వ నిబంధన కింద ఇచ్చిన నోటీసుకు సమాధానం ఇస్తూ ఆయన చెప్పారు.

వివాహమయినప్పటి నుంచి లక్ష్మణాచారి మరింత కట్నం కోసం ఆమెను వేధిస్తున్నాడనీ అతను రెండవ వివాహం చేసుకొనే ఉద్దేశ్యంలో కూడా ఉన్నాడని దర్యాప్తులో తేలిందనీ ఆయన తెలిపారు.

లక్ష్మణాచారి బావమరిది నర్సింహారావు ఇంట్లో ఒక శుభకార్యానికి హాజరుకావడానికి గతనెల 13వ తేదిన గుమ్మడిదల గ్రామానికి దంపతులు వెళ్ళినప్పుడు ఇంటి అవరణలోగల మంచినీటి బావిలో శ్రీదేవి పడిపోయిందని ఆయన వివరించారు.

తీవ్రంగా గాయపడినందునఆమెను బి.హెచ్.ఇ.ఎల్. ఆస్పత్రిలో చేర్చగా అక్కడ చనిపోయిందని ఆయన చెప్పారు. తన కుమార్తెను ఆమె భర్తపంపాడని శ్రీ పాండురంగారావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు రిజిష్టర్ చేసుకొని మెదక్ జిల్లా జిన్నారం పోలీస్ స్టేషన్‌కు బదిలీచేశారని నిందితుడిపై తగిన చర్య తీసుకునేందుకు బి.హెచ్.ఇ.ఎల్. అధికారులకు నివేదిక కూడా పంపారని మంత్రి తెలిపారు.

బాంకుల జాప్యంపై పరిశీలనకు సంఘం

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 9:

షెడ్యూల్డు కులాల ఆర్థిక సహాయ సంస్థ అభివృద్ధికు మార్జిన్ మనీ విడుదల చేసిననప్పటికీ, బాంకులు రుణమొత్తాలను విడుదల చేయడంలో చేస్తున్న జాప్యాన్ని పరిశీలించి, ఈ పథకం పటిష్టంగా అమలు చేసేందుకు ఉన్నతస్థాయిసంఘాన్ని నియమించాలని సభాపతి చేసిన సూచనకు మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ప్రతిభాభారతి కె. అంగీకరించారు.

శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో సి.పి.ఎం. సభ్యులు సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, పి. వెంకటపతి, బి. వెంకటేశ్వరరావు ప్రభృతులు షెడ్యూల్డు కులాల ఆర్థిక సహాయ సంస్థ విడుదల చేసిన మార్జిన్ మనీని బాంకులు తమ బాంకులలో పుంచుకొనిబాంకులు ఇవ్వవలసిన డబ్బు మొత్తాలను విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయని విమర్శించారు.

మంత్రి శ్రీమతి ప్రతిభాభారతి జవాబిస్తూ ఈ విషయంలో బాంకులు కొంత జాప్యం చేస్తున్న విషయం వాస్తవమేనని అన్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలోగల సంఘాలు జాప్యం జరక్కుండా చూసేందుకు చర్యలు తీసుకొంటున్నాయని చెప్పారు.

పై సభ్యులతోపాటు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ రాష్ట్ర షెడ్యూల్డు కులాల ఆర్థిక సహాయ సంస్థ ఆర్థిక సద్దుకు కార్యక్రమంకోసం రంగారెడ్డి జిల్లాలో 1983-84 నుండి 87-88 వరకు రు. 233.11 లక్షల మార్జిన్ మనీని విడుదల చేసిందని చెప్పారు. అందులో సు. 200.01 లక్షలు ఖర్చుకాగా, రు. 33.10 లక్షలు బాంకులలో ఉన్నాయన్నారు.

నిధుల దుర్వినియోగం

కడపజిల్లా ప్రొద్దుటూరులోని గౌరీశంకర్ జూనియర్ కళాశాలలో బూటకపు హాజరుపట్టీ అరారంగా రు. 10 లక్షల విడుదల దుర్వినియోగం జరిగినట్లు మహిళా, శిశుసంక్షేమశాఖమంత్రి శ్రీమతి కె. ప్రతిభాభారతి వెల్లడించారు.

హాస్టల్‌లో లేని షెడ్యూల్డు కులాల విద్యార్థుల పేర్లను సంబంధిత అధికారుల పేర్లతో బూటకపు హాజరుపట్టీ నిర్వహించబడిందనీ, ఈవ్యవహారంపై కడపజిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని డెప్యూటీ డైరెక్టర్, మరోఇద్దరు అధికారులను ఏప్రిల్ 5న సస్పెండ్ చేసినట్లు మంత్రి చెప్పారు.

కడప జిల్లా జాయింట్ కలెక్టర్ విచారణ జరుపుతున్నారని సర్వ శ్రీ ఎన్. వేణుగోపాలాచారి, వి.మబ్బయ్య, కె. ఎర్రన్నాయుడు, ఎన్. సత్యనారాయణ, కె. సత్యనారాయణ, కె. హరీశ్వరరెడ్డి, ఎ. చంద్రశేఖర్ అడిగిన ప్రధాన ప్రశ్నకు జవాబుగా ఆ మె తెలిపారు.

దుర్వినియోగం జరిగిన డబ్బును రాబట్టడానికి చర్యలు తీసుకొంటామనీ, తప్పుచేసిన వారిని ప్రాసిక్యూట్ చేస్తామని మంత్రి శ్రీ ఎన్. రాఘవరెడ్డి ప్రభృతులకు హామీ ఇచ్చారు.

మెదక్ జిల్లా పిడుకుల గ్రామంలో పేద కార్మికుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి ఇచ్చిన నిధులలో జరిగిన దుంతకోణంపై సి.బి.సి.ఐ.డి.చే దర్యాప్తు జరిపిస్తామని మంత్రి శ్రీమతి ప్రతిభా భారతి హామీ ఇచ్చారు.

అంతకుముందు శ్రీ సి. విఠల్‌రెడ్డి జి. యాదగిరిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, అక్కడ నిధుల దుర్వినియోగం జరగలేదన్నారు.

200మంది కాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు9:

రాష్ట్రంలో ఒకవైపు వరద బాధితుల వల్ల ప్రజలనానాఇబ్బందులుపడుతుంటే వరద సహాయ కార్యక్రమాలను కరవు సహాయ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టకుండా రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు అసెంబ్లీ ముందు దర్నా జరిపిన రాష్ట్రయువజన కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీమతి మేరీ రవీంద్రనాథ్‌ను, రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు శ్రీవి. సుధాకరరెడ్డితో పాటు దాదాపు 200 మంది యువజన కాంగ్రెస్(ఐ) కార్యకర్తలను ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

మంత్రికి స్పీకర్ ఆదేశం

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9:

హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలను మహానగరంగా ప్రకటించే విషయమై సరైన సమాధానంతో సభకు రావలసిందిగా సభాపతి శ్రీజి. నారాయణరావు పురపాలక శాఖ మంత్రి శ్రీ వి. వి. మోహన్‌రెడ్డిని ఆదేశించారు.

శాసనసభలో మంగళవారం శ్రీ వి. రాంభూపాల్ చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ మోహన్‌రెడ్డి జవాబిస్తూ జంటనగరాలను మెట్రోపాలిటన్ సిటీగా ప్రకటించే ప్రతిపాదనగానీ, ఓవర్సీస్ డెవలప్‌మెంట్ ఏజెన్సీను భూగర్భ మార్గాలను నిర్మించేందుకు ప్రభుత్వం సహాయాన్ని కోరలేదని చెప్పారు.

మంత్రిఇచ్చిన సమాధానం సత్యదూరమని శ్రీ రాంభూపాల్‌చౌదరి అన్నారు.

తనకు తెలిసినంతవరకు ఈ నగరం మెట్రోపాలిటన్ సిటీ అనీ, అధికారులు మీకు సరైన సమాధానంఇవ్వడంలేదని సభాపతి శ్రీజి. నారాయణరావు అన్నారు. ఈ నగరంలో మెట్రోపాలిటన్ సిటీ స్ట్రీట్‌లు ఉన్నారని సభాపతి అంటూ, సరైన సమాధానం తీసుకురండి అని శ్రీ నారాయణరావు మంత్రిని ఆదేశించారు.

పది లక్షలు జనాభా మించితే మహానగరం అంటారనీ, ఇక్కడ 20లక్షల జనాభా ఉన్నదని మంత్రి అన్నారు. మహానగరాలను కేంద్ర ప్రభుత్వం ఎ, బి.. సి అనే వర్గాలుగా విభజించిందనీ, ఈ నగరం 'బి' క్లాస్ పరిధిలో ఉన్నదని మంత్రి చెప్పారు.

ఈ నగరాన్ని 'ఏ' క్లాస్ పరిధిలోకి కేంద్రం తేవాలని ఆయన అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం.వెంకటరెడ్డి మాట్లాడుతూ 'ఏ' క్లాస్ పరిధిలోకి తేవడానికి మార్గదర్శక సూత్రాలు ఏమిటి? నగరంలో ఎక్కడెక్కడ సబ్‌వేలు నిర్మిస్తున్నారని అడిగారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (సిపిఐ) మాట్లాడుతూ జంటనగరాల చుట్టూ అనేక కాలనీలు, గ్రామాలు ఇష్టంవచ్చిన రీతిలో విస్తరిస్తున్నాయని, అక్కడ నీటి, మురుగునీటి సౌకర్యాలు లేవని అన్నారు. నగరం చుట్టూ 20 కిలోమీటర్ల పరిధిని నగరంలో చేర్చి 'గ్రేటర్ హైదరాబాద్' గా ప్రకటిస్తారా? అని అడిగారు.

జనతా సభ్యుడు శ్రీ నాయని నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ నగరాన్ని మహానగరంగా ప్రకటించడం మాట అటుంచి, ఈ నగరంలో చెత్తాచెదారం మురికి పెరిగిపోయి గ్రామపంచాయతీ కన్నా అధ్వాన్నంగా తయారైందని వివరించారు. నగరపాలక సంస్థకు నిధులు ఇవ్వి లోక్లాసు పర్యటిస్తారా? అని ప్రశ్నించారు.

అనంతరం మంత్రి బిల్లుకు వైఖరి చెప్పమని శ్రీ ఎ. నరేంద్ర ప్రశ్నించారు.

ఖాయిలా పరిశ్రమల స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9:

రాష్ట్రంలో ఖాయిలాపడ్డ పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటి యాజమాన్య బాధ్యతలను కార్మికుల అప్పగించేందుకు వీలుగా ఒక శాసనం చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు కార్మిక శాఖ మంత్రి శ్రీ పి. శివారెడ్డి వెల్లడించారు.

అంతకుముందు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు గుంటూరులోనిఐజరంగ్ జనవనార మిల్లు నిరవధికంగా మూతబడిన అంశాన్ని ప్రస్తావించి, కార్మికుల స్థితిగతులపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ఈ మిల్లులు యాజమానిని ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడంలేదని వారు ప్రశ్నించారు. ఈ మిల్లును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ మిల్లు యాజమాన్యంపై ప్రభుత్వానికి ఎటువంటి సానుభూతి లేదనీ, పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద యాజమాన్యానికి నోటీసు ఇస్తామని మంత్రి శ్రీ శివారెడ్డి చెప్పారు.

రాష్ట్రంలో 41 ఖాయిలాపడ్డ పరిశ్రమలు ఉన్నాయనీ, వీటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, కార్మికులకు యజమాన్యంలో భాగస్వామ్యం కల్పించేలా చట్టంచేసే యోచన ప్రభుత్వానికి ఉన్నదని అయన చెప్పారు.

గత రెండేళ్ళుగా ఈ మిల్లు మూతపడి కార్మికులకు వేతనాలు లేక అల్లాడి పోతున్నారని ఒక కార్మికుడు ఆకలి చావుకు గురయ్యాడని శ్రీ పి. వెంకటపతి అన్నాడు.

ఖాయిలాపడిన పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన నడపాలని శ్రీ ఎం. రామకృష్ణారావు అన్నారు.

ఐజరంగ్ జరవనార మిల్లును ప్రభుత్వం స్వాధీనం చేసుకోడానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్లు గుంటూరుజిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు చేసిన ప్రకటన ఎంతవరకు యదార్థమని శ్రీ సి. హెచ్. జయరాంబాబు అడిగారు.

ఈ జనవనార మిల్లు తెరిపించడానికి 9 సమావేశాలు జరిపామనీ, ఈనెల 2న జరిగిన సమావేశంలో 8వ తేదీలోగా మిల్లు తెరవకపోతే దీర్ఘకాలిక కౌలుకు ఇస్తామని యజమాన్యాన్ని హెచ్చరించామని మంత్రి చెప్పారు. యాజమాన్యం తిరిగిరాలేదనీ, నిన్న పెబిల్స్ సందేశం పంపారనీ, అయినప్పటికీ పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద నోటీసు ఇస్తామని మంత్రి చెప్పారు.

శ్రీ కోటేశ్వరరావు ప్రకటనను ప్రస్తావిస్తూ, జూన్ 22న ముఖ్యమంత్రి ఈ విషయమై ఒక సమావేశం జరిపారనీ, దాని ఆధారంగా శ్రీ కోటేశ్వరరావు ఆ విధమైన ప్రకటన ఇచ్చి ఉండవచ్చునని మంత్రి చెప్పారు.

అమిల్లు కార్మికులు పస్తులు ఉంటున్నారనీ, ఆకలిచావులు సంభవిస్తున్నాయని శ్రీ మహమ్మద్ జానీ చెబుతూ, ఈమిల్లు యాజమాన్యం పట్ల ఎందుకు ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని అడిగారు.

ఈ యాజమాన్యంపై ప్రభుత్వానికి నమ్మకంలేకనే ఆఫ్‌కాలానికి కార్మికుల వేతనాల క్లెయిములు చెల్లించాలని యాజమాన్యానికి నోటీసులు ఇచ్చామని మంత్రిచెప్పారు. ఆ మిల్లు యజమాని అరెస్టు గూర్చి చట్టరీత్యా చర్య తీసుకుంటామని అయన చెప్పారు.

శ్రీ యుతులు పి. వెంకటపతి, పి.రామయ్య, ఎం. రామకృష్ణారావు, ఎన్.రామరెడ్డి అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ రిజర్వ్ బాంకులో సహా బాంకర్లతో సంప్రదింపులు జరిపి, తర్వాత కార్మిక, పరిశ్రమల శాఖలతో అనేకసార్లు చర్చలు జరిపినట్లు చెప్పారు. ఇందుకు రోడుగా, మిల్లును తిరిగి ప్రారంభించడానికి కృషి చేస్తూ, ప్రత్యామ్నాయంగా తగిన యాజమాన్యాన్ని గుర్తించడానికి మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు.

త్వరలో మిల్లును ప్రారంభించడానికి ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకొంటోందన్నారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించినందుకు మిల్లుపై చట్టపరమైన చర్య తీసుకొంటున్నామన్నారు.

పాక్ ఆయుధపాటవం పెరిగింది భారత్‌కు ముప్పు తెచ్చింది

న్యూఢిల్లీ, ఆగస్టు 9:

పాకిస్తాన్ తన రక్షణ పాటవాన్ని పెరుగుతూ పోయేందుకు భారత దేశానికి దెబ్బే అయినా తన కార్యక్రమాల్ని మాత్రం ఆపటం లేదు. ఆస్ట్రేలియా తయారు చేసిన అతిశక్తి వంతమయిన యుద్ధ విమానం మిరేజ్-3 ను పాకిస్తాన్ కొనుగోలు చేసిందని అమెరికా నుండి వెలువడే రక్షణ విషయాలను తెలిపే ఒక వారపత్రిక పేర్కొంది.

రాయల్ ఆస్ట్రేలియన్ ఎయిర్ ఫోర్స్ (రాఫ్) అటీవల తయారు చేసిన ఎంట్రాన్సిస్ మిరేజ్-3ని పాకిస్తాన్‌కు అమ్మింది. పాకిస్తాన్ కొనుగోలు చేసిన 60 మిరేజ్-3ల వెల ఒక్కొక్కటి 10 లక్షల అమెరికన్ డాలర్లు అవుతుంది. ఆస్ట్రేలియాలోని ఉమెరా నుండి ఈ మిరేజ్-3ను పాకిస్తాన్‌లోని కమరా ఎయిర్ నాటకల్ కాంప్లెక్స్‌కు తరలించవలసింది. ఇప్పటి వరకు పాక్-ఆస్ట్రేలియాల అయుధ కొనుగోలు ఒప్పందాలు చేసుకోవాలని అనేక పర్లు ప్రయత్నించి చివరకు 10,38లక్షల అమెరికన్ డాలర్ల ఖరీదుకు ఒక్కో మిరేజ్-3ని కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది.

ఇప్పటికే పాకిస్తాన్‌వద్ద 70మిరేజ్-3రకం యుద్ధ విమానాలు 7విభాగాలుగా ఉన్నాయి. వీటికి రోడుగా ఇప్పుడు ఈ 60 ప్రొత్త మిరేజ్-3లువచ్చి చేరుతున్నాయి.

ఇదిలావుండగా పాకిస్తాన్ రక్షణ శాఖకు మరో చిక్కు వచ్చిపడింది. పాక్ అమ్ములపొదిలో ఇప్పటికే చైనా అయుధాలు చేరివున్నాయి. ఈ మిరేజ్-3లు కూడా ఇప్పుడే వచ్చిపడ్డాయి. వీటన్నింటిని ఎక్కడ, ఎలా అమర్చుకోవాలి అన్న సంశయంలో పడింది. కమరా కాంప్లెక్స్‌లో ఎఫ్-6 యుద్ధవిమానాలను పునర్ నిర్మించే కర్మాగారం, వివిధ రకాలయిన యుద్ధవిమానాలను అయుధాలను మరమ్మత్తు చేసే సదుపాయాలున్నాయి. అమెరికా చేయూతతో నడిచే ఈ కమరాకాంప్లెక్స్ చైనా యుద్ధవిమానాలు ఎఫ్-7 లను కూడా మరమ్మత్తు చేయగలదంటే ఎంత పాటవం కల్గినదో అర్థమవుతుంది.

పాకిస్తాన్ బహుళార్థసాధక రాడార్‌లను చైనా,అమెరికాల సహాయంతో తయారు చేసుకొంటోంది. ఇలా అమెరికా, చైనాలు పాకిస్తాన్‌ను ఉపయోగించుకోవడం ద్వారా భారత్ భద్రతకు ముప్పుతెస్తుండగా ప్రస్తుతం ఆస్ట్రేలియా కూడా వీటికి పంత పాడుతుండటంతో పాకిస్తాన్ అయుధపాటవం ఉన్నతస్థాయికి చేరింది.

పాకిస్తాన్‌కు రష్యా హెచ్చరిక

మాస్కో, ఆగస్టు 9:

ఆఫ్ఘనిస్థాన్ విషయమై కుదిరిన జెనీవా శాంతి ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘిస్తున్నందువల్ల ఆఫ్ఘనిస్థాన్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు కాలు పెట్టకుండా చేస్తామని రష్యా పాకిస్తాన్‌ని హెచ్చరించింది.

కాబూల్‌లో రష్యా విదేశాంగ మంత్రి ఆఫ్ఘనిస్థాన్ ప్రెసిడెంటు నజీబుల్లామ కలుసుకొని చర్చలు జరిపారు. వీరి చర్చల అనంతరం ఈ హెచ్చరిక వెలువడింది.

ఆఫ్ఘనిస్థాన్ అంతరంగిక వ్యవహారాల్లో కలుగజేసుకోమని ఒప్పందంపై సంతకం పెట్టిన పాకిస్తాన్ పదే పదే ఉల్లంఘిస్తూ ఉండటం వల్ల రష్యా తీవ్ర అధిక్షేపణ తెలిపింది.

మహంతాపై హత్యాయత్నం

గౌహతి, ఆగస్టు 9:

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల కుమార్‌మహంతా అధికార నివాసం వద్దవున్న యిద్దరు అంగరక్షకులపై ఒక యువకుడు దాడిచేసి గాయపరిచాడు. ఆ యువకుని వెంటనే పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ మహంతా సందర్శకులను కలుసుకునే సమయంలో యీ యువకుడు సందర్శకులు వేచివుండే గదిలో ప్రవేశించాడు. వెంటనే గగవద్గీత చదవటం ప్రారంభించాడు. ముఖ్యమంత్రి అంగరక్షకులు అతడిని బయటకు పంపటానికి ప్రయత్నించగా వారిద్దరిని ఆ యువకుడు కత్తితో పొడిచాడు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ యువకునిపేరు మహేంద్రదాస్ అని, అతడు బారెపేట జిల్లా బహోరీనుండి వచ్చాడని తెలిసింది.

తరువాత శ్రీ మహంతా విలేకరులతో మాట్లాడుతూ ఆ యువకుని నేను గుర్తించాను. అతడు యింతకు ముందు నన్ను కలుసుకున్నాడు" అనిచెప్పారు. పోలీసు, పార ఉన్నతాధికారులు, డి. జి. పి. ముఖ్యమంత్రి నివాసానికి హుటాహుటిన వచ్చారు. పోలీసులు ఆ యువకుని ప్రశ్నిస్తున్నారు.

శుక్రవారం నాడు అదోనిలో సందర్శంగా నిర్మానుష్యమైన మెయిన్‌రోడ్, అర్డివో కార్యాలయ సూపరింటెండెంట్లు మెమొరాండం సమర్పిస్తున్న వర్తక ప్రతినిధులు.

బస్సు ప్రమాదంలో 40 మంది మృతి

జమ్మూ, ఆగస్టు 9:

పూంచ్ సమీపాన సోమవారం రాత్రి సంభవించిన బస్సు ప్రమాదంలో 40 మంది మరణించారు. 50 మంది ప్రయాణీకులతో వస్తున్న ఈ బస్సు దుర్మిరాగు ప్రవాహంలో కొట్టుకుపోయిందనీ ప్రమాదస్థలానికి చేరవలో వున్న వైనికులు 10 మందిని మాత్రం రక్షించగలిగారని అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

జోగిపేట, ఆగస్టు 9:

మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల ప్రజాపరిషద్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారిగా ఉన్న శ్రీ ఖరీ మ్మొగన్ రాజేందర్‌నగర్‌పై ట్రాపింగ్ నిమిత్తమై వెళ్ళిన దుష్ట్యా పరిస్థానంలో వెటర్నరీ డాక్టర్‌గా పని చేస్తున్న శ్రీ రాజశేఖర్‌రెడ్డి యం. డి. ఓ. గా పదవీ బాధ్యతలు స్వీకరించాడు. (కం)

'జీసస్ ప్రేమాయణం' చిత్రంపై తీవ్రవివాదం

వాషింగ్టన్, ఆగస్టు 9 : ఎన్నో వివాదగ్రస్తమైన సినిమాలు వచ్చాయి. కాని ఇటీవల జీసస్ జీవిత చరిత్ర మీద తీసిన ఒక సినిమా తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ చిత్రం పేరు "లాస్ట్ టెంప్టేషన్ ఆఫ్ క్రైస్ట్."

ఈ చిత్రం రెండుమూడురోజుల్లో విడుదల అవుతోంది. ఈ చిత్రాన్ని నిషేధించాలని క్రైస్తవ మత నాయకులు హోరాహోరీ పోట్లాడుతున్నారు.

ఈ సినిమాను యూనివర్సల్ పిక్చర్స్, సినీప్లెక్స్ ఓడియన్‌పిలిమ్స్ అనే రెండు సంస్థలు కలిసి నిర్మించాయి.

ఈ చిత్రం గురించి హాలీవుడ్ ప్రముఖులు, క్రైస్తవ నాయకులు తీవ్ర వివాదానికి తలపడ్డారు. అంతేకాదు అమెరికా అంతటా ప్రజలలో ఇది తీవ్ర సంచలనాన్ని రేకెత్తించింది.

1955లో గ్రీక్ రచయిత నికోస్ కజంట్జాకిస్ వ్రాసిన నవల ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నవలలో జీసస్ ఇదమిద్ధమైన నిర్ణయాలు చేయలేని వ్యక్తిగాను, సందేహాలు ఉన్నవాడుగాను చిత్రించడం జరిగింది. అంతేగాక, ఒక స్వప్న సన్నివేశంలో మేరీ మాగ్దలిన్‌తో సెక్సు సంబంధాలు కలిగి వున్న దృశ్యం కూడా చిత్రంలో వున్నది. క్రీస్తును ఈ విధంగా చిత్రీకరించడమంటే, ప్రపంచంలోని కోట్లాది క్రైస్తవ మతస్థులను అవమానపరచినట్లే కాగలదని తీవ్ర వదంతులతో విమర్శలువచ్చాయి. దేవుని పుత్రుడైన జీసస్ తన భవిష్యత్తుపై తానే సందేహంతో కూడిన ప్రశ్నలు వేసుకున్నట్లు ఈ చిత్రంలో చిత్రీకరించబడింది.

ఈ చిత్రాన్ని విడుదల చేయకపుంచి, చెడు లేవో ప్రజలే నిర్ణయించుకుంటారని యూనివర్సల్ పిక్చర్స్ చైర్మన్ టామ్ పెల్లక్ అన్నారు.

పత్రికా సిబ్బంది పెన్షన్ పథకం : మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : పత్రికాసంస్థలలోని పాత్రికేయులు, ఇతర ఉద్యోగులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టే ప్రతిపాదనను నిపుణుల బృందం పరిశీలిస్తుంది.

జీవిత బీమా సంస్థ చైర్మన్ అధ్యక్షతన ఈ నిపుణుల బృందం ఏర్పాటు చేయబడినట్లు నేడు లోక్‌సభలో కార్మిక మంత్రి శ్రీ దిండేశ్వరిదూబే, శ్రీ ఎస్.డి. సిన్హాల్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

ఈ నిపుణుల బృందంలో ఇతర సభ్యులు : ఎల్.ఐ.సి. మాజీ చైర్మన్ ఆర్. కె. దయాలా, ప్రెస్ కమిషన్ మాజీ కార్యదర్శి ఎమ్. వి. దేశాయ్, వర్కింగ్ జర్నలిస్టులకు చెందిన ఇద్దరు ప్రతినిధులు, నాన్ జర్నలిస్టు ఉద్యోగుల తరపున ఒక ప్రతినిధి, ఆర్థిక మంత్రిత్వశాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్, కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎంప్లాయర్స్ తరపున ఒక్కొక్క ప్రతినిధి వుంటారు.

జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టు ఉద్యోగులకు పెన్షన్ నిధి ఏర్పాటు చేయడానికిగాను ఒక పథకాన్ని రూపొందించే విధాన్నదా, యజమానులు, ఉద్యోగులు సంయుక్తంగా డబ్బు చెల్లించడానికి పిలున్నదా, లేదా, ఉద్యోగులే బచ్చికంగా డబ్బు చెల్లించాలా-అనే అంశాన్ని ఈ బృందం పరిశీలిస్తుందని మంత్రి శ్రీ దూబె వివరించారు.

పెన్షన్ పథకం వర్తించేందుకు కనీస సర్వీసు అర్హతగా వుండాలా లేదా అన్న అంశాన్నికూడా పరిశీలిస్తుంది.

పెన్షన్ చెల్లింపురేట్లు కూడా పరిశీలిస్తుంది.

పెన్షన్‌డబ్బు తీసుకోడానికి, ఈ పథకం నిర్వహణబాధ్యత, దానికి సంబంధించిన యంత్రాంగం మొదలైన అంశాలపై కూడా ఈ బృందం సిఫారసులు చేస్తుంది.

స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

రైల్వేకోడూరు, ఆగస్టు 9 : మండల కేంద్రమైన చిట్వేలి గ్రామంలో పామోలిన్ స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని, ఆ మండలంలోని చాక దిగో దీర్లు, విజ్ఞప్తి చేసారు. కోడూరునుంచి నూనె తెచ్చుకొనేటందుకు, ఇబ్బందులకు గురి అవుతున్నట్లు చెప్పారు. అనవసరంగా రవాణా చార్జీలు చెల్లించాల్సి వస్తోంది అన్నారు. చిట్వేలిలో పామోలిన్ నూనె గోదాంకూడ వుందని చెప్పారు. చిట్వేలినుంచి నూనె గ్రామీణ ప్రాంతాలకు సులభంగా తరలించవచ్చని అన్నారు. (కం)

కలువబాల
తాజా సంచిక విశేషాలు...

ప్రత్యేక వ్యాసాలు :
★ ప్రీ ఏషియన్ మహిళల బాస్కెట్‌బాల్
★ పవర్‌కట్ ఇక్కట్లు (నేనిలా అనుకుంటున్నాను)
★ సామాన్య గృహిణులపై మహానాడు ప్రభావం (చర్చ)
★ బొట్టు బిళ్ళలతో
★ ఆడవారిని హింసించేవారినేం చేయాలి? (గ్రామీణస్త్రీల అభిప్రాయం)
★ పద్నుజాకార పు "కచ్‌వర్క్" (కుట్టు-అల్లికలు)

కథలు :
– ఏందులందున ఏ విందు
– కూతురు-కోడలు (పెద్ద కథ)
– అర్ధరాత్రి స్వతంత్రం
– ఆచరణలో హింసవాదు

సీరియల్స్ :
★ శాంతాశ్రమం
★ మురళీ-మురళీ
★ డియర్ మైడియర్

శీర్షికలు :
ఇవి మీకు తెలుసా? , వండ్లు తింటే మంచిది! , పెళ్ళి సంబరాలు , మహిళా వికాసం , పిల్లల మీద ఆటల ప్రభావం , కవి చమత్కారం , మొటిమల నివారణ , రాశిఫలం , బిస్కత్తులోయ్ బిస్కత్తులు , గ్రాండ్ స్వామీకి

సంఘ విద్రోహులపై చర్యపట్ల డీలర్ల హర్షం

హైదరాబాద్, ఆగస్టు 9 : మామూలు యివ్వనందుకు కత్తిగట్టి సనత్‌నగర్‌లోని నెం. 744 చవకధర దుకాణంపై దాడిచేసి దుకాణదారుని కొట్టిన సంఘ విద్రోహశక్తులను పోలీసు అధికారులు పట్టుకొని అరెస్టు చేసినందుకు డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు శ్రీ అంజయ్య శ్రీ నరసింగదాస్‌శర్మ, షేక్‌బర్హనుద్దీన్ తమ హర్షం వెలిబుచ్చారు. పోలీసు కమీషనర్ శ్రీ టి. సూర్యనారాయణరావుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ దౌర్జన్య సంఘటన 6వ తేదీ సాయంత్రం జరిగింది. వెంటనే సనత్‌నగర్‌లోని చౌకధరల దుకాణాలు బంద్‌చేశారు. 7వ తేదీ ఉదయం మళ్ళీ తెరిచారు.

వ్యాయామ విద్యాశిక్షకుల సంఘం అభ్యర్థన

రాష్ట్రంలో వ్యాయామవిద్యాశిక్షకులు 5వేలమందినిపర్యోగులుగా వున్నారని, కనుక వెంటనే వివిధ పాఠశాలలలో ఖాళీలను భర్తీచేయాలని 1983లో ప్రభుత్వం యిచ్చిన హామీలను అమలు చేయాలని హైదరాబాదు జిల్లావ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం ప్రభుత్వాన్ని అర్థించింది. నేరుగా గానీ డి.ఎస్.సి ద్వారాగానీ భర్తీచేయాలని సూచించింది. లేనిపక్షంలో వయఃపరిమితి దాటిపోవచ్చని తెలిపింది.

సెట్విన్ శిక్షణా సంస్థపట్ల విద్యార్థుల అసంతృప్తి

హైదరాబాదు, ఆగస్టు 9 : సెట్విన్ స్వయంఉపాధికల్పనక్రింద మోతీనగర్‌లో నిర్వహిస్తున్న శిక్షణా సంస్థలో మొత్తం గ్రేడ్ లు 45 ఉన్నప్పటికి అందులో నడుస్తున్నవి 8 మాత్రమేనని "ఆంధ్రపత్రిక" సర్వేలో తెలిసింది.

ఈ సంస్థలో విద్యార్థులను చేర్చుకొనేటప్పుడు నెలకు కొంత స్టయిపండ్ ఇచ్చి శిక్షణ యిస్తామని చెప్పారని కాని ఏ ఒక్కరికి యింతవరకు స్టయిపండ్ లభించిన దాఖలాలు కనిపించలేదు.

ఈ సంస్థలో 6 నెలల శిక్షణా కోర్సులలో అడ్మిషన్‌లను తీసుకొని యింతవరకు మెటీరియల్ లేదని ప్రాక్టికల్స్ జరిపించడం లేదు. ప్రాక్టికల్స్ లేనపుడు థియరీ ఎందుకని విద్యార్థులు సంస్థకు హాజరు కావడమే మాని వేసినట్లు తెలిసింది.

ఈ శిక్షణా సంస్థలో ఎ. ఓ. మహ్మద్ కలీయుద్దీన్ ఏ విద్యార్థిని కూడా చేయదని, మెటీరియల్ వచ్చిన తర్వాత కాలేజికిరండి అంతవరకు మమల్ని వేధించవద్దని చెప్పి పంపిస్తున్నట్లు "సెట్విన్ పనితీరుపై" సర్వేకై వెళ్లిన "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో కొంతమంది విద్యార్థులు తెలిపారు.

ఈ శిక్షణా సంస్థలో చేరిన నిరుద్యోగ యువకులకు కనీసం బస్‌పాస్ సౌకర్యం కూడా కల్పించలేదని మరికొందరు తెలిపారు.

వెంటనే ఈ విషయంలో ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకొని సెట్విన్‌ను బాగుచేసి నిరుద్యోగులను కాపాడాలని కాలేజి విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.

నగర ధ్వని

1000 మురికివాడల్లో 150 కే పట్టాలు

హైదరాబాద్, ఆగస్టు 9 : పైలం పరిపాలన కాలంలో వంధిలోపున్న మురికివాడలు మన నగరంలో నేడు వెయ్యికి చేరుకున్నాయని నగరంలోని నగర జనాభా నేడు మురికివాడలలోనే నివసిస్తున్నారని జంటనగరాల మురికివాడల సంఘం అధ్యక్షులు శ్రీ అబాద్ యం.యం. జహంగీర్‌అలీ తెలిపారు.

నగరంలోని వెయ్యి మురికివాడలలో ప్రభుత్వం 455 మురికివాడలను గుర్తించి దాదాపు 150 మురికివాడలకు పట్టాలుపంపిణీకూడా చేసిందని. 55 మురికివాడలలో హౌసింగ్ స్కీమ్‌కూడా పూర్తయిందని దాదాపు 200మురికివాడలు పంపిణీలో గొడవలు జరిగి ఆగిపోయాయని, అయన తెలిపారు.

ఇప్పటివుప్పుడే యు.సి.డి. వారు ప్రభుత్వ గుర్తింపు 195 మురికివాడలను దరఖాస్తుచేశారని కొన్ని ప్రైవేట్ భూముల్లోఉన్న అభ్యంతరముగల మురికివాడలు 150వరకు ఉన్నాయని సుమారు 200 కోట్లు తగాదాల్లో ఉన్నాయని అయన తెలిపారు.

ప్రస్తుత డైరెక్టర్ పావయ్య వచ్చిన తర్వాత అన్ని పనులు పూర్తవుతున్నాయని అయన అన్నారు.

రాజగోపాలాచారిఉన్నప్పుడు జిల్లాల్లో పైలం యు.సి.డి. స్కీమ్ ప్రవేశపెట్టారని కాని నేడు అది పూర్తిగా నగరానికి పరిమితమైందని రంగారెడ్డి జిల్లాలో యు.సి.డి. స్కీమ్‌లేదని దానిని వెంటనే రంగారెడ్డిజిల్లాలో వర్తించే విధంగా చేసి రంగారెడ్డిజిల్లాలోగల వెయ్యి మురికివాడలనుకూడా అభివృద్ధి చేయాలని అయన కోరాడు.

మురికివాడలకు రెవెన్యూ డిపార్ట్‌మెంటువారు పట్టాలివ్వాలి. మున్సిపాలిటీవారు తె అవుట్ చేయాలి. ఒ.డి.ఎ.వారు లోన్ ఇవ్వాలని ఈ విధంగా అయితే అవి అభివృద్ధి జరావాలంటే కొన్ని వందల సంవత్సరాలు పడతాయని కావున యు.సి.డి.ని ఒక ప్రత్యేక సంస్థగా ఏర్పాటుచేసి దానికి సంపూర్ణ అధికారాలు అప్పగించి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ప్రతి జిల్లాకు బ్రాంచ్ తెరవాలని అయన కోరాడు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుకూడా యు.సి.డి.కి ప్రత్యేక నిధులు కేటాయించి అదుకోవాలని అప్పుడే గుడిసెవాసులు అన్ని సౌకర్యాలు పొందగలుగుతారని అయన "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ అన్నాడు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

బందిపోటు - సంధ్య 35, అంజలి, ద్వారకామాయి, సురేష్, రాజధాని, తారకరామ, మరణమృదంగం - సుదర్శన్ 35, ప్రశాంత్, ఆనంద్, యాదగిరి, కోణార్క్, శ్రీరమణ, మీరా, రాఘవేంద్ర, రామ్, సత్యం, శోభన, గోకుల్, శ్రీదేవి, ఆరాధన, నవరంగ్, మేనక, పాథెన్, సంపూర్ణ, జ్యోతి (రామచంద్రాపురం)

అశ్వద్ధామ - వెంకటేశ, మనోహర్, శివమహల్

దూస్రీరాణి - శాంతి, సాహసంసేయరా ఢింభకా - శ్రీనివాస, వెంకటాద్రి, బ్రహ్మపుత్రుడు - సంధ్య 70, ఖైదీ నంబర్ 786 - ఓడియన్, నర్తకి

ఘర్షణ - దేవి 70

యముడికిమొగుడు - సుదర్శన్ 70

శ్రీ వెంకటేశ్వర (పటాన్‌చెరు)

స్వర్ణకమలం - సత్తగిరి, భార్యాభర్తలు - సుభాష్, కొండవీటి సింహం - దీపక్, మీరాడిలక్స్

అభినందన - స్వామి

పనివాడే ప్రాణం - కల్పన

పృథ్వీరాజ్ - షా థియేటర్

నిరపరాధి చిన్నోడు - శారద

మిస్టర్ హీరో - యశోధర

చట్టంతో చదరంగం - శ్రీలక్ష్మి

రావుగారిల్లు - రాజ్యలక్ష్మి

త్రిమూర్తులు - రామచంద్రా

కూలీ - రాజేశ్వర్

నగలుమనిషి - శ్రీకృష్ణచిత్రమందిర్

హిందీ

అంధాయుధ్ - మహేశ్వరి, రామా, అమరావతి

హమ్‌లోపలేపరదేశ్ - వెంకటరమణ, సూరజ్, మంజు.

హులాల్‌కికమాయి - జమ్మద్, మిలన్, అజంతా, శామ్, రాజాడీలక్స్, షమా, తిరుమల, విమల్

కాలియా - పద్మావతి.

కన్వర్‌లాల్ - రామకృష్ణ 70, సాజిష్ - సంతోష్, నటరాజ్, సుందాడీలక్స్, సంగీతా పిక్చర్‌పాలెస్ (రామచంద్రాపురం)

రోటికపణాలపుర్‌మకాన్ - అల్కా

ఘర్‌ఘర్‌కి కహానీ - రాయల్

పత్తర్‌కి అవాజ్ - రామకృష్ణ 35, హమారా ఖాందాన్ - పరమేశ్వరి, బర్సాత్ - దిల్షాద్

కయామత్ సేకయామత్‌తక్ - సన్న

కష్టయ్య - లత

చోరీ మేరా కామ్ - అశోక్.

జుగ్ను - పల్లవిడీలక్స్

లోహా - బాలాజి

నగీనా - షహీన్‌షా

టేతేహైషాన్‌సే - ప్రకాష్

జాసేదోస్త్ - కమల్

ఆఖరిఅదాలత్ - గీత (రామచంద్రాపురం)

ఇంగ్లీషు

దిడెల్టాఫోర్స్ ఇన్ రెస్క్యూ - కుమార్ 70, సంగీత్ 70.

ది మెసెంజర్ - సైక్లైన్, లాండ్

ది ఆర్మర్ ఆఫ్ గాడ్ - సూర్య 35

ఎటాక్ ది ఫైటింగ్ ఈగిల్ - స్టెర్లింగ్

దిమిస్ట్ - సూర్య 70

మలయాళం

హెర్‌వైట్స్ - లైట్‌హౌస్

ఉదయం ఆటలు

తెలుగు

మరణమృదంగం - కుమార్ 70 (1.00)

అశ్వద్ధామ - పరమేశ్వరి

దూస్రీరాణి - రామకృష్ణ 70, సంధ్య 35, అరాధన

బందిపోటు - రామకృష్ణ 35

సాహసం సేయరా ఢింభకా - దేవి 70. విమల్

ప్రేమసాగరం - ఓడియన్, రామచంద్ర

భార్యా భర్తలు - షాలిమార్

ఖైదీ నంబర్ 786 - సటరాజ్. మహేశ్వరి

జమదగ్ని - సంధ్య 70 అంజలి

మురళీకృష్ణుడు - సుభాష్, వెంకటాద్రి, మనోహర్

కూలీ - సత్తగిరి

బ్రహ్మపుత్రుడు - శాంతి, రాజేశ్వర్, స్వర్ణకమలం - వెంకటేశ, మంజు

నగలు మనిషి - శ్రీనివాస, మీరా, అజంతా

కళ్ళు - దీపక్, అమరావతి

నిరపరాధి చిన్నోడు - రేమమహల్

ఘర్షణ - ప్రశాంత్, తారకరామ, మీరాడీలక్స్

హిందీ

లోపామెహబూబ్‌కా - దిల్‌షాద్

పిచాకరో - రాయల్

అంధాయుధ్ - సన్న, అనంద్

జవానీకి జత్రే - పద్మావతి

పాప్‌కిదునియా - సంతోష్

కయామత్ సేకయామత్‌తక్ - షమా

ఘర్‌ఘర్‌కి కహానీ - మిలన్

నగీనా - వెంకటరమణ

ఏక్‌జాన్‌హై హమ్ - శామ్

దుల్హాదుల్హాన్ - రాజాడీలక్స్

ఇజాజత్ - జమ్మద్

డాన్స్ డాన్స్ - యాదగిరి

మేరే హుజూర్ - శోభన

ఇంగ్లీషు

దిమిస్ట్ - సంగీత్ 70

ది బిస్ట్ - స్టెర్లింగ్

ఇ.పి.ఎఫ్. సిల్వర్‌జూబ్లీ స్కాలర్‌షిప్ పథకం

హైదరాబాదు, ఆగస్టు 9 : ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇ.పి.ఎఫ్) రజతోత్సవాల సందర్భంగా "సిల్వర్ జూబ్లీ స్కాలర్‌షిప్ స్కీమ్" అనే ఒక పథకాన్ని తన సభ్యులకోసం ప్రారంభించినట్లు ఇ.పి.ఎఫ్. ప్రాంతీయ కమీషనర్ శ్రీ సి.ఎస్. రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం సంప్రదించిన మీదట ఈ పథకాన్ని బరాడు చేశామని, కేవలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతించిన ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలలో చదివే విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ పొందే అవకాశం వుందని శ్రీ రెడ్డి తెలిపారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు 15. మెడికల్ విద్యార్థులకు 15 స్కాలర్‌షిప్‌లు ఇవ్వదలచినట్లు అయనతెప్పారు.

ఇ.పి.ఎఫ్ సభ్యులయిన ఉద్యోగుల నెలసరి ఆదాయం వెయ్యి రూపాయలకు మించకుండా, 10 ఏళ్ళు పండి పి.ఎఫ్. రుసుము చెల్లిస్తున్న వారయిన పిల్లలు మాత్రమే ఈ స్కాలర్‌షిప్ పొందడానికి అర్హులని అయన తెలిపాడు.

ఈ స్కాలర్‌షిప్ మొత్తం హాస్టల్స్‌లోవుంటూ ఇంజనీరింగ్, మెడిసన్ చదివే వారికి నెలకు రు. 125 ఇండ్లలోవుంటూ చదివేవారికి నెలకు రూ. 100 చొ ఇవ్వడం జరుగుతుందని శ్రీ రెడ్డి చెప్పారు. తమ తమ చదువుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారికి ఢిల్లీలో ఏర్పడ్డ ఒక ఇ.పి.ఎఫ్. స్కాలర్‌షిప్‌ల కమిటీ ఈ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నాయని అయన వివరించారు. ఈనెల 31వ తేదీలోపు ఈ స్కాలర్‌షిప్ కొరకు దరఖాస్తులు పంపవలసిందని శ్రీ రెడ్డి తెలిపాడు.

ఈ స్కాలర్‌షిప్ కొరకు దరఖాస్తులు పంపదలచినవారు రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ అనే చిరునామాకు పంపాలని అయన కోరాడు. అంతేకాక ఈ దరఖాస్తు ఫారాలు వరంగల్, కడప, గుంటూర్, ఏలూరులో ఇపిఎఫ్ కార్యాలయాల్లో అందిస్తాయని శ్రీ రెడ్డి తెలిపాడు.

మహాకాళీ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్

హైదరాబాద్, ఆగస్టు 9 : సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థాన సంస్థ ధర్మకర్తల సంఘం చైర్మన్ ఎన్నిక ఈనెల 4న జరిగింది.

దేవాదాయశాఖసహాయ కమీషనర్ ఈ ఎన్నిక నిర్వహించాడు. శ్రీ బెజిగం క్రిష్ణమూర్తిని మిగిలిన 4గురు ధర్మకర్తలు ఏకగ్రీవంగా ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ఎన్నుకోవటం జరిగింది. శ్రీ క్రిష్ణమూర్తి 3 సంవత్సరాలు ఈ పదవిలో కొనసాగుతాడు.

సిటీప్లానర్‌కు జైలు, జరిమానా

నగరపాలక సంఘం మాజీ సిటీప్లానరు ఎం.కృష్ణారెడ్డి అదాయంమించి ఆస్తులు, రొఖ్కపునిల్వలు, నగలు కలిగి వున్న నేరానికి అతనికి రెండవ అదిషనల్ స్పెషల్ జడ్జి రెండేండ్లజైలు రు. 30వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

భారత్‌లో "జిప్సీథియేటర్"

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : వేయ్యేళ్ల చరిత్ర గలిగిన రష్యా జిప్సీతెగవారి సంస్కృతి, ఆచారాలను ప్రతిబింబించే ఒక నాటక ప్రదర్శనను చూసే అవకాశం భారత ప్రజలకు కలుగ బోతోంది.

వచ్చేవారం నుండి భారతదేశంలో జరిగే సోవియట్ ఉత్సవాలలో భాగంగా ఈ నాటక ప్రదర్శన జరుగుతుంది. యీ సోవియట్ బృందం ప్రదర్శించే యీ నాటకం పేరు "రొమెనా" మొదట దీనిని కలకత్తా, పాట్నా, చండీగఢ్ లలో ప్రదర్శించిన తదుపరి ఆగస్టు 9నుండి 11వరకు ఢిల్లీ మూడు ప్రదర్శనలు జరుగుతాయి.

60ఏళ్ల క్రితం తయారయిన "రోమెనా" నాటక ప్రపంచంలో పలు దేశాల ప్రజల మన్ననలను పొందింది. 1981లో రష్యాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన "దఅర్టర్ ఫర్ పీపుల్సు ఫ్రెండ్‌షిప్" అవార్డు పొందిన యీ నాటికలో శ్రీ అపిహోగెనోవా, శ్రీ స్వెట్‌లోవ్, శ్రీనగుబిన్ వంటి రష్యా లోని ప్రఖ్యాత రంగస్థలనటులు పాల్గొంటున్నారు.

టపాకాయల ఫాక్టరీలో ప్రమాదం; ఇద్దరి మృతి

వియన్నా, ఆగస్టు 9 : వియన్నా పట్టణానికి తూర్పు-ఉత్తర ప్రాంతంలో టపాకాయల తయారి కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు మరణించారని, మరో అరుమంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు.

క్రిస్టమస్ కొరకు టపాకాయలు తయారు చేస్తున్న ఫ్యాక్టరిలో యీ ప్రమాదం సంభవించింది.

సరాశ్రయులను ఆదుకోండి

షాద్‌నగర్, ఆగస్టు 9 : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జడ్చర్ల మండలంలోని దాదాపు 50 ఇళ్ళు నేలమట్టం అయ్యాయని ఇళ్ళు కూలి నిరాశ్రయులయిన వారు స్థానిక ఎం.ఆర్.ఓ కార్యాలయంలో తమను ఆదుకోవలసిందిగా ధరఖాస్తులు చేసుకున్నారు.

బాలానగర్ మండలంలోని ఉదిత్యాల, సూరారం, వీరన్నపల్లి, మాచారం గ్రామాలలో కనీసం 60, 70 ఇళ్ళు కూలిపోయినాయి, వారికి తగిన ఆర్థిక సహాయం చేయాలని ఆ గ్రామ సర్పంచ్‌లు అధికారులను కోరారు.

ప్రకటన

సోషియల్ స్టడీస్ సబ్జెక్టుగా వుండి బి.ఎ.బి.ఇడి, పాసైన అభ్యర్థులనుండి 1పోస్టుకు దరఖాస్తులుకోరబడుచున్నవి. తగిన విద్యార్హతలు కలవారు వారి దరఖాస్తులను ఒక వారములోగా దిగువకన బడిన చిరునామాకు పంపుకొనవలెను ఇదివరలో దరఖాస్తులు పంపినవారు తిరిగి దరఖాస్తులు పంపనవసరం లేదు.

కరస్పాండెంట్
శ్రీ రామకృష్ణ జూనియర్ కళాశాల
కడప-516001

పుదుచ్చేరి ప్రభుత్వము
రెవిన్యూ శాఖ
ప్రకటన
(G. O. Ms. No. 74, dated : 3.8.88)

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన భూములు ప్రజోపయోగము నిమిత్తము అవగా యానాంలోని డాక్టర్ అంబేద్కర్ నగర్ గ్రామ షెడ్యూల్డ్ కులస్తులకు ఇండ్ల స్థలములను మంజూరు చేయుటకు గాను అవసరమగునని పుదుచ్చేరి ప్రభుత్వము వారు భావించినందున 1894 భూసేకరణ చట్టము 4 (1) సెక్షను సమక్షంలో (1894లోని కేంద్ర చట్టము-1) ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలుయగలందులకు ప్రకటించడమైనది. మరియు పుదుచ్చేరి లెఫ్టనెంట్ గవర్నరుగారు యానాం డిప్యూటీ కలెక్టరు (రెవిన్యూ) గారిని, వారి సిబ్బందిని మరియు వారి మనుష్యులను 4 (2) సెక్షను క్రింద అధికారములను వినియోగించుటకు సంపూర్ణ ఇందుమూలముగా అధికారము ఇచ్చియున్నారు. పరదు చట్టములోని 3 (ఎ) సెక్షను సమక్షంలో పుదుచ్చేరి లెఫ్టనెంట్ గవర్నరుగారు యానాం డిప్యూటీ కలెక్టరు (రెవిన్యూ) గారిని పరదు చట్టములోని 5 (ఎ) సెక్షనులోని కలెక్టరు విధులు నిర్వర్తించుటకుగాను నియమించడమైనది.

షెడ్యూలు

పట్టాలూకా పేరు : యానాం గ్రామము పేరు : మెట్టకూరు

వరుస సంఖ్య	సర్వే నెంబరు (టి. యస్. నెంబర్లు)	పల్లము / మెరక	భూస్వామి / అనుభవదారుని పేరు	పేర్కొనబడవలసిన స్థల విస్తీర్ణము
1	2	3	4	5
				హెక్-ఎ-సెం
1.	ఎ/5/1/15	వైత్యారీమెరక	మండ తిరపారెడ్డి సత్యన్నారాయణ తమారుడు	0-26-10
2.	ఎ/5/1/16	వైత్యారీ పల్లం	-డిటో-	0-25-40
3.	ఎ/5/3/1	వైత్యారీ పల్లం	-డిటో-	0-60-00
4.	ఎ/5/3/2	వైత్యారీ మెరక	-డిటో-	0-13-50
5.	ఎ/5/3/3	వైత్యారీ మెరక	-డిటో-	0-04-90
6.	ఎ/5/3/4	వైత్యారీ పల్లం	-డిటో-	0-23-45
			మొత్తం :	1-53-35

లెఫ్టనెంట్ గవర్నరుగారి ఉత్తర్వుల మేరకు
(సం) ప్రభుత్వ ఉపకార్యదర్శి.
No. Info/4829/SE(E)Advt/88, 4.8.88

భూసేకరణ ప్రకటన
కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు
ఆర్. సి. జి 6-9562/87, తేది : -7-1988
2ఎ-నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, అయ్యగారిపాళెం గ్రామంలోనున్న భూమి ప్రజాహితకార్యాలకు అనగా హరిజనుల ఇండ్లకు దారి ఏర్పరచుటకు అవసరమైనట్లు నెల్లూరుజిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ) చట్టంలోని 38వ సెక్షను ద్వారా సవరించిన విధముగా 1894 భూసేకరణ చట్టములోని 4 వ విభాగపు (1) వ ఉప విభాగంలోని నిబంధనను మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన దారంతరి ఎరుక నిమిత్తం ఇందు మూలముగా నోటీసు ఇవ్వడమైనది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టములోని 4 వ విభాగపు (2) వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు నెల్లూరుజిల్లా, పొదలకూరు మండల రెవిన్యూ అధికారికి ఆయన నిబ్బందికి, పనివారికి అధికారమిస్తున్నాడు.

పై చట్టములోని 3వ విభాగపు (సి) ఉప విభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరు వారు పొదలకూరు మండల రెవిన్యూ అధికారి వారికి ఆ చట్టంలోని 5 (ఎ) విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందు మూలముగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలం : పొదలకూరు గ్రామం : అయ్యగారిపాళెం

సర్వే నెంబరు	భూమియొక్క వివరము	అనుభవదారుని పేరు	భూమివిస్తీర్ణం ఎ.సెం.	సాగుభూమి లేక బీడు
199-1బి	నంజ	1) బందిలి రాగయ్య తండ్రి దీరయ్య	0.03	సాగుభూమి
		2) పూరిమెట్ల పెంచలయ్య	0.02	
		3) కట్టా రోశయ్య తండ్రి పిచ్చయ్య	0.02	
199-2బి	"	తల్లిక ఓబయ్య తండ్రి పెంచయ్య	0.06	"
211-1+2	"	1) పంచిపాటి వెంకట సుబ్బారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి మన్నారపు రమణయ్య	0.20	"
210-2బి	"	1) పంచిపాటి వెంకట సుబ్బారెడ్డి	0.04	"
		2) సోమరపు వెంకటరెడ్డి		
		మొత్తము :	ఎ. 0.37	

(సం.) ఎస్. పి. సింగ్,
కలెక్టరు ఇన్‌చార్జి, నెల్లూరు.

ఫ్రంట్ ఏర్పాటుకు హర్షం

హైదరాబాద్, ఆగస్టు 9 : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు హారవరోధాలు ప్రతిపక్షాలు ఒక ఫ్రంట్‌గా ఏర్పడటం శుభసూచకమని పలు సంస్థల అధ్యక్షులు ప్రకటించారు.

ఈ ఫ్రంట్ అధ్యక్షునిగా శ్రీ రామారావు, కన్వీనర్‌గా శ్రీ వి.పి. సింగ్ ఎంపిక కావటం ముదావహమని రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అహమ్మద్ షరీఫ్, రాష్ట్ర గృహ నిర్మాణసంస్థ అధ్యక్షుడు శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి, కోళ్ళు, చూంద అభివృద్ధిసంస్థ అధ్యక్షుడు శ్రీ కాపేటి లక్ష్మీనారాయణ, రాష్ట్ర యువశక్తి అధ్యక్షుడు శ్రీ పి. నాగేశ్వరరావు, పట్టు పరిశ్రమాభివృద్ధిసంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ.ఎం.రాధాకృష్ణ ఒక ప్రకటనలో హర్షంవ్యక్తం చేశారు.

ప్రతిపక్షాల విభేదాలను ఆసరా చేసికొని, మై

నేషనల్ పీపుల్స్ ఫ్రంట్ తీరు

జాతీయ స్థాయిలో కాంగ్రెసు (ఐ)కి ప్రత్యామ్నాయాన్ని రూపొందించుకొనడానికి ఏడు ప్రతిపక్షాలు కొంత కాలంగా జరుపుతున్న ప్రయత్నం ఈ 6, 7 తేదీలలో ఒక కొలిక్కి వచ్చింది. జనతా, లోక్‌దళ్, కాంగ్రెసు(ఎస్), జనమోర్చా, తెలుగుదేశం, అస్సాంగణపరిషత్, ద్రావిడ మున్నేట్ర కళగంల నాయకులు ఢిల్లీలో సమావేశమై "నేషనల్ పీపుల్స్ ఫ్రంట్" ఏర్పాటు చేసుకున్నారు. కాంగ్రెసు(ఐ)ని జాతీయ స్థాయిలో ప్రతిఘటించేందుకు ప్రతిపక్షాల మధ్య సఖ్యతను సాధించడానికి కొంత కాలంగా పట్టుదలతో కృషి జరుపుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్. టి. రామారావు చొరవ తీసుకుని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఫ్రంట్‌కి అత్యంత కీలకమైన కన్వీనర్ పదవి జనమోర్చా నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌కి లభించగా, అలంకార ప్రాయమైన చైర్మన్ పదవి శ్రీ రామారావును వరించింది. ఈ రెండు పదవులకు వీరిద్దరి నియామకం ప్రస్తుత రాజకీయ వాస్తవాలను ప్రతిబింబిస్తున్నదని కొందరు వ్యాఖ్యాతలు అంటున్నారు.

భావసారూప్యం ప్రాతిపదికగా దేశంలో రాజకీయ శక్తుల ధ్రువీకరణ జరిగి, రెండు పార్టీల వ్యవస్థ వృద్ధి చెందాలని కోరుకునే వారికి కొత్తగా ఏర్పాటైన నేషనల్ పీపుల్స్ ఫ్రంట్ మొత్తంమీద సంతృప్తి కలిగించ లేదనే చెప్పాలి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఏకైక జాతీయ పక్షంగా వెలుగొందిన కాంగ్రెసుపార్టీ, ఆ తరువాత కాలంలో ముక్కలు చెక్కలై అనేక రూపాంతరాలు పొందింది. ప్రస్తుతం కేంద్రంలోనూ, కొన్ని రాష్ట్రాలలోనూ అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెసు(ఐ) పార్టీ ఈ ముక్కలలో ఒకటి. అంతేకాక ఇప్పుడు నేషనల్ పీపుల్స్ ఫ్రంట్‌లో భాగస్వామి పక్షాలుగా ఉన్న జనతా, లోక్‌దళ్, కాంగ్రెసు(ఎస్), జనమోర్చాలు పేర్లు వేరైనా ఒకనాటి



కాంగ్రెస్ చీలిక పక్షాలేనన్న సంగతిని విస్మరించలేము. కాంగ్రెసు పార్టీ ఇలా ముక్కలు చెక్కలు కావడానికి కారణం వ్యక్తుల మధ్య విభేదాలే కాని, సిద్ధాంత పరమైనవిభేదాల వల్ల ఈ పరిణామం సంభవించిందని నమ్మటం కష్టం. ఫ్రంట్‌లోని మిగతా మూడు పార్టీలు ప్రాంతీయోద్యమాల ద్వారా ఆవిర్భవించినవే కాని అవి జాతీయ స్రవంతిలో అంతర్భాగమైనవికావు. భవిష్యత్తులో వీటి రూపం ఎలా పరివర్తనం చెందుతుందో చెప్పటం కష్టం. స్వర్గీయ అన్నాదురై అస్తమించిన అనతికాలంలోనే ద్రావిడ మున్నేట్రకళగంలో వచ్చిన మార్పులు, చీలికలు ఈ అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. ఫ్రంట్‌లోని కాంగ్రెసు దినుసు నాలుగు పార్టీల మధ్య భావసారూప్యం కొంత ఉన్నదని ఊహించ వచ్చుగాని, ప్రస్తుతానికి కాంగ్రెసు (ఐ)ని ప్రతిఘటించటమే ఏకైక లక్ష్యంగా ఉన్న ఈ ప్రాంతీయ పార్టీల భావాలతో వీటికి పొసుగుతుందని విశ్వసించటం కష్టం. కారణాలు ఏవైతేనేమి భారతీయ జనతాపార్టీ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కొత్త ఫ్రంట్‌లో చేరక పోవడం గమనార్హం. అయితే వీటితో ఏదో ఒక విధమైన పొత్తు కుదుర్చుకొనడానికి ఫ్రంట్‌లోని భాగస్వామి పక్షాలు జాతీయ స్థాయిలో కాకపోతే ప్రాంతీయ స్థాయిలో నైనా మున్ముందు ప్రయత్నించవచ్చు. లోక్‌సభకు ఎన్నికలు జరిగి, ఆ ఎన్నికలలో ప్రస్తుత ఫ్రంట్ గెలుపొందినట్లయితే ప్రధానమంత్రి పదవి ఎవరిని వరించాలన్న సమస్య ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో చెప్పటం కష్టం.

జంట నగరాలకు మంచి రోజులు?

రాష్ట్రానికి రాజధాని అన్నమాటేగానీ హైదరాబాద్‌లో కొన్ని కనీస అవసరాలు లేవు. కొన్ని అవసరాలు ఉన్నా లేనట్లు ఉన్నాయి. 32 ఏళ్ళుగా రాజధానిగా ఉన్నా మున్సిపల్ కార్పొరేషన్ గానీ, ప్రభుత్వం గానీ ఎందుకు పట్టించుకోవడం లేదో తెలియదు. హైదరాబాద్ పేరు చెప్పగానే కొట్ట వచ్చినట్లు మొట్ట మొదట కన్పించేది నీటి ఎద్దడి. పౌరులు సుమారు మూడు సంవత్సరాలుగా రోజు విడిచి రోజు నీటితోనే సరిపెట్టు కొంటున్నారు. నాగార్జున సాగర్ నుంచి జంట నగరాలకు నీరు తేవాలని ప్రభుత్వం ఇప్పటికి నిర్ణయించింది.

దీనికి కొంత ప్రతిఘటన ఉంది. ఈ అడ్డంకులను దాటి ఈ పథకం అమలు కావడానికి ఎంత కాలం పడుతుందో తెలియదు.

డ్రయినేజ్ సమస్య– ఈ వ్యవస్థను ఆధునికం చేయడానికి రు. 75 కోట్ల ఖర్చుతో ఒక బృహత్తర పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందని పురపాలక శాఖా మంత్రి శ్రీ బి. వి. మోహన రెడ్డి ఆదివారం నాడు నగరంలో జరిగిన ఒక సభలో వెల్లడించారు. ఈ పథకం తొలి దశ నిర్మాణానికి కేటాయించిన రు. 25 కోట్లలో ఇంతవరకు రు. 9 కోట్లు ఖర్చయింది. ఈ ఏడాది ఈ పథకానికి బడ్జెట్‌లో రు. 4 కోట్లు కేటాయించినట్లు కూడా మంత్రి చెప్పారు.

నగర పారిశుద్ధ్యం గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. ఏ ప్రాంతంలో ఏ రోడ్డు చూసినా చెత్తా చెదారం కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంది. పౌరులు కూడా ఈ పరిస్థితికి అలవాటు పడిపోయారని పిస్తుంది. ఏళ్ళ తరబడి సరైన వర్షాలు లేనందున ఈ చెత్త ప్రభావం అంతగా కనిపించ లేదు. కానీ ఇటీవల మంచి వర్షాలు రావడంతో నగరంలో రోగాలు ప్రారంభ మయ్యాయి. ఈ పరిస్థితిని మంత్రి శ్రీ మోహన్ రెడ్డి పసిగట్టి, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్యాన్ని పరిరక్షించడంలో అలక్ష్యం చేస్తే 24 గంటలలో సస్పెండ్ చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ హెచ్చరికతో పాటు మంత్రి ఆకస్మిక తనిఖీలను కూడా చేయదలిచారు. ప్రకటనలే కాకుండా అవసరమైతే చర్య తీసుకొని చూపాలి కూడా. మంత్రి యువకుడు, పట్టుదలకల వ్యక్తి. అంతే కాకుండా రాష్ట్రంలోని పట్టణాలను బాగు చేయాలన్న ధృఢ సంకల్పం ఉన్నవాడు. అందువల్ల రాజధాని నగరం అతి త్వరలో నిజంగా సుందర నగరం కాగల అవకాశాలు ఉన్నాయి.

నగరంలో మరో ముఖ్యమైన లోపం ఇళ్ళ నంబర్లు సరిగా లేకపోవడం, పాత బస్తీలో అనేక ఇళ్ళకు నంబర్లే లేవని మంత్రి చెప్పారు. నంబర్లు ఉన్న ఇళ్ళను గుర్తించడం కూడా సాధ్యం కాదు. నగరంలోని అన్ని ప్రాంతాలలోనూ ఇదే పరిస్థితి. ఆఫీసర్ల కాలనీలలోని ఇళ్ళ నంబర్లే సరిగా లేవు, మరో ప్రాంతంలోని ఇంటికి వెళ్ళాలంటేనే ఇబ్బంది. ఇక కొత్త వారి బాధ చెప్పనక్కర లేదు. మద్రాస్, బెంగుళూరు వంటి నగరాలలో మాదిరిగా ప్రతి చిన్న వీధికి పేరు ఉండి, ఆ వీధిలోని ఇళ్ళకు వరుస నెంబర్లు ఉండాలి. ఈ విషయం పట్ల గూడా మంత్రి శ్రద్ధ తీసుకోగలరనే ఆశిద్దాం.

నగర పాలక సంస్థకు, ప్రభుత్వానికి మధ్య సయోధ్య లేదు. కార్పొరేషన్ మజ్లిస్ అధీనం అయిన తరువాత మేయరుకు ముఖ్యమంత్రి దర్శనమే కరువైంది. ఇది విచారించవలసిన విషయం: అయితే పాలక సంస్థకు, ప్రభుత్వానికి మధ్య ఇటీవల సుహృద్భావం నెలకొన్నదని మంత్రి చెప్పారు. ఇందువల్ల అభివృద్ధి కార్యక్రమాలు ఇక ముందయినా చురుకుగా సాగుతాయని ఆశించవచ్చు.



[గత సంచిక తరువాయి]

మూ (శ్లో॥): మన్వాది భారతంకేచి॥ దాస్తీకాది తథాపరే
తథోపరి చరాద్యన్యే॥ విప్రాః సమ్యగధీయతే 56

భావము : కొందరు "నారాయణం నమస్కృత్య" అను శ్లోకమునుండి, వేక "ఓం నమో భగవతే వాసుదేవాయ" అను మంత్రమునుండియు కొందరు ఆస్తీకపర్వమునుండియు ప్రారంభించి పఠింతురు.

మూ (శ్లో॥): వివిధం సంహితా జ్ఞానం॥ దీపయన్తి మనీషిణః
వ్యాఖ్యాతుం కుశలాః కేచిత్॥ గ్రన్థార్థారయితుం పరే 57

భావము : విద్వాంసులీ భారత సంహితా జ్ఞానమును పటురీతులుగా ప్రకాశింపచేయుదురు. కొందఱు భారతమునకు వ్యాఖ్యన మొనరించి భావము తెలియజేయగా మరికొందరు తమ వికిరబుద్ధిచేత ధారణ మొనరింతురు.

మూ (శ్లో॥): తపసా బ్రహ్మ చర్యేణ॥ వ్యస్యవేదం సనాతనం
ఇతిహాసమ ఘంచక్రే॥ పుణ్యంసత్యవతీ సుతః 58

భావము : సత్యవతి కుమారుడైన వ్యాసభగవానుడు తపస్సు యొక్కయు బ్రహ్మచర్యము యొక్కయు, ఇలమువలన సనాతనమైన వేదమును విభజించి వేదార్థమును లోకపావనమైన భారతేతిహాసమున వివరించెను.

మూ (శ్లో॥): పరాశరాత్మ జోవిద్వాన్॥ బ్రహ్మర్షిః సంశితవ్రతః
తదాఖ్యాన వరిష్ఠంవై॥ కృష్ణద్వైపాయనః ప్రభుః 59
కృతమధ్యాప యానీహ! శిష్యానిత్యన్వ చింతయత్
తస్య తచ్చింతితం జ్ఞాత్వా॥ ఋషేర్వ్యాసాయనస్య వై 60
తత్రాజగామ భగవాన్॥ బ్రహ్మలోక గురుః స్వయం
ప్రీత్యర్థం తస్య వైవర్తే॥ లోకానాం హితకామ్యయా 61

భావము : ప్రశస్త వ్రతధారియు నిగ్రహానుగ్రహ సమర్థుడునుసర్వజ్ఞుడును పరాసరాత్మజుడును బ్రహ్మర్షియునైన కృష్ణద్వైపాయనుడు ఇతిహాస శ్రేష్ఠమైన మహాభారతమును రచించి శిష్యులచేత ఈ గ్రంథమధ్యయనము చేయించుట యెట్లు? అని చింతించుచుండగా వ్యాసుని విచారమును గ్రహించి లోకగురువైన బ్రహ్మ, వ్యాసుని ప్రీతికొఱకును లోకహితము కొఱకును స్వయముగా వ్యాసుని యాశ్రమమునకుదుదెంచెను.

మూ (శ్లో॥): తం దృష్ట్వా విస్మితోభూత్వా॥ ప్రాంజలిః ప్రణతః స్థితః
ఆసనం కల్పయామాస॥ సత్వైర్మునిగణైర్వృతః

భావము : వ్యాసుడు బ్రహ్మనుచూచి ఆశ్చర్యచకితుడై చేయలు జోడించి నమస్కరించి నిండ్రడియుండెను. మునిగణములతో కలిసి వ్యాసుడు బ్రహ్మకాసనమును సమర్పించెను.

[శేషం]



పాపం! తెలుగు పండితులు

అయ్యా, మన రాష్ట్ర ప్రభుత్వంచిరు. 398 లో నియమింపబడిన స్పెషల్ టీచర్లలో తెలుగు పండితులు మినహా మిగిలిన స్పెషల్ టీచర్లు అందరూ రెగ్యులర్ అయినారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ యన్.టి రామారావుగారు తెలుగులోనే చక్కటి, ప్రత్యుత్తరాలు జరుగవలెనని. అంతే కాదుగదా తెలుగుకు విపరీత ప్రాధాన్యత ఇచ్చిన ఈ రోజులలో కూడా తెలుగు పండితులు చేసుకొనిన పాపం ఏమిటో వారిని రెగ్యులర్ చేయరా! కాబట్టి దయచేసి తెలుగుపండితులను రెగ్యులర్ చేయవలసిందిగా కోరుచున్నాను.

సత్తి త్రినివాసరెడ్డి, కొండుపర్తి-533345.

రోడ్లను బాగుచేయండి!

అయ్యా, జంటనగరాలలో రోడ్ల మధ్య గోతులు విపరీతంగా ఉన్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఏ రోడ్డు చూసినా గుమకుంతో, గోతులతో కనిపిస్తుంటాయి. వర్షంపడి, ఆ వర్షపు నీరు అడుగోతులలో నిండివుండడం వల్ల, వాహనాలమీదపోయేవారు రోడ్లపై గోతులున్నాయని తెలుసుకోలేక, నీరు నిండిన గోతుల మీదుగా వాహనాలు పోనివ్వడంవల్ల, కోరి ప్రమాదాలు తెచ్చుకొని, ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు.

20, జూలై బుధవారంనాడు నగరంలోని పైరతాబాద్ ఎగ్జిక్ మోటార్‌పై వస్తున్న ఒక వ్యక్తి ఎడుగా రోడ్డు మీదనున్న గోతిని తప్పుకుందామని, లొందరలో తన మోటార్‌ను ప్రక్కకు త్రిప్పడంలో వెనుకగా వస్తున్న ఒక బస్సు ఆయన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఇంత నగరంలో ఏ రోడ్డు చూసినా పరమ చెత్తగా ఉంటుంది. ప్రభుత్వం వారు రోడ్ల సంగతి అసలు పట్టించుకోవడం లేదు. రోడ్లమధ్య ఎక్కువగా గోయలు ఉండడంవల్ల ఎంతోమంది ప్రమాదాలకు గురిఅవుతున్నారు. రోడ్లు బాగు లేకపోవడం వల్లనే జంటనగరాలలో ఎక్కువమంది ప్రమాదాలకు గురి అవుతున్నారని అటు పత్రికలు, యిటు మేలాంటివాడు విమర్శిస్తూ రాస్తున్నా, రాష్ట్రప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదు. ఎంత నిర్లక్ష్యం వ్యవహరిస్తుంది ఈ ప్రభుత్వం!

న్యాయపతి రమేష్‌బాబు, 1-4-880/2/23, గాంధీనగరం, న్యూబాకారం, హైదరాబాద్-500 380. (ఎ.పి),

మద్యపానం

అయ్యా! స్వరాజ్యంవచ్చిన తరువాత తహసిలుదారు కార్యాలయాల ముందు పానాసిలువచేసి పంచుతున్నారు. కల్లు దుకాణాలు, విదేశీమద్యాల సంగతి సరే సరి!

మద్యపాన నిషేధానికి ప్రభుత్వం కృషి అవసరం. మద్యపానాన్ని ప్రోత్సహించే విధానాలని ప్రభుత్వమే అనుసరిస్తే ఎలాగ?

వల్లగొండ వెంకటరామయ్య, పునులూరు-522 112.



మానవ శరీరంలో రోగనిరోధక వ్యవస్థ

(గతసంచిక తరువాయి)

ఫ్లూవైరస్‌ని గుర్తించిన "భక్షక కణాలు" ఆ ఫ్లూ వైరస్‌మీద యుద్ధం పటిపించగల టి-కణాలను వెతికి పట్టుకుని సమాచారాన్ని అందిస్తాయి. ఇది చాలా కీలకమైన సమయం. సమాచారాన్ని టి-కణాలకు వేగంగా అందచేసేందుకు భక్షక కణాలు ప్రయత్నిస్తుంటే, సమాచారం అంది రోగ నిరోధక వ్యవస్థ దాడి ప్రారంభించేలోగానే తన సంఖ్యను పెంచుకోవాలని ఫ్లూ వైరస్ కృషి చేస్తుంది.

సమాచారాన్ని అందించటమే కాక ఈ భక్షకకణాలు ఇంటర్ ల్యూకిన్-1 అనే ప్రొటీన్‌ని విడుదల చేస్తుంది. ఈ ప్రొటీన్ అటు టి- కణాలు ఉత్పత్తి ప్రారంభించటానికి సహాయపడుతుంది. అదే సమయంలో శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధం చేసే వ్యవస్థమీద పని చేస్తుంది. ఈ ప్రొటీన్ వర్యవల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. దానిని మనం జ్వరం అంటాము. శరీర ఉష్ణోగ్రత పెరగటం వల్ల ఫ్లూ వైరస్‌లు వాటి సంఖ్యను త్వరితగతిన పెంచలేవు,

ఫ్లూ వైరస్ సమాచారాన్ని అందుకున్న టి. కణాలు తమ సంఖ్యను పెంచుకుంటాయి, రోగ నిరోధక వ్యవస్థకు సంకేతం పంపించి శరీరాన్ని సమరానికి సిద్ధం చేస్తాయి, టి— కణాలు పంపిన సంకేతాన్ని అందుకున్న ఇతర భక్షక కణాలు, ఇతర రోగనిరోధక కణాలన్ని ఫ్లూ వైరస్‌లు వున్న ప్రాంతానికి త్వరగా వెళతాయి. అన్ని మిలియన్ల సంఖ్యలో కణాలు ఆ ప్రాంతానికి చేరతాయి కాబట్టే వైరస్‌లు ప్రవేశించిన ప్రదేశం కొద్దిగా ఉబ్బుతుంది. దానినే మనం

రక్తకణాలను ధ్వంసంచేస్తున్న పరాన్న భుక్కులు

వాపు అంటాం.

ఇదే సమయంలో కొన్ని టి.కణాలు వెళ్ళి శోషరస వ్యవస్థలో వుండే బి-కణాలతో కలుస్తాయి. ఈ కలయిక వల్ల బి- కణాలు తమ సంఖ్యను పెంచుకుంటాయి. ఈ బి- కణాలు స్వల్ప మార్పుతో "ప్రతి రక్షకాలను" ఉత్పత్తిచేసే కర్మాగారాలుగా వ్యవహరిస్తాయి. భారీ సంఖ్యలో ఉత్పత్తి అయ్యే ఈ ప్రతిరక్షకాలు ఫ్లూ వైరస్‌ని వెతుక్కుంటు వెళతాయి. ప్రతిరక్షకాలు ఫ్లూ వైరస్‌ని పట్టుపని భక్షక కణాలను తెరుచుకోనేలా చేస్తే అవి వచ్చి ఆ వైరస్‌లను తింటాయి.

రోగ నిరోధక వ్యవస్థ దాడి నుండి తప్పించుకున్న కొన్ని ఫ్లూ వైరస్‌లు మానవ శరీరంలోని ఇతర కణాలలోకి వెళ్ళి దాక్కుంటాయి. ప్రస్తుతంజడగుతున్న దాడి తగ్గిపోయిన తరువాత ఈ ఫ్లూ వైరస్‌లు బయటకు వచ్చి విజృంభిస్తాయి. అందువల్ల దాక్కున్న ఈ ఫ్లూ వైరస్‌లను కూడా చంపివేసేదాకా ఫ్లూ జ్వరపుబెడద పూర్తిగావదలదు.

దాగివున్న ఈ ఫ్లూ వైరస్‌లను చంపేదాధ్యతను సంక్షోభక టి-కణాలు చేపడతాయి. సహాయక టి—కణాల ద్వారా రూపుదిద్దుకున్న ఈ సంక్షోభక టి-కణాలు ఫ్లూ వైరస్‌దాక్కొని వున్న కణాలనుగుర్తించి ఆ కణపొరలను చీల్చి ఆ కణాన్ని దానితోపాటు లోపలున్న వైరస్‌లను తింటాయి.

ఫ్లూ వైరస్‌ల సంహారణ పూర్తిగా జరిగిన తరువాత రోగ నిరోధక వ్యవస్థ వాడి, వేడి తగ్గి సాధారణస్థితికి తీసుకవచ్చేవి "అణచివేత టి - కణాలు", సాధారణంగా ఫ్లూవైరస్‌లు శరీరంలో ప్రవేశించిన తరువాత వాటిని పూర్తిగా సంహరించేందుకు రోగ నిరోధక వ్యవస్థకు మూడు వారాల సమయం పడుతుంది.

రోగ నిరోధక వ్యవస్థ ఫ్లూవైరస్‌లను సంహరించి సాధారణస్థితికి వచ్చిన తరువాత కూడా కొన్ని బి, టి కణాలు రక్తంలో సంచరిస్తూ వుంటాయి. వీటిని ఈ దశలో జ్ఞప్తికణాలు అంటారు. తిరిగి మరోసారి ఫ్లూ వైరస్‌లు శరీరంలోకి ప్రవేశిస్తే వాటిని తమ జ్ఞాపకశక్తితో గుర్తిస్తాయి ఈ బి, టి కణాలు. అందువల్లనే ఫ్లూజ్వరం మొదటిసారి వచ్చినప్పటికన్నా రెండవసారి జ్వరప్రతాపం తక్కువగా వుంటుంది, త్వరగా తగ్గుతుంది కూడా. ఈ జ్ఞప్తికణాలు కొన్ని సంవత్సరాలు రక్తంలో వుండి ఆ తరువాత అంతరించిపోతాయి.

రోగ నిరోధక వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తున్నట్లనిపించినా, అనేక రకాల రోగాలతో మానవుడు బాధపడుతూనే వున్నాడు. కొన్ని ప్రత్యేకమైన రోగాలు (పోలియో, మీనిల్స్) నిరోధించటంకోసం "టీకామందులు" వేసినా తిరిగి వారికి అవే రోగాలు రావటం జరుగుతున్నది. ఇందుకు కారణం"టీకామందు"లో వుండున్నదా లేక మానవ నిరోధక శక్తిలో వుంటున్నదా!

ఎలర్జీకి కారణం....

శరీరంలోకి ప్రవేశించిన పదార్థాలను గుర్తించటంలో రోగ నిరోధక వ్యవస్థ కొందరిలో పొరపాటు పడుతుంది. ఈ లోపం వున్నవారిలో ప్రమాదరహితమైన పదార్థాలను కూడా ప్రమాదకరమైన వాటిగా గుర్తించి తీవ్ర చర్యను చూపిస్తుంటుంది. దీనినే మనం "ఎలర్జీ" అంటుంటాం.

మరికొన్ని సందర్భాలలో శరీరకణాలనే శత్రుకణాలుగా భ్రమపడి వాటిమీదికి దాడిచేస్తుంది ఈ రోగ నిరోధక వ్యవస్థ. ఇటువంటి చర్యకు ఉదాహరణలు ఒకరకపు మధుమేహం, మయాస్తీనియా గ్రావిస్ వంటి జబ్బులు. ఏ కారణంగా చేరనోగానిఈ రోగ నిరోధక వ్యవస్థ క్లోమంలోని ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను శత్రు కణాలుగా భావించి ధ్వంసం చేస్తుంది, దీనితో ఇన్సులిన్ ఉత్పత్తి ఆగిపోయి మధుమేహవ్యాధి వస్తుంది.

క్రమబద్ధం చేయడంఎలా?

రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధన ఫలితంగా ఇప్పుడిక అనేక రోగాలకు స్థానంగా ఈవ్యవస్థను గుర్తించాడు. ఈ రోగ నిరోధకవ్యవస్థ పని తీరును క్రమబద్ధం చేయటంద్వారా అనేక రోగాలను అధిగమించవచ్చను కుంటున్నాడు. ఉదాహరణకు కాన్సర్‌కి గురైన వారిలో క్యాన్సర్ కణాలను శత్రుకణాలుగా గుర్తించేలా చేసి వాటి మీద రోగనిరోధకవ్యవస్థచే తీవ్రస్థాయి దాడి జరిపించవచ్చని, తద్వారా కేన్సర్ కణాలను అంతం చేయ వచ్చని భావిస్తున్నారు.

రోగ నిరోధక వ్యవస్థను క్రమబద్ధం చేసేందుకు ఇప్పటికే కనుగొనబడిన పదార్థం ఇంటర్ ల్యూకిన్-2 మాత్రమేండాం, చర్మ కాన్సర్ వ్యాధులకు ఇది బాగాపనిచేస్తున్నట్లుడాక్టర్లుచెపుతున్నారు. కాని ఇది అందరికి అందుబాటులో వున్న మందుకాదు. ఒక్కసారి ట్రీట్‌మెంట్‌కి పదిలక్షలరూపాయలు ఖర్చు అవుతుంది. ఈ పరిశోధనలు ఫలించి ఫలితాలు సామాన్యుడికి అందుబాటులోకి వచ్చేందుకు కాలాలాలం పట్టొచ్చు.

(అయిపోయింది)

డా. దుగ్గరాజు శ్రీనివాసరావు

అదండీ సంగతి!

[గత సంచిక తరువాయి]

18 ధర్మారావు మిత్రుడంతో ఒక ఫోటో తీసుకొని పంపించాడు. విడిగా కూడా తన ఫోటో పంపాడు. రాజేశ్వరి కళ్ళతోడు సవరించుకొని కొనసుకు ఫోటోను రసివిధిగా చూసి ముద్దెట్టుకుంది. "మహారాజులా వున్నాడు." అని పొంగిపోతూ ఫోటోని చూడమంటూ భర్తకిచ్చింది.

వెంకట్రావన్నాడు. "అహా! వాడికేం మంచి కమ్మవారి అబ్బాయిలాగా వున్నాడు! ఎక్కడయినా ముఖంలో బ్రహ్మతేజస్సు వుందేమోచూడు! ఏమిటి వీడి వాంకం: బర్లెలు తిన్నవాడిలాగా ఆ గొడ్డు మీసాలేమిటి: ఛీ ఛీ" అంటూ విసుక్కొన్నారు.

తల్లిమనసు చాలా నొచ్చుకుంది. ఇంతలో ధర్మారావు నుంచి ఉత్తరం వచ్చింది, వచ్చేవారంలో పరీక్షలవుతాయని ప్రాక్టికల్స్ పూర్తికాగానే తాను విజయవాడ వస్తున్నానని వ్రాశాడు.

రెండునెలల్లో తానుకూడా రిటైర్డుకాబోతున్నాడు. ఇక వాడిచేత ఆ మూడు ముళ్ళు వేయించి తాము కాశీ,రామేశ్వరాలు తిరిగిరావాలిఅనుకొన్నాడు వెంకట్రావు. రాజేశ్వరికూడా తొందరగా అత్తగారుకావాలని ఉబలాటపడుతోంది.

❋ ★ ❋

ధర్మారావు వచ్చాడు. ఆరడుగుల విగ్రహం "సాక్షాత్తు తనకు పాఠంచెప్పిన సీతారామశాస్త్రి గారిలాగా మనిషిదిట్టంగా వున్నాడు" అనుకుంటూ వెంకట్రావు సంతోషపడ్డాడు. ధర్మారావు అదృష్టమేమిటోకాని పరీక్షలు రాస్తున్నప్పుడే కాలేజి ప్రిన్సిపాల్‌ద్వారా కబురందింది. ఊర్లోనే ఒక ఇంజనీరు ఉద్యోగం ఖాళీగా వుందట ధర్మారావుని అప్లికేషన్ పెట్టమన్నాడు. ధర్మారావు తల్లిదండ్రుల అనుమతి కోసం ఎలాగూ కాచుకోబుకాబట్టి ఆ అప్లికేషన్‌కాస్త పెట్టేవచ్చాడు.

ఇక తల్లిదండ్రులు చేయాల్సినపని పెళ్ళిచేయటం ఒకటే. రాజేశ్వరి తన కొడుక్కి కట్నం తీసుకునితీరాలంది. వెంకట్రావు అసహ్యంగా తనభార్యముఖం చూశాడు. ఆ చూడటం "నాకు నువ్వేమిచ్చావు" అన్నట్టుగా వుంది. ధర్మారావు చదువుకున్న అమ్మాయినే పెళ్ళాడతానన్నాడు.

సత్యనారాయణపురంలో వదిపదిహేను బ్రాహ్మణ కుటుంబాలు వున్నాయి. వాటిలో ఎక్కువ వైదికులకుటుంబాలే. ఒకటిరెండు కుటుంబాలలోనే అమ్మాయిలు చదువుకున్నారు. కాని అందంగా లేదు. ధర్మారావుకి నచ్చలేదు.

కడకి ఇష్టమున్నా లేకపోయినా కొత్తపల్లి సాంబశివరావుగారి కుమార్తె క్యామలను చూడటానికి దంపతులిద్దరూ వెళ్ళారు. సాంబశివరావుగారికి సంప్రదాయంమీదున్న గౌరవం కాళలమీదలేదు. సాంబశివరావుగారి భార్య, క్యామం చిన్నపిల్లగా వున్నప్పుడే చనిపోయింది. క్యామం నిమ్మపండు రంగులో బుట్టబొమ్మలావుండేది. కొత్తపల్లివారు ఉయ్యూరు మహారాజావారి సంస్థానంలో "రాయసం" పని చేసినవారు. వేంకొద్ది ఆస్తిపరులు.

[ఇంకా వుంది]

చీనావాళ్ల పాదాలు పడుతున్నారా?

సి. పి. ఐ. పార్టీకి చెందిన శ్రీ చంద్ర రాజేశ్వరరావు ఇటీవల చీనాదేశం వెళ్ళి వచ్చారట. ఈ యాత్రవల్ల ఆయన చీనా కమ్రేడ్‌లకి దగ్గర అయ్యారో లేదో తెలియదట కాని రష్యా కమ్రేడ్‌లకి మాత్రం కొద్దిగా నైనా కోపం తెప్పించి ఉంటారట. రష్యా కమ్రేడ్‌లదాకా ఎందుకు దక్షిణాది రాష్ట్రమైన కేరళలో ఉండే కమ్యూనిస్టు కమ్రేడ్‌లకి కొంచెం కోపం వచ్చిందట. కోపం అంటూ వచ్చాక కొంచె మేమిటీ ఎక్కువేమిటి? కోపం కోపమే! అని కొంత మంది సరదాగా చమత్కరిస్తున్నారట కూడా!

శ్రీ రాజేశ్వరరావు పత్రికల వారితో మాట్లాడుతూ. "చీనాలో ఎంత జనాభా ఉన్నప్పటికీ నగరాలు ఎంత శుభ్రంగా ఉంటాయని? మనదేశంలోని నగరాలు చూస్తే బాబోయ్ భయం వేస్తుంది. త్రివేంద్రమ్, కలకత్తా నగరాలు ఎంత అధ్వాన్నంగా ఉంటాయని? ఏమైనా మన దేశంలో కన్నా చీనా దేశంలో శుభ్రత ఎక్కువే సుమా!" అని చెప్పారట.

బొంబాయి, ఢిల్లీ, మదరాసు అని చెప్పుంటే సరిపోయేదేమో! త్రివేంద్రమ్, కలకత్తా అని చెప్పడంతో కమ్యూనిస్టు కమ్రేడ్‌లకు కోపం వచ్చి ఉంటుందని మిగతా కమ్రేడ్‌లు చాలమందే అనుకొంటున్నారట. కేరళకి చెందిన ఒక మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆయన కోపంతో పళ్ళు నూరుతూ, "శ్రీ రావు చీనా వాళ్ల పాదాలు పడుతున్నారా. ఏమి?" అని అన్నారట కూడా!

—నేస్తం

ఆంధ్రపత్రిక పాఠకులకు చక్కటి అవకాశం

కళ్యాణవేదిక
ఉచిత సమాచారం

★ అర్యవైశ్య గ్రాడ్యుయేట్. సౌందర్య విశిష్టతనిచ్చి కలిగిఉన్నాను. వయస్సు 25సం. ఎత్తు 5-5అ. "పొంచి రూపము, రంగు కలిగి చదువుకొన్న అర్యవైశ్యఅమ్మాయి కావలెను. తెలంగాణా అమ్మాయికి ప్రాధాన్యత. అమ్మాయి గౌరవకుటుంబానికి చెందినది. అయి ఉండవలెను" ఫోటోతోసహా వివరములు పంపగలరు. బాక్సు నెం. 778, ఆంధ్రపత్రిక, విజయవాడ.

★ వెల్నాటి వైదిక బ్రాహ్మణ-కాశ్యపస గోత్ర. వయసు 25 సం.ల, బి. ఏ. చదివి, విజయవాడలో కాన్వెంట్ టీచర్‌గా చేయుచున్న, ఎదువరంగుగల అందమైన వధువుకు తగిన వరుడు మరియు 27సం.లు. గ్రాడ్యుయేట్ - ఇన్యూరెన్స్‌లో ఉద్యోగియైన పై వధువు అన్నకు తగిన వధువు కావలయును. పై వధువుకి, ఉద్యోగి కాకపోయినా, 30సం.లకు మించని, స్థిర సంపాదనగల వరుడై ఉంటే చాలు. వరునకు ఏదేని ప్రభుత్వ ఉద్యోగం చేయుచున్న 25 సం.లు, 5-1అం.ఎత్తులకు మించని అందమైన సద్వర్తనగతికుటుంబీకులైన వధువు కావలయును. స్థితిమంతులైన విద్యుద్యోగి గ్రాడ్యుయేట్ ఐనను అంగీకారమే. వరునిఉద్యోగం గుంటూరు జిల్లాలో, మ్యూచువల్ వివాహములకు, కాస్త భేదమునకు అభ్యంతరములు లేవు. బాక్సు నెం. 779, ఆంధ్రపత్రిక, విజయవాడ.

వరుడు కావలెను

★ అరులక్షం రూపాయలు స్థిరాస్తిగల అందమైన కమ్మయువతికి అదేకులమునకు చెందిన 30 సం. వయస్సుగల కమ్మయువకుడు ఉద్యోగస్తుడైననూ, వ్యాపారస్తుడైనను కావలెను.

★ గ్రాడ్యుయేటు చదివి లక్షరూపాయల ఆస్తికలిగిన అందమైన వైశ్య యువతికి 26 సం, వయస్సుగల వైశ్య యువకుడు కావలెను వరుడు ఉద్యోగస్తుడై యుండవలెను.

వధువు కావలెను

★ లక్షరూపాయలు విలువ గలిగిన స్థిరాస్తిగల,అందమైన నియోగి బ్రాహ్మణ కులమునకు చెందిన 28 సం. వయస్సుగల యువకునకు అదేకులమునకు చెందిన అందమైన యువతి కావలెను.

★ గ్రాడ్యుయేటు చదివి, గవర్నమెంటు ఉద్యోగము చేయుచు లక్షరూపాయల ఆస్తికలిగి, 28 సం.లు వయస్సుగల అందమైన కాపు యువకునకు అదేకులమునకు చెందిన అందమైన యువతి కావలెను.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర వివాహ సమాచార కేంద్రం, ఆదిరాజువారివీధి, కరటయ్యగారి గుడి దగ్గర విజయవాడ - 520 003.

కళ్యాణవేదిక ఉచిత సమాచార కూపను

పేరు .....

చిరునామా .....

..... పోస్టు .....

స్థానిక ఆంధ్రపత్రిక

పేపరు పంపకం.....

కృష్ణంరాజు మరో ప్రతిష్టాత్మక చిత్రం "బొబ్బిలి సింహం"

ఆరడుగుల అందగాడు, రెబల్‌స్టార్ కృష్ణంరాజు హీరోగా తయారవుతున్న మరో ప్రతిష్టాత్మకభారీచిత్రం "బొబ్బిలి సింహం." మంచి చిత్రాల మంచి దర్శకుడు బి. భాస్కరరావు దర్శకత్వములో శ్రీ భాగ్యలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ అందిస్తున్న తొలి చిత్రం ఇది.

ఈ చిత్రం తాలూకు నిర్మాణకార్యక్రమాలు మొన్న 4 వ తేదీ ఉదయం విజయా గార్డెన్స్ డీలక్స్ థియేటర్‌లో భారీఎత్తున ప్రారంభమయ్యాయి. యువ సూర్యనారాయణరాజు లాంటి ప్రముఖ హీరోల ఆరోజు జరిగిన రికార్డింగ్ ముహూర్తానికి హాజరై శుభాకాంక్షలు అందించారు.

"ఈరోజే ఒక శుభదినం. కావాలి తొలి అనుభవం, ఊసులో నీ క్వాసలు జాడలో, కవ్వించే నీ వెచ్చని కౌగిలిలో, ఏదో ఉందంటు" అంటూ భువనచంద్ర రాసిన పాటను ఆరోజు బాలు,ఎస్.జానకి పాడగా రికార్డు చేశారు.

సెప్టెంబరు 21 నుండి హైదరాబాదులో ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ జరుపుకునే ఈ చిత్రంలో కృష్ణంరాజు ఒక విసూర్తమైన ఇన్‌స్పెక్టర్‌పాత్రలో నటిస్తున్నారు. ఆయన నటజీవితంలో ఇది ఒక ప్రిస్టేజియస్ చిత్రం అవుతుందని దర్శకులు చెప్పారు. ఈ చిత్రంలో నటించే మిగిలిన తారలు ఇంకా ఎన్నిక కావల్సివుంది.

మాటలు: డి. ప్రభాకర్, పాటలు: వేటూరి, జాలాది, భువనచంద్ర, సంగీతం: రాజ్-కోటి, కెమెరా: ఎం. సత్తిబాబు, కళ : విజయకుమార్, కూర్పు : కె. నాగేశ్వరరావు, స్టిల్స్ : ప్రభాకర్, నిర్వహణ: టి.లీలమయ్య, నిర్మాత : బండ పుల్లారెడ్డి, కథ - స్క్రీన్‌ప్లే - దర్శకత్వం : బి. భాస్కరరావు.

—కె. ఉమామహేశ్వరరావు

సినిమా వార్తలు

తెనాలి రామకృష్ణ టి.వి. సీరియల్‌కు దర్శకత్వం వహించి ప్రజాదరణ పొందిన యువ దర్శకుడు మణిశంకర్ దర్శకత్వంలో చంద్రమోహన్ కథానాయకుడుగా సూర్యామూవీస్ వారు నిర్మిస్తున్న "ప్రొడక్షన్ నెం.1" రికార్డింగ్ జూలై 30న మద్రాస్ ఎ. వి. యం. "బి" థియేటర్‌లో ప్రారంభం అయింది.

"అ పెదవి విరుపు, అ కంటి ఎరుపు అహ! మా ముద్దుగా ఉన్నదే" అన్న పల్లవి గల పాటను బాలు, శైలజ పాడగా, "రవ్వంటి రాణి ఉందిరా, నువ్వంటే ప్రాణముందిరా" అన్న పల్లవి గల పాటను శైలజ పాడగా రికార్డు చేశారు. ఈ రెండు పాటల్ని నీరి వెన్నెల సీతారామశాస్త్రి వ్రాశారు.

"ఇది పూర్తిగా కామెడీ చిత్రం. ద్వందార్థాలూ, బూతులూ లేకుండా కుటుంబసమేతంగా చూడదగ్గ చిత్రంగా రూపొందించబోతున్నాం. ఇందులో చంద్రమోహన్, నేను ఇద్దరూ ద్విపాత్రాభినయం చేయడం విశేషం. ఆగస్టు 5 నుండి సెప్టెంబరు 4 వరకూ జరిగే ఒకే షెడ్యూలులో ఈ చిత్రాన్ని ఫినిష్ చేస్తాం. సబ్జెక్టు బాలా బాగా వచ్చింది" అన్నారు దర్శకులు మణిశంకర్ మాట్లాడుతూ.

కథానాయకుడు చంద్రమోహన్ మాట్లాడుతూ "ఈ చిత్రం కథ నాకు బాగా నచ్చింది. చిత్రంలో అన్ని క్యారెక్టర్లకూ సరయిన ఆర్టిస్టుల్ని ఎన్నుకొని కాంప్రమైజ్ అవకుండా... చేయాలన్న పట్టుదల నిర్మాత, దర్శకులలో కనిపించింది. ఇది ఓ విచిత్రమైన సబ్జెక్ట్.

"సూర్యా మూవీస్" తొలిచిత్రం రికార్డింగ్ ప్రారంభించిన విజయకుమార్‌రావు, చక్రవర్తి, రామారావు, మణిశంకర్, గణేష్‌ఆనంద్, వి. జి. సాగి

సూర్యామూవీస్‌తొలిచిత్రం రికార్డింగ్ ప్రారంభం!

చిత్రం కథంతా... ఒకే ఒకరోజు గదులో పూర్తయిపోతుంది. ఇలాంటి సబ్జెక్ట్స్ సినిమా తీసేటపుడు... ఆర్టిస్టులందరూ అదే మూడ్‌లో పనిచేస్తే ఎఫెక్ట్ బాగా వస్తుందన్న ఉద్దేశ్యంతో ఒకే షెడ్యూలులో ఈ చిత్రాన్ని పూర్తి చేస్తున్నాం" అన్నారు. చంద్రమోహన్, కళ్యాణ, వేణు, కోట శ్రీనివాసరావు, రాళ్ళపల్లి. బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, దివ్య, విద్యాసాగర్, దూశిపాళ, అశోక్ కుమార్, సుబ్బరాయశర్మ నటించే ఈ చిత్రానికి కథ : యడవల్లి, మాటలు : యడవల్లి, పడిమంటి నరసింగరావు, సంగీతం : చక్రవర్తి, కెమెరా : డి. వీర్రాజు, కూర్పు : అనిల్‌మల్నాడ్, ప్రొడక్షన్ : రామారావు, లక్ష్మీనారాయణ, ఫైనాన్షియల్ కంట్రోలర్ : వి.జి. సాగి, ప్రొడక్షన్ డిజైనర్ : అశోక్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్. మహాలక్ష్మిరావు. నిర్మాత: గణేష్ ఆనంద్,స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: మణిశంకర్.

—బి.ఎ. రాజు

నిధులు మంజూరు చేయాలి

మదకశిర, ఆగస్టు 9 : మదకశిర మండలంలో వివిధ అభివృద్ధికార్యక్రమములు అమలుపరచుటకు రాలీనిధులలో కూడిన వధకాన్ని రూపొందించినట్లు తెలిసింది. ఆ పనులకు ప్రారంభించుటకై నిధులు మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. అందులో మండల ప్రజాపరిషత్ కార్యాలయము యొక్క ప్రహరీగోడ, అతిథిగృహము నిర్మించేందుకు మండల ప్రజాపరిషత్ భవనం మరమ్మత్తు పనులేశమందిరాన్ని ఒక ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మించేందుకు నిధులుకేటాయించారని తెలిసింది. పరిషత్ కార్యాలయంలో ఓ గదిని నిర్మించేందుకు నిధులు కేటాయించారని తెలిసింది.

హనుమంతరాయనిపాలెం,మల్లనాయనపల్లె. తె. గుందమల, సిద్దగిరి, వడ్రపాళెం, పత్రం, మాళరొప్పం, కదిరేపల్లె, గొడనహళ్ళి గ్రామాల్లోని పాఠశాలల రిపేరుకు నిధులు కేటాయించారని తెలిసింది. రేకులతుంట బుళ్ళసముద్రం, చేగొల్లపల్లె గ్రామాల్లోని కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలు పూర్తిచేయుటకు నిధులు కేటాయించారని తెలిసింది.

పోస్టుబాక్సుకై వినతి

సూర్యాపేట, ఆగస్టు 9 : సూర్యాపేటలో నూతనంగా అగ్నిమాపకకేంద్రం పమిపాన నిర్మితమైన అంబేద్కరునగర్ దురాపిపెల్ల దగ్గరలోనిర్మితమైన అంబేద్కర్ నగరులో పోస్టుబాక్సులను పి. అండ్ టి శాఖవారు ఏర్పాటు చేయలేదని అందువల్ల ఆ ప్రాంతాలవారు తామురాసే ఉత్తరాలను దాలాదూరం అంబేద్కర్‌స్ట్రీట్‌కి వచ్చి పోస్టుబాక్స్‌లలో వేయవలసివస్తూందని, అందువల్ల ఈరెండు అంబేద్కర్ నగరులలో వెంటనే పోస్టు బాక్సులను ఏర్పాటుచేయాలని అక్కడిప్రజలు కోరుతున్నారు. (కం)

లలితకళాతరంగిణి

జతుల, గతుల, సంగతుల రసద్గంగ "శివగంగ"

తురగము కోసం వెదుకుచు వచ్చి కావగ్రమైన, తన పితామహుడైన నగర కుమారులకు సద్గతి కలిగించేందుకు భగీరథ మహారాజు ప్రకోర తపమావరించి "మందాకిని-ది వ్య సు మవాహినిని" మెప్పించి త్రినేత్రుని వప్పించి ప్రసన్నుని చేసికొని విజయద్గంగను, మెంటి నుండి మంటికి నప్పించి పాతాళానికి కొనిపోయి తన పూర్వులకు సద్గతి కల్గించిన కథ, "గంగావతరణ గాథ"మే అనాటి "శివ గంగా" కథాంశము.

ఉల్లముల ముదమెల్లవెల్లువై అలరించిన గంగపాత్రలో కుమారి స్వాతి దీక్షకంకణురదయిన భగీరథ పాత్రలో శ్రీ విరగణేష్, దివినుండి జారేటి గంగధరము మోసేటివారు, సాకారుడు త్రిగుణాత్ముడు పాలనేత్రుడుగా కుమారి అంజు, గంగపైఅలిగిన గింజగా కుమారి పద్మప్రియ అభినందనీయులు.

కథ సంవిధాన, దర్శకత్వ బాధ్యతలునెరపి కవనీయంగా, కనుల పండువగా, మనోభిరామంగా నెరపిన శ్రీ సౌమిత్రి అభినందనీయులు. అందుకు సహకరించి అవిజయంలో పాలుపంచుకొన్న శ్రీ వి.వి. సత్యకుమార్ (నృత్య దర్శకులు), శ్రీ ఉషాకాంత్ (సంగీత దర్శకులు) శ్రీ విజయ్ (పాటల రచయిత)లు ప్రశంసనీయులు.

ఇదేగాక కళ్యాణ శ్రీనివాసం, భస్మాసుర, పారిజాతం,అన్నమాచార్య, అయ్యప్ప వంటి నృత్య రూపకాలను అందించిన సౌమిత్రి స్కూల్ ఆఫ్ పైన్ ఆర్ట్స్, హైదరాబాద్ వారిచే రాగాలు తెరులు చెలగించిన ఈ "శివ గంగా" ప్రదర్శించబడినది.

ఈ కార్యక్రమానికి ముందుగా ప్రఖ్యాత సంగీత విద్వాంసులు, గాయకులు, నాటక నిపీరంగ కళాకారులు, ప్రఖ్యాత హార్మోనిస్టు అయిన శ్రీ అకుల నరసింహారావుకి ఘన సన్మానం జరిగింది.

ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ వారిఆధ్వర్యంలో ఈ రెండు కార్యక్రమాలు రెండు ఆణి ముత్యాలే. "స్మశానం" శ్రీ పోలవరపు వెంకటసుబ్బారావు చేయగా, శ్రీ డి. యస్. రావు (డి. ఆర్. యం.) ద్వారాశ్రీ అనినారాయణ (మదరాసు) పంపిన నగదు బహుమానాన్ని అందజేశారు. 1932 సిద్ధివరి

"శివగంగ" నృత్యరూపకంలో గంగ పాత్రధారిణి కుమారి స్వాతి

12న విడుదలైన "సారంగధర" తాలూకు సినిమా పాంప్లెటు, మరియు నగదును శ్రీ అడవి వెంకటవపతిరావు మరికొంతమంది ప్రముఖులు నగదును, నూతన వస్త్రాలను బహూకరించారు. శ్రీ ఈడ్పుగంటి లక్ష్మణరావు కార్యక్రమాన్ని నిర్వహించి, వందన సమర్పణ గావించారు.

"అభినేత్రి"లో ఆనందింపచేసిన 'సినీ స్వర స్రవంతి'

సాధనమున పనులు సమకూడు ధరలోన అని చేమనఅన్నట్లు శ్రీ వై. రవి కుమార్ క్రమించినుమాడు 20 మంది సినీ సంగీత దర్శకుల బాణీలను ఏర్పి కూర్చి వినిపించిన తీరుఅభినందనీయం. శబ్దకాలుష్యం జడగుతున్న ఈ రోజులలో వినసొంపైన పాటలను పాడించిన తీరు బాగుంది. శ్రీ టి. నాగేశ్వరరావు స్వర్గీయ శ్రీ ఘంటసాలను మరిపించేట్లుగా గానంచేశారా అని అనిపించింది. (శివశంకరి, హేళ్ళష్టా) ఇంకా శ్రీమతి నిర్మల, శ్రీ సాంబశివ రావులు కూడా పాడారు. శ్రీ యం.శివరామకృష్ణ వందన సమర్పణచేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా "స్వర సంగం" మరియు "రాజ్‌కపూర్" దాక్యు మెంటరీలు ప్రదర్శించారు "అభినేత్రి" వారు.

స్వరఝురులను కురియించిన శ్రీ డి.వి. మోహనకృష్ణగానం

స్వరఝురులను కురియించిన శ్రీ డి. వి. మోహనకృష్ణ గానం

ఈనెల రెండవ తేదీన స్థానిక శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో ప్రఖ్యాత సంగీత గాయకులు శ్రీ బాలమురళీకృష్ణ శిష్యులు శ్రీ డివి. మోహనకృష్ణ అద్యంతం రసవంతంగా సాగి సంగీత లయస్వర రవళులను కురియరాసింది.

"సకల గణనాయక" (విజయనాగరి రాగం-ఆది). స్వీయ రచన వర్ణంతో ప్రారంభించి అంగార మహాత్రయామ్యహం (దీక్షితులవారి నవగ్రహ కీర్తన-సురటి - రూపకం) అంటూ వల్లవిలో వినశక్యత జన మందారం మంగళ వారం గురువునికి వారం గానం చేసిన తీరు పమస్పూర్తిగా తోచింది, తదుపరి హనుమ.అనుమా (సరసాంగి ఆది) ఏమి చేసితినేమి (తోడి-చాపు) లో సరసాంగి, తోడి రాగాలాపనలు అణిముత్యాలై కళాకారునికి పన్నెతెచ్చినవి.

అన్నిటికిమించే త్రిక్రతాతియంపే జాతంనందు పాడిన పల్లవి "గాన సుధా మృత వర్షిణి- గౌరీ శ్రీరంజని అన్న దానిలో అమృతవర్షిణి. శ్రీరంజని రాగాలో రాగం, తానం గానం చేసిన తీరు, పూర్వాంగం (చతురశ్రం) ఉత్తరాంగం (ఖండంలో నడిపించి) లలో 6, 10 అక్షరాల జాగాలో స్వరకల్పన చేసిన తీరు రాగ, స్వర, తాళ జ్ఞానంలను కొంటూని వండి వడ్డించిన పండి వంటగా ఉచులూరించుట గొప్ప విశేషం.

శ్రీ అంపాలు మురళీకృష్ణ (శ్రీ కోటిపల్లి గున్నయ్య, శ్రీ కె. వి రెడ్డి శ్రీధరావలో మెదుగులు దిద్దుకొన్న) వైలిన్‌సహకారం రమ్యంగాసాగి కచేరీని రక్తికట్టించింది.ఇంగ్లండ్, లండన్ న్యూకేజిన్‌వంటి ప్రదేశాలలో ఇటీవల శ్రీ బాలమురళీకృష్ణకు మృదంగముపై సహకారంఅందించి ఈ కార్యక్రమంలో కూడా మృదంగ సహకారమందించిన శ్రీ మహదేవ లక్ష్మీ నారాయణరాజుకు "స్వరఝురి" అధ్వర్యములో ఘనసన్మానంజరిగింది.శ్రీ అన్న వరపువారిచే జరిగిన ఈ సభలో ఇంకా శ్రీ పి.సూర్యారావు, శ్రీ ఎన్.సి.హెచ్. కృష్ణమా చాద్యులు, శ్రీ దండమూడి రామమోహనరావు, శ్రీ కె. వీరభద్ర రావులు ప్రసంగించి ఆశీర్వదించారు.శ్రీ యం. సుధాకర్ వందన సమర్పణ చేశారు.

—కౌండిన్యస

వ్యవసాయాదికార్ల నిర్లక్ష్యం

హుస్నాబాద్, ఆగస్టు 9 : కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ పట్టణము మండలకేంద్ర మయినప్పటికిను మరియు కోహెడ, బెజ్జంకి, చిగురుమామిడి గ్రామాలు మండలకేంద్రాలుగాయున్నను వ్యవసాయాధికారులు సబ్సిడి పథకం క్రింద విత్తనాలు మంజూరు చేయడము లేదని హుస్నాబాద్ మండల, ఆంధ్ర ప్రదేశ్ కల్లుగీత పనివారల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ పూదరి రామస్వామి గౌడ్ ఆరోపించాడు.

మండల కేంద్రములో సబ్సిడీ విత్తనాలు మంజూరుచేయడం లేదని. హుస్నాబాద్, కోహెడ, చిగురుమామిడి మండలములలోని ఒక్కొక్క గ్రామాన్ని మాత్రమే ఎన్నుకొని సబ్సిడీ విత్తనాలు పరపరా చేస్తున్నారని ప్రతి మండలములోని ఒక్కొక్క గ్రామమునకు మాత్రమే విత్తనాలు మంజూరీ చేసినా, మండలములోని మిగతా గ్రామాల రైతుల విషయం పట్ల వ్యవసాయాధికారులు ఆలోచించకపోవడం శోచనీయమని శ్రీగౌడ్ తెల్పాడు

హుస్నాబాద్ తాలూకాలోని హుస్నాబాద్, చిగురుమామిడి, కోహెడ, మండలాల్లోనైతే సబ్సిడీ పథకం క్రింద తమకు రావలసిన విత్తనాలు రాకపోవడంవలన రైతులు పడి గాపులు కాస్తూ వ్యవసాయ భూములను సాగు చేసుకోలేకపోయారని శ్రీ గౌడ్ ఆవేదన వ్యక్తంచేశాడు.

తప్పుడు సమాచారం చెప్పుతూ ఎ.ఎ.ఓ. వెంకటయ్య, సూర్యారావ్, రాజిరెడ్డి అనే ఈ ముగ్గురు, జె. డి. ఎ. గారు వస్తున్నారు. దమ్మంటే అడన్నే ఆడగండి అని ఎదురు జవాబులు ఇవ్వడం ఎ.ఎ.ఓ. వెంకటయ్యకు అలవాటయిపోయిందని గీత పనివారల సంఘం ప్రధాన కార్యదర్శి అన్నారు.

పన్నకాడు రైతులను ఆదుకునేందుకై ప్రభుత్వం మంజూరీ చేస్తున్న ఈ సబ్సిడీవిత్తనాలను ఇట్టి వ్యవసాయాధికారులు తమకు సచ్చిన వ్యక్తులద్వారా నల్లబజారులోనికి తరలిస్తున్నారని, ఈ విధంగా రైతులను మోసగిస్తున్న ఇట్టి వ్యవసాయాధికారులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శ్రీ గౌడ్ ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

వ్యవసాయాధికారులు ఇక్కడికిక్కడ పేద పన్నకాడు రైతులనుండి డబ్బులు లాగుతూ,విత్తనాలను ఎరువులనుఇవ్వటం ఆదుగుతుందని, ఈ విధంగా పేద రైతులనుపీడిస్తున్న వెంకటయ్య,సూర్యారావ్, రాజిరెడ్డిలను కఠినంగా శిక్షించాలని శ్రీ రామస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మీ సమస్యలకు న్యాయవాది సలహాలు!!

ఆంధ్ర పత్రికలో "అందరికీ న్యాయం" అన్న శీర్షిక కింద ప్రముఖ న్యాయవాది శ్రీ పోతుకుచి సాంబశివరావు వారం వారం రాస్తున్న వ్యాసాలు ప్రయోజనకరంగా ఉన్నాయని ఎన్నో ఉత్తరాలు వస్తున్నాయి. అయితే వ్యాసాలకంటే తమ ప్రశ్నలకు సమాధానాలిస్తే ఇంకా ఉపయోగంగా ఉంటుందని పాఠకులు అభిప్రాయపడుతున్నారు. వారి అభిప్రాయాన్ని మన్నించి ఇకముందు "అందరికీ న్యాయం" శీర్షికను ప్రశ్నల శీర్షికగా మారుస్తున్నాము. ఆధునిక జీవితంలో చాలా రకాల చట్టాలు అమలులోకి వస్తున్నాయి. ఈ చట్టాల మూల సూత్రాలను ప్రతి వ్యక్తి తెలుసుకొనటం మంచిది. దైనందిన జీవితంలో అనేక సమస్యలు ఎదురవుతాయి. వాటిని గురించి న్యాయశాస్త్ర పరమైన కనీస జ్ఞానం ప్రతి వ్యక్తికి అవసరమవుతుంది. మీరు ఎదుర్కొనవలసి వస్తున్న సమస్యలకు న్యాయశాస్త్ర పరమైన సమాధానాలు పొందదానికి ఈ శీర్షికను ఉపయోగించుకోవచ్చు ప్రశ్నలకు సమాధానాలు కోరేవారు ఈ దిగువ నిబంధనలు పాటించాలి

1. ఏ పాఠకుడు ఒక ప్రశ్నకు మించి అడుగరాదు.
2. అడగదలచిన ప్రశ్నను సూటిగా. సంక్షిప్తంగా రాయాలి.
3. మీరు రాసే లేఖపై "అందరికీ న్యాయం శీర్షిక"కు అని స్పష్టంగా రాయాలి.
4. మీ ప్రశ్నలను ఎడిటర్, ఆంధ్రపత్రిక, హైదరాబాదు-29 అన్న చిరునామాకి పంపాలి.
5. మీ ప్రశ్నతో పాటు ఈ దిగువ ప్రచురించిన కూపన్ పూర్తి చేసి పంపాలి. కూపన్‌లేని ప్రశ్నలను పరిశీలించరు.

"అందరికీ న్యాయం"

పేరు..... .....

చిరునామా: .....

....

సంతకం

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ విభవనామ సం. ఆషాఢ మాసం, బ. త్రయోదశి, బుధవారం.

1988 వ సం. ఆగస్టు 10 : బుధవారం, బ. త్రయోదశి వ. 1.54 పున : రా. 8.03 వర్జ్యం: వ. 6-57 మొదలు 8-42 వరకు, తె. వర్జ్యం : 4-54 మొదలు.

1988 వ సం. ఆగస్టు 11 : గురువారం, బ. చతుర్దశి వ. 3-48 పుష్యమి: రా. 10.37, శేషవర్జ్యం: 6-41 వరకు

10-8-1988 బుధవారం

శక సం. 1910-శ్రావణం-19

మేషం: మీరు తెల్ల వస్త్ర విక్రేతలయిన ఈ దినం లాభదాయకం. దినఘంటా శుభప్రదాయకం. ఉత్సాహజనకం. డబ్బు అందుతుంది.

వృషభం: రాజకీయాలందు అనుకూలత కలనిరాదు, ఆశించిన విధంగా డబ్బు చేతికి అందిరాదు. ఉత్తరాల మూలంగా అనుకొన్న వ్యవహారాలు, తెలిసిరావు.

మిధునం: ఎవరితో స్నేహం చేసినా జరిగేది ఏమీలేదని, ఏ విధంగా అనుకూలతలేదని గ్రహిస్తారు, ఉద్యోగమందు పరిస్థితి మెరుగవటం దినఫల విశేషం.

కర్కాటకం: ఆదాయానికి లోటు లేదు. వ్యాపారం సుకరం. వ్యవహారం విజయవంతం. ఉత్తమ ఫలదాయక దినం. కార్యాలందు శ్రమించువారికి మేలు.

సింహం: తెలిసినవారో, బంధువులో యింటికి రానున్నారు. ఏదో విధంగా అలాంటి వారికి సాయపడవలసిన అగత్యం ఏర్పడుతుంది. మేలు చేయటం మంచిదే.

కన్య: ఆరోగ్యమందు కొంత మెరుగు కనిపిస్తుంది. పరిసరాలలో పేరు తెచ్చుకొనే సమయం. రాజకీయవాదులకు మేలైన దినం.

తుల: సభా మరియాద, పత్రికా గౌరవం ఏర్పడుతుంది. ఒకానొక విషయంలో ఆయోమయంగా ఉన్నట్లు భావిస్తారు. పడులతీర్పుగావలసిన స్థితి.

వృశ్చికం: వృత్తి వికాసమున్నది. పరిసరాలలో పేరు ప్రతిష్టలున్నాయి. ఆదాయమున్నది. అనుకూల వార్తా శ్రవణం. ఆరోగ్యాభివృద్ధి.

ధనుస్సు: ఎంత శ్రమిస్తే అంత మేలున్నదని గ్రహిస్తారు. పరిసరాలలో తిరిగితే మేలుంటుందని గ్రహిస్తారు. విద్యావంతులపరిచయం లాభదాయకం.

మకరం: ప్రతిభరాణించగల దినం. శుభ కార్యానుకూలత, ఆదాయమందు అభివృద్ధి, రాజకీయాలందు అనుకూలత గల దినం.

కుంభం: అరమరికలు లేకుండా మాట్లాడండి. బంధు మిత్రులతో మెలగండి. కృషి లోపం లేకపోతే అంతా అనుకూలమని గ్రహించి మెలగండి.స్థితియందు పెంపుగలదినం. చివరకు ఆదాయం ఉంటుంది.

మీనం: అంతా అనుకూలమేగాని, అధిక వ్యయాన్ని కూడా తట్టుకోవాలి. వ్యవహార రీత్యా అనుకూలం. బంధుమిత్ర సమాగమం. శుభ కార్యాలోచనలు ఫలింపగల సమయం.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఆదోని డివిజన్‌లో నూనెగింజల ఉత్పత్తి పథకం

ఆదోని, ఆగస్టు 9 : జూన్, జూలై నెలల్లో ఆదోని డివిజనులో సాధారణ వర్షపాతం 151.9 మి. మీ. పుండగా 170 మి.మీ. స్థైగా వర్షం పడ్డింది. డివిజనులోని ఆదోని, ఆలూరు, యమ్మిగనూరు, పత్తికొండ మండలాల్లో వర్షం బాగా కురిసిందని, చెరువులు, దావులలో నీరు వచ్చిందని, భూగర్భజలాలు పట్టం బాగా పెరిగి వుంటుందని వ్యవసాయాధికారులు విలేఖరులతో అన్నారు. వర్షాధారం క్రింద 2,45,836 హెక్టారులలో విత్తనం వేయవలసింది.అయితే 1,93,420 హెక్టారులలో విత్తనం వేయడం జరిగింది. మిగిలింది ఈ ఆగస్టు నెలలో పూర్తిచేయడం జరుగుతుంది. ఆగస్టు నెలలో హింగారీ పంటకాలం ఇంకావుంది.శనగ నూనె గింజలలో ముఖ్యమైన వేరుశనగ 64767 హెక్టారులలో పండించాల్సి వుంది. కాని 75232 హెక్టారులలో విత్తనం చేయడం జరిగింది. సన్‌ఫ్లవరు 12795 హెక్టారులలో వేయాల్సి వుండగా ప్రస్తుతం 20417 హెక్టారులలో విత్తడం జరిగింది. డివిజనులో పత్తి విస్తీర్ణం అధికం కావచ్చైంది.

జాతీయ నూనెగింజల ఉత్పత్తిపథకం క్రింద 3 ప్రాంతాలలో "క్లస్టర్ ప్రోగ్రాం" అమలుచేయడం జరుగుతుందని అందుకుగాను 1500 హెక్టార్లు ఎంపిక చేస్తారని, ప్రతి మండలంలో పెద్దతుంబిలం, అస్వరి మండలంలో పల్లెకల్లు, తుగ్గలి మండలంలో పగిడిరాయి ఎంపిక చేయడం జరిగిందని, దీని లో 20 హెక్టారు గల భూమి లో విశాల ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేస్తారని, హెక్టారుకు రు. 1000 ప్రకారం "క్రిటికల్ ఇన్‌పుట్స్" సరఫరా చేయడం జరుగుతుందని ఆదోని వ్యవసాయ ఆసిస్టెంటు డైరెక్టర్లు శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ జి. మరిదిసప్ప తెలిపారు.

అదేవిధంగా. పొద్దు తిరుగుడు పువ్వు అభివృద్ధికిగాను "క్లస్టర్ ప్రోగ్రాం" క్రింద పెద్దకడబూరు, హెబ్బటం, యమ్మిగనూరు నెలెట్ట చేసినట్లు, దీని ప్రకారం 1500 హెక్టార్లు ఎంపిక చేసి, 5-6 గ్రామాలలో 20 హెక్టారుల భూమియందు విశాల ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, హెక్టారుకు రు. 400 వంతున "క్రిటికల్ ఇన్‌పుట్స్" పంపిణీ చేయవలసివుందన్నారు. క్లస్టర్ ప్రోగ్రాం క్రింద వేరుశనగ అభివృద్ధికి రు.2.60లక్షలు, పన్‌ఫ్లవర్‌కు 2.60 లక్షలు మంజూరైనట్లు వ్యవసాయాధికారులు శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ జి, మరిదిసప్ప తెలిపారు. (కం)

కర్ణాటక జనతాలో ముసలం

బెంగుళూరు, ఆగస్టు 9 : సమాజ్‌వాది జనతాదళ్‌లో జనతా పార్టీ విలీనం అవుతున్నదనై దర్శించేందుకు అసమ్మతి నాయకుడు శ్రీ దేవెగౌడ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డేను కలుసుకోవడం విరాకరించడంతో కర్ణాటక జనతా పార్టీలో పోటు చేసుకోవడం విలీనను నివారించేందుకు వారిద్దరి మధ్య సమావేశం ఏర్పాటుకు తాత్కాలిక కొనసాగుతున్నది.

శ్రీ హెగ్డే-శ్రీ గౌడ మధ్య సోమవారం సాయంత్రం సమావేశానికి ఏర్పాట్లు జరగగా, అసమ్మతి నాయకులు నుంచి ఎటువంటి సమాధానం రాలేదు.

అయినప్పటికీ మరో అసమ్మతి నాయకుడు శ్రీ హెచ్. ఎల్. తిమ్మగౌడ శ్రీ హెగ్డేతో గంటసేపు సమావేశమయిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమావేశం ఏర్పాటు చేసే బాధ్యతను రెవెన్యూ మంత్రి శ్రీ బొమ్మయ్, తాను తీసుకున్నామని, రేపు సమావేశం ఏర్పాటు అవుతుందని తెలియజేశారు.

ఈ విషయమై శ్రీ దేవగౌడను కలుసుకున్న విలేకరులు ప్రస్తావించగా, శ్రీ హెగ్డే యిప్పుడు జనతాదళ్ సభ్యుడని, తాను జనతాపార్టీకి చెందినవాడినని, ఆయనలో విలీనం విషయం చర్చించడానికి తమ వైఖరిని పునరుద్ఘాటిస్తున్నామని తెలియజేశారు.

రాష్ట్ర శాసన మండలి ఎన్నికల సందర్భంగా గతమార్చి 28వ ఏం.ఎల్. ఎ.లు ఏర్పాటుచేసిన సమావేశానికి శ్రీ హెగ్డేను ఆహ్వానించగా ఆయన నిరాకరించి, పోటీ జనతా లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి హాజరయ్యేందుకు తాను సిద్ధంగా లేమని తెలియజేశారని శ్రీ గౌడ గుర్తు చేశారు.

ఈ విలీనాన్ని వ్యతిరేకిస్తున్నందున పార్టీ నుంచి బహిష్కరింపబడతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు, నేను పార్టీకి వ్యతిరేకంగా ఏదీచేయలేదు. పార్టీ ప్రయోజనంకోసం మాత్రమే పనిచేశాను. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఏ పరిస్థితి నైనా ఎదుర్కొనేందుకు నేను సిద్ధంగా వున్నాను,అని ఆయన సమాధానమిచ్చాడు.

టి.వి. ఫక్కీలో ప్రేమాయణం

టుల్సా ఓక్లహోమా, ఆగస్టు 9 : చూపులు, నవ్వులు, కలిసి షికారు అంటూ మొదలయి చివరికి సాంకేతిక పరిజ్ఞానాల్లో ప్రేమపిపాసులు ఆత్మీయంగా మాట్లాడుకోవడం ఈనాటి ప్రేమాయణంలోని ప్రధాన లక్షణం.

కలానా తేదీ, కలానా పైకి కలానా పోట అని ప్రియురాలికి ఫోన్ లో చెబితే అనుకున్న ప్రకారం సెట్లమీద షూటింగ్ జరిగిపోతుంది. దీన్నే ఓటింగ్ అంటారు. ఇలా కొంతకాలం లవర్స్ ఇద్దరూ నిధానంగా ఉండగలిగితే ఇంగ్లీషులో "గోయింగ్ స్టడీ" అంటారు. అప్పుడే పెళ్ళి, పెడాలకి తేలిపోతుంది.

యువతీ యువకులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి ఈ ఆదాన్ని సౌకర్యవంతంగా పాటిస్తాడు.

ఒక ప్రియుడు తన ప్రియురాలిపై పడాని పాటు డేటింగ్ చేస్తూ వచ్చాడు. ఇక మిగిలిందల్లా పెళ్ళి చేసుకొంటాడా అని తన స్నేహితురాలిని అడగడమే తరవాయి. అయితే ఇది సినిమా పక్కిలో కాకుండా టి. వి. పక్కిలో జరిగింది.

అమెరికన్-టి.వి ఇంటర్ వ్యూలో పెత్రీ (26) 30 సెకండ్లు ప్రసారమయ్యే వాణిజ్య కార్యక్రమం మధ్యలో సూట్ వేసుకొని ప్రేమగీతాలు చదవడం ఆ గీతాల్లో తన ప్రియురాలిని పెళ్ళాడాలనే తపన వెల్లడించే ఒక్కటే షాట్ తయారు తయారుచేశాడు. టి.వి.వాళ్ళ దిల్లుచెల్లించి తన ప్రోగ్రాం ఫిక్స్ చేయించుకున్నాడు. ఈ షాట్ తన ప్రియురాలు తానూ మొదటి సారిగా మ్యూజియం వద్ద కలుసుకున్న స్థలంలోనే తీశాడు.

వాడు కలుసుకొన్న ప్రథమ సమాగమం వార్షికోత్సవం నాడు మధ్యాహ్నం ఇద్దరు టి.వి. ముందు కూర్చున్నారు. పెత్రీ టి.వి. స్విచ్ ఆన్ చేశాడు. మధ్యాహ్నకార్యక్రమాలు మొదలయ్యాయి. స్క్రీన్ మీద పెత్రీ ప్రేమగీతాలు పాడుతూ ఒక్కసారి తనక్కడమని కనబడ్డాడు. మొదట పెత్రీ అవునా కాదా అని తన ప్రియురాలు సాంద్రాకి అనుమానం వచ్చింది. "మధ్యేనా అది అని గుచ్చి గుచ్చి అడిగిందని పెత్రీ చెప్పాడు.

ఏమయితేనేం తను వేసిన పాచిక పారింది. ఖర్చు పెట్టిందానికి పలం దక్కింది. పెళ్ళాడటానికి సాంద్రా ఇష్టపడిందని పెత్రీచెప్పాడు. సాంద్రా న్యూట్రిషనిస్ట్ టీచర్.

మొసళ్ళ పెంపకంద్వారా విదేశీ మారకం

(ఆ.ఎస్.ఎస్. మూర్తి)

విశాఖపట్నం, ఆగస్టు 9 : ఇటీవల లండన్‌లో 50 సెం॥మీ॥ పొడవు కలిగి, మొసలి చర్మంతో తయారుచేయబడిన సూట్‌కేసు రూ. 15,000లకి అమ్మబడినట్లు వార్త వచ్చింది. ఉప్పునీటి మొసళ్ళ చర్మానికి విదేశాలలో మంచి గిరాకివుంది. 2నెలల చనరపు సెం॥మీ॥ పొడ లండన్‌లో రూ.40వరకూ వుంటిది. మొసళ్ళ చర్మానికి పలుకుతున్న ఈ ధరకి ఆశపడి, మనదేశంలో మొసళ్ళని విస్తారంగా చంపి, అనేకమంది వ్యాపారం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్ని అరికట్టకపోతే మొసళ్ళ సంతతి పూర్తిగా నాశనం అయే ప్రమాదం దేశంలో సంభవించవచ్చు" అని ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని "ఎన్విరాన్‌మెంటు సైన్సెస్" విభాగంలో ఆచార్యులు డా॥ మానిరెడ్డి సుబ్బారావు అన్నారు. డా॥ సుబ్బారావు మొసళ్ళ పెంపకంపై కొద్ది సంవత్సరాలుగా పరిశోధనలు చేస్తున్నారు. మొసళ్ళ జీవన విధానాలపై నివేదికలు.

విశాఖపట్నంలో "ఆంధ్రపత్రిక"ప్రతినిధితో మొసళ్ళకి సంబంధించిన కొన్ని ఆసక్తికరయిన వివరాల్ని తెలియచేస్తూ డా॥ సుబ్బారావు ఇలా తెలియచేశారు. "భూమిపై మానవునికన్నా ముందు జన్మించిన జీవి మొసళ్ళు అని శాస్త్రకారులు అంటారు. మొసళ్ళజాతిపై జన్మించి 140 మిలియన్ సంవత్సరాలు అయి వుంటుందని పరిశోధకులు అంటారు. ప్రపంచంమొత్తంపై 22జాతుల మొసళ్లు వున్నట్లు శాస్త్రజ్ఞులు తేల్చారు. అందులో మూడు జాతుల మొసళ్ళుమాత్రమే భారతదేశంలో వున్నాయి. (1) "గారియల్" జాతి. ఇది పొడుగుమూతి కలిగిన మంచినీటి మొసలి. (2) "మగ్గర్"జాతి పొట్టి మూతికలిగి బురదనీటిలో వుండే మొసలి. (3) పొట్టి మూతికలిగి ఉప్పునీటిలో వుండే మొసలి "గారియల్" మొసలి ఉత్తరదేశంలోని మహానది, గంగ, బ్రహ్మపుత్ర, కోసీ నదులలో ఎక్కువగా కనిపిస్తాయి. "మగర్" మొసలి నదులలో పాటు చెరువులలో, గుంటలలో కూడా కనిపిస్తాయి. ప్రపంచంలోని అతి పొడవయిన మొసళ్ళు భారత ఉపఖండం బంగ్లాదేశ్, పాకిస్తాన్, నేపాల్, బర్మాలలో కనిపిస్తాయి. అతి పొడవయిన మొసళ్ళు 9మీటర్ల వరకూ పెరుగుతాయి. సాధారణముగా మొసళ్ళ మనుషులని తినవు అని డా॥ సుబ్బారావు తెలియచేశారు.

డా॥ ఎం. వి. సుబ్బారావు



మొసలి గుడ్లు



పొడవుమూతి మొసలి

ఆయన ఇలా తెలియచేశారు. "భారతదేశం 1958లో చేసిన చట్టంప్రకారం తిరిగి 1972లో చేసిన శాశ్వత జరుపుకోరక్షణ చట్టము ప్రకారం, మొసళ్ళని చంపుట, మొసళ్ళ దొంగవ్యాపారం, ఇతరదేశాలకి మొసళ్ళ దొంగరవాణా, ఇండియాలో పెంచుట నిషేధించబడింది. 1975 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి పరిధిలో మొసళ్ళపెంపకానికి, అభివృద్ధికి అనేక పథకాలు అమలుప్రదుత్సం చేపట్టింది. ఇవి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, కర్నాటక, కేరళ, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో శం పథకాలు అమలులోవున్నాయి" అని అన్నాడు.

డా॥ సుబ్బారావు ఇంకా ఇలా తెలియచేశారు. "మొసళ్ళ విదేశ వ్యాపారంలో విదేశ మారకద్రవ్యం బాగా లభ్యమవుతుంది. విదేశాలలో ఒక చదరపు అంగుళం మొసలి చర్మం ఖరీదు రూ. 40 నుంచి 50 వరకూ వుంది. అదేగా 10అంగుళం పొడవు చర్మం సుమారు రూ. 5000 వరకూ ఖరీదు చేస్తుంది. విదేశాలలో మొసలి చర్మంతో తయారుచేసిన సూట్‌కేసులు, హ్యాండ్‌బ్యాగ్స్, షోకుపట్టీ, పర్సులు, బెల్టులకి గిరాకీ ఎక్కువగా వుంది. జపాను, జైనాంలో మొసలి మాంసానికి బాగా గిరాకీవుంది. అక్కడ ఒక కిలో మొసలి మాంసం రూ. 40 వరకూ వుంది. మొసలి మాంసానికూడా తయారుచేస్తారు. ఈ మాంసం కొన్నిరకాల మందులకి ఉపయోగపడుతుంది. వాటిని అయిలింగుకి కూడా ఈ మాంసాన్ని వాడతారు. కనుక మొసలి మాంసానికూడా మంచి ధర పలుకుతోంది. ఉప్పు (అస్తమ)వ్యాధికి మొసలి మాంసం, మొసలిమాంసం గిరిజనులు వాడుతారు అని డా॥ సుబ్బారావు తెలియచేశారు.

మొసళ్ళచర్మం, మాంసం, నూనె, విదేశాలకి ఎగుమతి చేయడంవలన రూ.40 నుంచి 50కోట్లు విదేశీ మారకద్రవ్యం లభ్యమవుతుందని డా॥ సుబ్బారావు తెలియచేశారు. ప్రపంచంలో దాదాపుగా మొసళ్ళ పరిశ్రమని సాగిస్తున్న దేశం థాయిలాండు. కోట్లకొలది విదేశీమారకద్రవ్యాన్ని ఆర్జిస్తున్నది. ఒరిస్సా రాష్ట్రంలోని "నందన్ కనన్"లో వున్న "మొసళ్ళ మడుగు" ప్రపంచంలో కెల్లా పెద్దది. హైదరాబాద్‌లోని జంతు ప్రదర్శనశాలలో రూ.12లక్షల పెట్టుబడితో మొసళ్ళ శిక్షణకేంద్రం ప్రారంభించనున్నాడు. బహుశా ప్రపంచంమొత్తంపై ఇదే మొసళ్ళ ప్రత్యేక శిక్షణకేంద్రం చెప్పవచ్చు. ప్రస్తుతం భారతదేశంవిడి ప్రాంతాలలో 3000 మొసళ్ళ వరకూ పెంచబడుతున్నాయి. మొసళ్ళకి పంచదించిన మరికొన్ని వివరాలుకూడా డా॥ సుబ్బారావు తెలియచేశారు.

పర్వతారోహణలో మరో మైలురాయి

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : పర్వతారోహణలో భారతీయ బృందం జపాన్ బృందంతోకలిసి మరోమైలురాయిని అధిగమించింది. 7,385అడుగుల ఎత్తుగల రిమో పర్వతాన్ని 7గురు భారతీయులు, 7గురు జపాన్ దేశీయుల బృందం విజయవంతంగా అధిరోహించిందని ఒకపత్రికా ప్రకటనద్వారా తెలిసింది. ఇప్పటివరకు దీనిని ఎవరూ అధిరోహించ లేకపోయారు.

శుక్రవారంనాడు ఒక భారతీయుడు, ఇద్దరు జపనీయులు రిమోను అధిరోహించి రెండుదేశాల జాతీయపతాకాన్ని ఎగురవేశారని భారతీయ పర్వతారోహకుల పంపు అధ్యక్షుడు తెలిపాడు. వీరితోపాటు మరో ఇద్దరు భారతీయులుకూడా కలిశారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి "అద్భుతమైన లక్ష్యాన్ని" సాధించిన ఈ బృందాన్ని అభినందించారు.

1985లో భారత-బ్రిటన్‌లబృందం, 1986లో భారత-ఆస్ట్రేలియా బృందాలు ఈ పర్వతాన్ని అధిరోహించడానికి ప్రయత్నించి విఫలమైనాయి. దక్షిణ-ఉత్తరదిశగా భారత-జపాన్ బృందం పర్వత అగ్ర భాగాన్ని చేరుకుంది.

వైఫల్యాలపై అంచనాలేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : గత 20ఏళ్ళుగా పంచవర్ష ప్రణాళికా లక్ష్యాల్ని సాధించడంలో జరిగిన వైఫల్యాలనుగూర్చి అందనా వేసే అలోచన లేదని ప్రణాళికాశాఖమంత్రి శ్రీ మాధవ్‌సింగ్‌సోలంకి గురువారంనాడు రాజ్యసభలో ఇచ్చిన ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలిపాడు.

అయితే నీటి అనులపై ఎప్పటికప్పుడు చర్చలు జరుగుతున్నాయని, ప్రభుత్వం ప్రణాళికల అనులపై విస్తృతాత్మకమైన మార్పులు తేవాలని నిర్ణయించినట్లు మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పాడు.

రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 9 : రాష్ట్రంలో ప్రయివేట్ విద్యా సంస్థలకు గ్రాంటు చెల్లింపు క్రమబద్ధం చేసే బిల్లును సెలక్టు కమిటీకి పంపేందుకు విద్యాశాఖామంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి నిరాకరించినందుకు నిరసనగా సోమవారం రాత్రి ప్రతిపక్ష సభ్యులంతా శాసనసభలో వాకౌట్ చేశారు. వాకౌట్ అనంతరం సభ ఈ బిల్లును ఆమోదించింది.

అవకతవకలలో కూడిన ఈ బిల్లును అదరాబాదరాగా ఆమోదించడం తగదని, హైకోర్టు కొట్టివేసిన రెండు అంశాలను ఈ బిల్లులో చేర్చడం వల్ల న్యాయస్థానం వ్యవహారాల్లో శాసనసభ తలదూర్చినట్లవుతుందని కనుక ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపమని ప్రతిపక్ష నాయకులంతా పదేపదే కోరినప్పటికీ శ్రీ ఇంద్రారెడ్డి తిరస్కరించాడు.

సెలక్టు కమిటీకి పంపించేందుకు ఈ బిల్లులో ప్రమాదకరమైన అంశాలు ఏవీ లేవని, న్యాయపరమైన చిక్కులుంటే ఏవైనా తలెత్తితే విద్యాశాఖామంత్రిగా నాను ఎదుర్కొంటానని బిల్లులోనిమూడు, ఏడు పరిచ్ఛేదాలను హైకోర్టు శాస్త్రీయ తీర్పుల్ద్వారా నిలుపుచేసిందే తప్ప కొట్టివేయలేదని శ్రీ ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నాడు. బిల్లును సెలక్టుకమిటీకి పంపే ఉద్దేశ్యమే లేదని, దీనిని ఆమోదించమని ఆయన సభను కోరాడు.

దేశంలో మనకన్నా వెనకబడిన రీతిగా ప్రైవేటు విద్యాసంస్థలకు నుదూదువంచకోట్ల మేరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న రాష్ట్రం మనదేనని, అయితే ప్రయివేటు యాజమాన్యాలు ఆర్థికపరమైన దుర్వినియోగానికి పాల్పడకుండా క్రమబద్ధీకరణ చేయటానికే ఈ బిల్లు ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నాడు. ప్రైవేటు యాజమాన్యాలను వేధించే వుద్దేశంతో ఈ బిల్లును రూపొందించలేదని ఆయన స్పష్టం చేశాడు.

గత రెండు సెంట్రల్ రికరం 23 విద్యా సంస్థలకు నుమారు 16 లక్షల గ్రాంటును మంజూరుచేస్తే ప్రైవేటు యాజమాన్యాలు ఆ గ్రాంటుని దుర్వినియోగంచేశాయని ఆయన పేర్కొన్నాడు. విద్యాశాఖ జి. ఓ. నెం. 220 జి.ఓ. ద్వారా ఏర్పాటయిన కమిటీయే సిఫార్సు చేసిన సంస్థలకే గ్రాంటు మంజూరు అవుతుందని. ఇతరులకు మంజూరు కాదని ఆయన చెప్పాడు.

ఇదిలా వుండగా అంతకు ముందు బిల్లును సెలక్టు కమిటీకి పంపమని కాంగ్రెస్, టి. జె. ఎ., సి. పి. ఐ., సి. పి. ఎం., జనతా, మజ్లిస్ సభ్యులు మంత్రిని కోరాడు. అయినా మంత్రి తిరస్కరించాడు. టి. జె. ఎ. నాయకుడు శ్రీ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. కె. సమరసింహారెడ్డి మాట్లాడుతూ, ఏర్పాటు చేసిన కమిటీ ప్రతిపత్తికి అందజేసిన నివేదిక సరమందుంచి పూర్వాపరాలు తెలుసుకొన్న మీదటే చర్చలో పాల్గొనటానికి సౌర్యమవుతుందన్నారు. గతంలో కూడా హడావిడిగా బిల్లు ఆమోదించి అభాసుపాలైన ఈ ప్రభుత్వం ఇప్పుడయినా ఆలోచించి సెలక్టుకమిటీకి పంపి ఆమోదించడం సబబని వారన్నారు.

కోర్టు ధిక్కరణ అవుతుంది

ఇదే సందర్భంలో కాంగ్రెస్‌కు చెందిన శ్రీ అలంపాటి దర్మారావు లేచి ఈ బిల్లును సభలో చర్చించకూడదని అన్నాడు.

కోర్టుఇచ్చిన తీర్పుని అరిగమించే అధికారం శాసనసభకు వుందా అనే విషయం న్యాయ కోవిదులు తేల్చి చెప్పాలని, అయితే న్యాయస్థానం తీర్పును విక్కరించే అధికారం శాసన సభకు లేదని కాను అని ప్రొ॥ యు సడుతున్నానని మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ లోనేపూడి వెంకటేశ్వరరావు పేర్కొంటూ ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించమనీ, అవసరమనుకొంటే అడ్వకేట్ జనరల్‌ను సభకు విరిపించమని చెప్పాడు.

అదుడు శ్రీ విద్యాసాగర్‌రావు జోక్యం కల్పించుకొని హైకోర్టు ఇచ్చిన తీర్పుకి విస్పష్టంగా చట్టం చేయాల్సిన అవసరం ఎంతమాత్రం లేదనీ, న్యాయ పరమైన చిక్కులెదురైతే మంత్రిగారుండా సభలో దాన్ని పరిష్కరించి వస్తుంది గనుక సెలక్టు కమిటీకి పంపమని కోరాడు.

"గతంలో కోర్టు ఎత్తివేసిన లోపాలను సవరించుకోలేదని అది మీ అవగాహన లోపమే స్పష్టపడుతుంది. అలోపం మీ సభలోనే కనిపిస్తుంది. ప్రయివేటు మేనేజమెంట్లలో అనుకూలంపై చల్లని చూపు, వ్యతిరేకులపై కక్ష పాలింపు కోసమే ఈ బిల్లును ఉద్దేశించారు. మీ గ్రూపు రాజకీయాలకి, స్వార్థ రాజకీయాలకి సభ మొత్తాన్ని బలి చేయకండి" అని ఎం.సి.పి.ఐ. సభ్యుడు శ్రీ మాడి కాయం ఓంకార్ చెప్పాడు.

ఎవరో అధికారి ఇచ్చిన తప్పుడు సలహాలను ఆదరిస్తూ, శాసనసభ గౌరవాన్ని దిగజార్చ వద్దనీ, సెలక్టు కమిటీకి పంపామనీ, అవసరమైతే అడ్వొకేట్ జనరల్‌ని పిలిపించమనీ, సభ్యులు శ్రీ నర్రా రాఘవరెడ్డి, దుగ్గారెడ్డి, సి. నర్సిరెడ్డి, సి. హెచ్. విఠల్ రెడ్డి చెప్పారు.

ఆనంతరం తప్పులు తడకగావున్న ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపమన్న నిరాకరించినందుకు నిరసనగా టి.జె.ఎ, "మేంపట్టిన కుందేలుకు మూడే కాళ్ళు" అనే ధోరణిలో ప్రవర్తించినందుకు నిరసనగా అంటూ సి.పి.ఎం, కాంగ్రెస్, పైలా దానుదేవరావు గ్రూపుకు చెందిన సమ్మతి సభ్యుడు, మజ్లిస్, జనతా పార్టీలు వాకౌట్ చేశాయి.

సి. పి. ఐ. కి చెందిన శ్రీ రణబలి వాకౌట్‌చేసే ముందు చేసిన కొన్ని వ్యాఖ్యలను కొంతసేపు వాగ్వివాదానికి దారితీశాయి. "మౌఢ్యత, అర్థరహితమైన ఒక తలంకాయ దీనిని నడిపిస్తున్నారా అనిపిస్తోంది. సెలక్టు కమిటీకి పంపమని ఎంత సౌమ్యంగా చెప్పినా వినటంలేదు" అని ఆయన వ్యాఖ్యానించాడు.

ప్రైవేటువిద్యాసంస్థలగ్రాంటు చెల్లింపు బిల్లుకు నిరసన

ఈబిల్లులో పొందుపరచిన మూడవ, ఏడవ పరిచ్ఛేదాలను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పులుఇచ్చిందనీ, మళ్ళీ మరోరూపంలో దీనిని బిల్లులో పొందుపరచారనీ, అది కోర్టు ధిక్కరణ అవుతుందనీ, కోర్టు ధిక్కరణ అవుతుందని, కోర్టు మంత్రిని కోరాడు. అయినా మంత్రి తిరస్కరించాడు. టి. జె. ఎ. నాయకుడు శ్రీ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, మంత్రి దృక్పథం సరిగా కనబడటం లేదు. విచక్షణ కోర్టు సమక్షంలోవున్నపుడు అయన సభను పక్కదోవ పట్టిస్తున్నారు" అని శ్రీ సమరసింహారెడ్డి తీవ్రంగా ఆరోపించాడు. ఈ సమయంలోనే శ్రీ ఇంద్రారెడ్డిలేచి "ఆయన ఏమేమో అంటున్నాడు వాటిని నేను అంగీకరిస్తున్నాను అని చెప్పాడు.

అంతర్ రాష్ట్ర జల వివాదాల పరిష్కారం

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 9 : తెలుగుగంగలోపాటుఅంతర్రాష్ట్రనీటి వివాదాలను పరిష్కరించడానికి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుచేసి వెంటనే పరిష్కరించడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో కాంగ్రెసు (ఐ) సభ్యుడు శ్రీ జె.సి.దివాకరరెడ్డి కోరాడు.

సోమవారంనాడు శాసనసభలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి పద్దులపై చర్చను శ్రీ దివాకర్ రెడ్డి ప్రారంభిస్తూ పైవిధంగా కోరాడు.

తెలుగుగంగలో పాటుఇతర రాష్ట్రాలతో నీటి వివాదాలు పరిష్కరించడం కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ఇందుకు క్లియరెన్సు ఇస్తుందని ఆయన ప్రశ్నించాడు.

తెలుగుగంగగా కొత్త పేరు పెట్టి ముఖ్యమంత్రి అ ప్రాజెక్టును ఖరారే పని చెప్పుకుంటున్నారని కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం శ్రీశైలం కుడి కాలువగా నేపట్టిన ప్రాజెక్టును తెలుగుగంగగా పేరు పెట్టారని ఆయన అన్నాడు.

రాష్ట్ర ప్రభుత్వం వార్షికబడ్జెట్‌లో తెలుగుగంగకు 35 కోట్ల రూపాయలు కేటాయించిందనీ, ఇదంగా కేటాయిస్తే ఈ ప్రాజెక్టు 30 సంవత్సరాలు అయినా పూర్తికాదనీ 830 కోట్ల రూపాయలు వ్యయమవుతుందనీ అంచనా చేసిన ఈ ప్రాజెక్టు 1200 కోట్ల రూపాయల అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారని ఆయన అన్నాడు.

ఇప్పటివరకు తెలుగుగంగ ప్రాజెక్టుకు 203 కోట్లరూపాయలు ఖర్చుచేశారని నిధులు కూడా పొదుగు రాష్ట్రమైన తమిళనాడుకేనని ఆయన అన్నాడు.

కాంగ్రెస్(ఐ) ప్రభుత్వహయాంలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి రంగాలకు నిధుల ప్రాధాన్యతను బట్టి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధిచేయడం జరిగిందనీ రెడ్డి ప్రభుత్వానికి అధ్వాన్న రం లేకపోవడంవల్ల విజయవాడలో థర్మల్‌విద్యుత్ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తికాలేదని ఆయన అన్నాడు.

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి రంగాలకు కేటాయించిన నిధులు ఏమాత్రం పతిరోజున 50 శాతం నిధులు అధికంగా కేటాయించాలని ఆయన కోరాడు.

నంగభద్ర నీరు 5 టిఎంసీలను అనంతపురం జిల్లాకు తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అయన కోరాడు.

కాంగ్రెస్(ఐ) హయాంలో ప్రారంభించిన నింగూరుప్రాజెక్టుపై గత కొంతకాలం ఒకరూపాయికూడా ఖర్చు చేయలేదని అంటున్నప్పటికీ జంటనగరాలలో నీటికొరత ఏర్పడిందని ఆయన అన్నాడు.

కంప్రెసర్ బండ్లు స్వాధీనం

హుస్నాబాద్, ఆగస్టు 9 : కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ పట్టణములో ప్రేలుడు పదార్థాలుంచే 4 కంప్రెసర్ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు హుస్నాబాద్ యస్.ఐ. శ్రీ భూపతి తెలిపాడు.

ఈ కేసుకు సంబంధించి తమిళనాడుకు చెందిన నటరాజం, గణేశన్, సెల్వరాజ్ సుబ్రహ్మణ్యన్‌లను అరెస్టు చేసినట్లు యస్.ఐ. తెలిపాడు.

ప్రేలుడు పదార్థాల వ్యతిరేక చట్టంలో కూడిందీ కనుక జిల్లా యస్. పి. అదేశం మేరకు వారిని స్థానిక పోలీసుల సహాయంతో ప్రత్యేక పోలీసులు అరెస్టు చేసినట్లు శ్రీ భూపతి చెప్పాడు.

అంతర్జాతీయ న్యాయ సంస్థ పట్ల అమెరికా నిర్లక్ష్యం

హేగ్, జెర్మిస్, ఆగస్టు 9 : నికరాగ్వా నిక్షేపాలలో మందుపాత్రలు పెట్టడం, కాంట్రా యుద్ధాల వల్ల నికరాగ్వాకు ఆర్థికంగా దెబ్బ తగిలింది. అమెరికాపై నికరాగ్వా ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయసంస్థలో కేసు పెట్టగా నష్టపరిహారం చెల్లించవలసిందిగా అమెరికాను కోర్టు ఆదేశించింది. అమెరికా దీనిని ఖాతరుచెయ్యలేదు. 88 జూన్ నెల 29 నాటికి అమెరికా కోర్టుకు హాజరై సాక్ష్యం చెప్పవలసిఉంది. ఈ కేసులో కోర్టుకి అధికారంలేదని అమెరికా విహ్వక్షించింది.

ఐక్యరాజ్యసమితి శాఖలలో ఒకటయిన అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ధిక్కరిస్తే కోర్టు ఆదేశం అమలు అయ్యేటట్టు చూసే బాధ్యత భద్రతా మండలికి ఉంది.

భూదురాక్రమణ నిషేధం బిల్లు ఆమోదం పొందింది

కోంకణేపు చర్చలు జరిగిన సేదవ ఆర్థిక మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ప్రతిపాదించిన భూదురాక్రమణ నిషేధపు సవరణబిల్లును శాసనసభ ఆమోదించింది.

రైతులకు రుణాలు

తుంగతుర్తి, ఆగస్టు 9 : నల్లగొండ జిల్లా ఆజిరెడ్డిగూడెం సింగిల్‌సింబో వైఫ్ ట్రస్టు ప్రోగ్రాం క్రింద పరి అధికోత్పత్తికి గాను రు. 5 లక్షల 50 వేల 550 మంది లబ్ధిదారులు పొందినారని సింగిల్‌విండో చైర్మన్ శ్రీ గింజల నారాయణరెడ్డి తెలిపాడు. నేషనల్ అయిల్ సీడ్ క్రింద ఒక లక్ష 50 వేల రూపాయలు పంపిణీ చేశామని తెలిపాడు. దీర్ఘకాలిక రుణాలు రెండున్నర లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపాడు. ఆజిరెడ్డి గూడెం సింగిల్ విండోలో 1300 మంది రైతులకు అప్పులు అందజేశామని తెలిపాడు.

స్వల్పకాలిక రుణాలుగా ఒకలక్ష ముప్పది వేల రూపాయలు, పనిహేమ మందిలబ్ధిదారులు పొందినారని తెలిపాడు. 25 ఎకరాల పంట్ల రోటలను పెంచుటకుగాను ఆజిరెడ్డి గూడెం గ్రామానికి సబ్సిడీపై మొక్కలు సరఫరా చేసినట్లు తెలిపాడు. సన్నకారు, చిన్నకారు రైతులకు సబ్సిడీపై రుణాలు అందజేశామని తెలిపాడు.

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ప్రతిష్టకు భంగం కాకుండా ఇష్టంచిరూపొందకుండా రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే వివాదాస్పదమైన ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చకు చొరవ తీసుకోవాలని అయన అన్నారు.

ఏప్రాజెక్టు చేపట్టినా మిగులుజలాలపై ఆధారపడి మనలుపెడుతున్నారని, మిగులు జలాలు ఉన్నాయా అనేది ప్రశ్నగానే మిగిలిపోతున్నదని, నిపుణులు మాత్రం మిగులుజలాలు జలాలు నామమాత్రంగా ఉన్నాయని చెపుతున్నారని అయన అన్నాడు.

మిగులుతెలుగు చేసంవత్సరాల వరకు కృష్ణా జలాలను ఉపయోగించుకోవచ్చు కె. సి. కెనాల్‌లో నాగార్జునసాగర్‌కో అ మిగులు జలాలు ఉపయోగించుకోవలసింది తప్ప శ్రీశైలం ఎడమ కాలువ ద్వారా తెలుగు గంగ ప్రాజెక్టు నింపడాన్నిస్తామని అనడం వింత కాదు.

భారతి

మాసపత్రిక

జులై - 1988

వృద్ధుడికి ప్రేమలేఖ	శ్రీ రాజి శివశంకర శర్మ
రేనాటి సింహము	శ్రీ గడియారం శేషఫణి శర్మ
వేద సావిత్రి - భారత సావిత్రి	"త"
"సాగరిక", 'ఉంగరపు వేలు!'	శ్రీ కె. కిశోరుబాబు
పాటలగంధీ! నీ చిరునవ్వు....	శ్రీ కె. అశోకుబాబు
	మూలం : శ్రీమతి నందిసీ శతపథి
అర్థం కాని అంతర్యం	తెనుగుసేత : శ్రీ బావంగి శ్రీరాములు
శ్రీనాథుడు	శ్రీ శంకరగంటి రంగాచార్యులు
భారతదేశ అల్ప ఆర్థికాభివృద్ధి వివరాలు : కారణాలు : పరిష్కారాలు	ప్రొఫెసర్ బి. ఆర్. కె. రావు
ఓ కాలమా గర్వించకు!	శ్రీ భువనగిరి నాగరాజు
మధ్యాంధ్రయుగంలో భూమి సెద్యము - పన్నులు	డా॥ కొల్లూరు సూర్యనారాయణ
సంశయాలు, స్వకీయుల	శ్రీ దేశెట్టి కేశవరావు
	డా॥ ఆర్. శేషశాస్త్రి
కవిజనాశ్రయ కర్తృత్వము - పునఃప

ఏ.పి.షాపు వర్కర్ల యూనియన్ విజ్ఞప్తి

అనంతపురం, ఆగస్టు 9 :

షాపుగుమాస్తాల స్థితిగతులను ప్రభుత్వం పట్టించుకోనందున వారి జీవనం నానాటికి దుర్భరమవుతున్నదని ఆంధ్ర ప్రదేశ్ షాపు వర్కర్ల యూనియన్ (సి.ఐ.టి.యు. అనుబంధం) ఉరవకొండ శాఖ అధ్యక్ష వ్యక్తం చేసింది.

వీరి స్థితిగతులను గూర్చి యూనియన్ జిల్లా కన్వీనర్ శ్రీ పి. వర్కర్లు శాస్, పట్టణ అధ్యక్షుడు శ్రీ యన్. జయరాం సంబంధిత అధికారులకు కోర్కెల పత్రాలను సమర్పించారు. దినకూలీపైన 5.6 సంవత్సరాలు షాపు గుమాస్తాలను పని చేయిస్తున్నారని అలాకాక వారిఉద్యోగాలను క్రమబద్ధం చేస్తూ రోజుకు 8గం.లే పని చేయించాలని వారు కోరారు. సంవత్సరానికి ఒకసారి నెంజీతాన్ని బోనస్‌గా ఇవ్వాలని, సెప్టెంబర్ 17వ తేదీ విశ్వకర్మ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని, ప్రతిషాపులో లేబర్ యాక్టు ప్రకారం హాజరు పుస్తకం, జీతాల రిజిష్టరు, వేతనముల రశీదు పుస్తకాలను ఏర్పాటుచేయాలని కోరుతూ ఆ కోర్కెల పత్రాన్ని జిల్లాకలెక్టర్, డిప్యూటీ లేబర్ కమీషనర్, కర్నూలు కార్మికమంత్రికి, తదితరులకు పంపారు.

ఆగస్టు 15రోపు ఈ కోర్కెలు ఆమోదించనట్లయితే ఆందోళన జరపనున్నామని వారు హెచ్చరించారు. (వి)

అటెండర్ పదవీ విరమణ

ధర్మవరం, ఆగస్టు 9 :

గత 40 సంవత్సరాలుగా ధర్మవరం జూనియర్ కళాశాలలో అటెండర్‌గా పనిచేసి, పదవీ విరమణ గావించిన శ్రీవెంకటరాముడికి కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, పురప్రముఖుల దాదాపుగా 6 వేల రూపాయలు ధన సహాయం చేసి, సన్మానించారు.

సదరు మొత్తాన్ని స్థానిక స్టేట్ బ్యాంకులో ఫిక్సెడ్ చేసి, బాండును శ్రీవెంకటరాముడికి అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. జయరామిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు, వేదుమాదవశర్మ, శ్రీ బి.ఎస్. రాయుడు, శ్రీకృష్ణారావు, శ్రీ బి. నారాయణ తదితరులు శ్రీవెంకటరాముడు చేసిన సేవలను, నిజాయితీని ప్రస్తుతించారు. తెలుగు అధ్యాపకులు శ్రీ సంజీవప్ప సదస్యత్నములను సభ యందు వదివారు.

శ్రీ చెన్నారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది. (కం)

కాకతీయ విశ్వవిద్యాలయ అధ్యాపకుల విజ్ఞప్తి

వరంగల్లు, ఆగస్టు 9 :

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ శ్రీ టి. చాసుదేవ్ ఈనెల 18వ తేదీన పదవీ విరమణ చేయబోతున్నారు. స్థాపించి 12 సంవత్సరాలైనా గణనీయమైన అభివృద్ధిని సాధించలేకపోయిన ఈ విశ్వవిద్యాలయానికి నూతన వైస్-చాన్సలర్‌గా స్థానిక వనరులను, ప్రతిభా పాటవాలను గుర్తించగల నైపుణ్యం ఉన్న సమర్థవంతులైన విద్వత్ నాయకుని పేరు సూచించాలని "అన్వేషణ సంఘం" సభ్యులకు కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా॥ కె. మురళీమనోహర్ విజ్ఞప్తి చేశారు.

బి.సి. హాస్టలు లేక విద్యార్థినుల ఇబ్బంది

హుస్నాబాద్, ఆగస్టు 9 :

కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ కేంద్రమైన హుస్నాబాద్ పట్టణంలో బి, సి. బాలికలకు హాస్టల్ లేనందున వెనుకబడిన తరగతుల విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయంపై సంబంధిత అధికారులకు విజ్ఞాపన పత్రాలు సమర్పించుట జరిగిందని హుస్నాబాద్ మండల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ గట్టు వెంకన్నగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ విషయమై సాంఘిక సంక్షేమాధికారి కరీంనగర్ జిల్లా వారు, త్వరలోనే బాలికల (బి.సి) హాస్టలును ప్రారంభిస్తామని ఇచ్చి ఏడాది గడిచినను అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు.

ఇకనైనా, కడు నిడుపేదలయిన వెనుకబడిన తరగతుల బాలికల ఇబ్బందులను అర్థంచేసుకుని, వారి కొరకై హాస్టల్‌ను ప్రారంభించి వారి ఇబ్బందులను దూరంచేయాల్సిందిగా శ్రీ గౌడ్ పత్రికా ముఖంగా సంబంధిత అధికారులను కోరుతున్నారు.

విద్యా విస్తరణాధికారిని నియమించాలి

దేవరకొండ, ఆగస్టు 9

డిండిమండలంలోని విద్యా విస్తరణాధికారి లేక ఉపాధ్యాయులు అనేక సమస్యలను ఎదుర్కొనుచున్నారని, వారి పనులు ఏ ఒక్కటి సరిఅయిన సమయంలో జరుగుటలేదని డిండి మండల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పి. డి. హెన్రీ తెలిపారు. వెంటనే తన సంబంధిత అధికారులు యం. ఇ.ఓ.ను నియమించాలని కోరారు.

బజార్‌హుటల్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్కిల్ ప్రారంభిస్తున్న రిజర్వుబ్యాంక్ మేనేజర్ శ్రీ ఎస్. ఎ. హుస్సేన్. ఎస్. బి. ఐ. చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ కె.ఎస్ పురోహిత్ కూడా చిత్రంలో వున్నారు

దూరదర్శన్ సర్వేలో తెలుగు కార్యక్రమాలపై సర్వత్రా నిరసన

(పొన్నం రవిచంద్ర)

కరీంనగర్, ఆగస్టు 9 :

కరీంనగర్ పట్టణంలో గతనెలలో మూడురోజులపాటు హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం రిసెర్చి విభాగంవారు జరిపిన సర్వేలో తెలుగు కార్యక్రమాలపై సర్వత్రానిరసన వ్యక్తమయింది హైద్రాబాద్ దూరదర్శన్ కేంద్రం నుండి తెలుగు కార్యక్రమాల ప్రసారం ప్రారంభమైన తరువాత ప్రేక్షకుల అభిప్రాయ సేకరణకు రాష్ట్రంలో తెలంగాణాలోని కరీంనగర్, రాయలసీమలోని కడప, కోస్తా ప్రాంతంలోని కాకినాడ పట్టణాలను ఎంపికచేసి ఈ మూడు కేంద్రాలలో రిసెర్చి విభాగమువారిచే సర్వే జరిపించారు. కాగా ఈ మూడు కేంద్రాలలోకూడా తెలుగు కార్యక్రమాలపట్ల ప్రేక్షకులు తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరిచినట్లు తెలిసింది.

కరీంనగర్ పట్టణంలో మూడురోజుల పాటు జరిపిన సర్వేలో మూడువందల మందిని ఇంటర్వ్యూ చేశారు. వీరిలో 198మంది పురుషులు, 102మంది మహిళలు ఉన్నారు. వీరిలో 15సం॥ నుండి 25సం॥ మధ్యగలవారు 72 మంది, 25సం॥నుండి 35సం॥ మధ్యగలవారు 90మంది, 35సం॥నుండి 45సం॥ల మధ్యగలవారు 100మంది, ఉండగా 45సం॥ల పైబడినవారు 38 మంది ఉన్నారు. వీరిలో ఉద్యోగులు 141మంది వ్యాపారస్తులు 53మంది, గృహిణులు 60మంది, విద్యార్థులు 33మంది ఉండగా రిటైర్‌మెంటు అయినవారు 13మంది ఉన్నారు. తెలుగు భాష మాట్లాడే వారు 265 మంది, హిందీ మాట్లాడే వారు 20మంది, ఉర్దూమాట్లాడేవారు6మంది, కన్నడ మాట్లాడేవారు ఇద్దరు, తమిళం మాట్లాడేవారు నలుగురు, మరాఠీ మాట్లాడేవారు ముగ్గురు వున్నారు.

ఈ సర్వేలో పాల్గొన్న మూడు వందల మందిలో ఎక్కువ శాతం మంది ప్రేక్షకులు తెలుగు వారే అయినప్పటికి హిందీ కార్యక్రమాల పట్ల ఎక్కువ నుక్కువ కనబర్చడం గమనార్హం. హిందీలో ప్రసారమవుతున్న సీరియల్స్‌లలో 'రామాయణ్' మొదటి స్థానంలో నిలువగా "ఉడాన్" సీరియల్ రెండవస్థానంలో నిలిచింది. కాగా తెలుగు సీరియల్స్ పట్ల ఎవరూ తమ సంతృప్తిని కనబరచ లేదు. హిందీ సీరియల్స్‌లో కథ బాగుండి, కథనం బాగుంటుందని, నటులు ఎంపిక కూడా బాగుంటుందని, అదే తెలుగులో నట నాసుకవం లేని నటులను ఎంపిక చేసి సీరియల్స్‌ను అస్తవ్యస్తంగా నిర్మించి ప్రేక్షకుల సహనాన్ని పరీక్షిస్తున్నారని చాలా మంది అభిప్రాయ పడ్డారు.

హిందీ కార్యక్రమాలలో క్విజ్, సీరియల్స్, హిందీ చలనచిత్రాలు వినోద భరితంగానే కాకుండా విజ్ఞాన దాయకంగా ఉంటున్నాయని, చిత్రహార్, వార్తలు ప్రసారం కూడా బాగుంటున్నాయని చెప్పినప్పటికి శుక్రవారం రాత్రి ప్రసారం చేస్తున్న చలన చిత్రంలో నెర్సు ఎక్కువగా చూపిస్తున్నారని, దీని వల్ల ఇంటిల్లిపాది ఈ కార్యక్రమాన్ని చూడలేక పోతున్నామని చెప్పారు.

తెలుగు కార్యక్రమాలు ఎక్కువ శాతం ఇండోర్‌లో నిర్మించడం వలన వాస్తవికతకు దూరంగా ఉంటున్నాయని హిందీలోలాగా అవుట్‌డోర్‌లలో చిత్రీకరించినట్లయితే బాగుంటుందని వీరు అభిప్రాయపడ్డారు. చిత్రలహరి కార్యక్రమములో పాటల ఎంపిక బాగుండడం లేదని ఎక్కువగా ద్వంద్వార్థం కల్గిన పాటలు ప్రసారం చేయడం వల్ల ఇంట్లో స్త్రీ, పుడుపులు అందరూ కలసి చూడలేకపోతున్నారని తెలుగులో వార్తలు చదివే వారు అన్నీ తప్పులే చదువుతారని, తెలుగు ఉచ్చారణ కూడా బాగుండదని వీరు అన్నారు. అనుభవం లేని చిన్న పిల్లలతో నృత్య కార్యక్రమాలు ఇప్పించి, ఏ మాత్రమైనా నృత్యంపై ఆసక్తి ఉన్న ప్రేక్షకులను ఇబ్బంది పెడ్తున్నారని, నృత్యమందు సౌందర్యం, పేరెన్నిక గల కళాకారులతో మాత్రమే ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని బాలమంది ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే సీరియల్స్‌లో కూడా కథ బాగుండి నటుల ఎంపిక సరిగా ఉండాలని అవసరమైన చోట ఇండోర్ లో నైనా కాకుండా అవుట్‌డోర్‌లో కూడా చిత్రీకరణ చేసినట్లయితే బాగుంటుందనివీరు సలహాఇచ్చారు. ఈ సర్వేను రిసెర్చర్ శ్రీమతి దనలక్ష్మి అధ్యక్షతలో దాదాపు 14 మంది గ్రాడ్యుయేట్స్ నిర్వహించారు. ఈ సర్వే ఫలితాలను చూసి అటునా దూరదర్శన్ వారు తమ కార్యక్రమాలను మెరుగు పరచుకొంటారని ఆశిద్దాం.

గ్రంథాలయాలను భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వం

నల్లగొండ, ఆగస్టు 9 :

ప్రజలకు విజ్ఞానాన్ని అందించవలసిన గ్రంథాలయాలను ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు శ్రీ కందర్ల పూర్ణచందర్‌రావు విమర్శించారు. నల్లగొండజిల్లా గ్రంథాలయసంస్థ మాజీ అధ్యక్షుడు శ్రీ జెల్లా మార్కండేయులుకు వీడ్కోలు ఇవ్వడానికి గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ఏర్పాటుచేసిన సభకు ఆయన అధ్యక్షత వహించారు. గ్రంథాలయోద్యమం కొనసాగించిన మన రాష్ట్రంలో ప్రస్తుతం గ్రంథాలయాలు అలంకారప్రాయంగా మిగిలిపోయాయని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.

నల్లగొండజిల్లాలో రు. 10లక్షల వ్యయంతో గ్రంథాలయ భవనాలు నిర్మించామని, గతంలో ఈ సంస్థకు 18శాఖా గ్రంథాలయాలుండగా, ప్రస్తుతం శాఖల సంఖ్య 62కు పెరిగిందని సన్మానితుడు శ్రీ మార్కండేయులు తెలిపాడు. గతంలో వార్షిక వైజరీసెస్సు రు. లక్షఉండగా, ఇప్పుడు రు. 4లక్షలయిందని చెప్పాడు.

కొలుత శ్రీ మధుసూదనరావు సభకు స్వాగతం పలికాడు. జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ కుశలవకుమార్, గ్రంథాలయసంస్థ కార్యదర్శి శ్రీ బి. హనుమంతరెడ్డి, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి ప్రసంగించారు. శ్రీ మార్కండేయులును శాలువతో సత్కరించారు. సంఘం కార్యదర్శి శ్రీ వి. రంగాచార్యులు వందన సమర్పణ చేశారు.

చార్జీ ఇవ్వని మాజీసర్పంచ్

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ పంచాయతీకి మార్చిలో ఎన్నికలు జరిగి నూతన సర్పంచ్‌గా శ్రీ డి. సంపత్ రెడ్డి ఎన్నికై 5నెలలు గడిచిన ఇంతవరకు మాజీ సర్పంచ్ రికార్డులు అప్పగించలేదని శ్రీ రెడ్డి తెలిపాడు.

గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని, మిషన్ వాటర్ స్కీమ్‌కు చెందిన మోటారు కాలిపోయి మంచినీటి సరఫరా నిలిచిపోయిందని, హరిజన వాడలో వీధి దీపాల కార్యక్రమం కుంటుపడిందని అన్నారు.

రికార్డులు అందని కారణంగా తాను అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేక పోతున్నానని, సంబంధిత అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకొని తనకు రికార్డులు అందేలా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. (వి)

సి.పి.ఎం. హత్యా రాజకీయాలను ఖండించండి

సూర్యాపేట, ఆగస్టు 9 :

జిల్లాలో జరిగిన కొన్ని హత్యలలో కాంగ్రెస్ నాయకుల పాత్ర వుందంటూ ఈనెల 15న సి.పి.యం. నాయకులు చేసిన [illegible]పణలను జిల్లా యువజన కాంగ్రెస్ (ఐ) కమిటీ తీవ్రంగా ఖండించింది.

సూర్యాపేట దగ్గరలో వున్న పొనుగూడెంలో జరిగిన హత్యకు కాంగ్రెస్ నాయకుడు శ్రీ చకిలం శ్రీనివాసరావు పరోక్షంగా సహాయపడ్డారనడం సిద్ధాంతం లేని సి. పి. యం. వారి కుసంస్కారానికి తార్కాణమని కమిటి నిరసించింది. మొదటి నుండి సి.పి.ఎం పార్టీ వారు హింస, దోపిడీ, హత్యా రాజకీయాలు, అవకాశవాదాలలో పబ్బం గడుపుకునే స్థితిలో వున్నారని, ఎలాగూ తాము అధికారంలోకి బచ్చితంగా రామని గ్రహించి అధికారానికి చేరువలో వున్న కాంగ్రెస్ సంస్థపై దాడులు చేయడం శోచనీయమని కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. గోవర్ధన్, శ్రీ టి.శ్రీనివాస్, కార్యదర్శి శ్రీ ఎం.పాండు గర్హించారు.

జిల్లాలోని అనేక ప్రాంతాల్లో జరిగిన హత్యలు, దోపిడీలు, దౌర్జన్య సంఘటనలపై బహిరంగ విచారణకు సి.పి.యం. సిద్ధం కావాలని పారు కోరారు. (కం)

గుత్తి మండలం లచ్చాపల్లి వాస్తవ్యురాలైన విధవరాలు యాపదిన్నె లక్ష్మీదేవమ్మకు భీరెలను, దానం చేస్తున్న స్థానిక కృష్ణ అభిమాన సంఘం సభ్యులు.

బ్రాందీ షాపులో చోరీ

వైజ్యేకోటూరు, ఆగస్టు 9 :

వైజ్యేకోటూరు లోని ఒక బ్రాందీ దుకాణంలో గత సంగళవారం రాత్రి దొంగలు పడ్డారు. గుమాస్తా, అరవేరూపాయలు విలువైన, పట్టు పాసియాలు, అదనంగా రూపాయలు నగదు అపహరించుకుపోయినట్లు పోలీసులు తెలిపారు.

ప్రబలుతున్న మెదడు వాపు వ్యాధి

హుస్నాబాద్, ఆగస్టు 9 :

కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ పాత తాలూకా కేంద్ర పరిధిలో మెదడు వాపు మహమ్మారి సోకి 15మంది వరకు మరణించినట్లు తెలుస్తున్నది.

హుస్నాబాద్ మండలంలోని జనగాం, పోతారం, పలు గిరిజన ప్రాంతాలలో మెదడువాపు వ్యాధివల్ల పిల్లలు మరణించుచున్నట్లు తెలిసింది.

అదే విధంగా కోహెడ మండలంలోని బస్వాపూర్, భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామాలలో అతిసార, కలరా వ్యాధులు ప్రబలడం వలన ఈ ప్రాంతంలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు.

వ్యాధి నివారణ పట్ల ప్రభుత్వం, వైద్యాధికారులు తగు శ్రద్ధ వహించి వివిధ వ్యాధులనుండి రక్షించ వలసిందిగా ప్రజలు సత్రిక్రియముంగా కోరుతున్నారు.

ప్రతిపక్షాల ఐక్యత భ్రమ మాత్రమే

తెలుగుదేశం పార్టీ అంతర్గత విభేదాలు రూపుమాపలేని ముఖ్యమంత్రి చిత్రిన్న సిద్ధాంతాలు గల ప్రతిపక్షాల ఐక్యతకు నారద్యం వహిస్తానన్నదని విద్దూరంగా ఉందని హుస్నాబాద్ మండల యూత్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ ముత్తినేని రాజేశ్వర రావు విమర్శించారు.

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని నియంతృత్వం సహించలేకనే నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ముద్రగడ ప్రభృతులు మరియు పార్లమెంటు సభ్యుడు చింతా మోహన్‌లు తిరుగుబాటు జెండానుఎగురవేసిన ఉదంతాన్ని ప్రసారమాధ్యమాలు ఎండగడుతూ వీరు పడుతున్నట్లుగా భ్రమపడుతూ కలగాపులగంగా నున్న ప్రతిపక్షాలను ఐక్యఫ్రంట్‌గా రూపొందిస్తానన్నదం, హాస్యాస్పదంగా యుందని అన్నాడు.

కళాశాల సీట్లు పెంచాలి

దేవరకొండ, ఆగస్టు 9 :

పదవతరగతి పరీక్షలలో ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కూడ, దేవరకొండ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ సీట్లు దొరకడంలేదని, ఈ కళాశాలలో అదనంగా ప్రతి సెషన్‌లోను 30 సీట్లు పెంచి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఎ.బి.వి.పి. పట్టణ అధ్యక్షుడు శ్రీ దామెర శ్రీనివాస్ కోరాడు. కళాశాలకు ప్రిన్సిపాల్‌లేని కారణంగా, కళాశాల అభివృద్ధిచెందడం లేదని, వెంటనే ఈ జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఆయన విజ్ఞప్తిచేశాడు.

విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

అనంతపురం, ఆగస్టు 9 :

జిల్లా యువజన నిరుద్యోగ కమిటీ ఎ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యపలుపు మేరకు అనంతపురం పట్టణములోని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజి, శారదా మహిళా డిగ్రీ కాలేజి, సాయిబాబా డిగ్రీ జూనియర్ కాలేజీలు, బాలికల జూనియర్ కాలేజి, 2 ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీలు, పాలిటెక్నిక్‌కు చెందిన దాదాపు 10 వేల మంది విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కాలేజి వద్ద నుండి వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు జిల్లా పరిషత్ చైర్మన్ వద్దకు ప్రదర్శన నిర్వహించి చైర్మన్‌నువిద్యార్థులు ఘెరావో చేశారు. సెప్టెంబర్ నెలలో 11 వందల టీచరు పోస్టులను భర్తీ చేయడానికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, జూన్‌వరకు బి.ఇ.డి పూర్తి చేసిన వారందరికి అప్లికేషన్లు పంపే వారికి కూడా అవకాశం కల్పించగలమని చైర్మన్, లింగరాజు హామీ యిచ్చిన తరువాత విద్యార్థులు ఘెరావోను విరమించారు.

జూనియర్, డిగ్రీ కాలేజీలలోనూ స్కూళ్లలోనూ, ఖాళీగావున్న లెక్చరర్ల, టీచర్ల స్థానాలను వెంటనేభర్తీ చేయాలని, ఉద్యోగ నియామకాలైన, క్రొత్త కళాశాలలు తెరవడం వైన విధించిన నిషేధాన్ని ఎత్తి వేయాలని, అవసరమైన ప్రాంతాలో జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని, డిగ్రీ కాలేజీలలో సీట్లు పెంచి అదనపు సెక్షన్లు ప్రారంభించాలని, వైన్సు కోర్టులు లేని కాలేజీలలో బి.ఎస్.సి. కోర్సులు వెంటనే ప్రారంభించాలని, సాయంకళాశాలల రద్దును ఉప సంహరించుకోవాలని, కాలేజీ విద్యార్థుల హాస్టల్ స్కాలర్‌షిప్పులు రు.250లకు పెంచిన ప్రయివేటు మరియు సహకార రంగములలో కళాశాలలు నిర్మించాలని, విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, హాస్టల్ గ్రాంట్లు పెంచాలని జి.వోను వెంటనే అమలు జరపాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా వున్న వేలాది ఉద్యోగాలను భర్తీ చేయాలని జి. వో. నం. 100ను ప్రభుత్వం రద్దు చేయాలని, జిల్లాలో చారి పరిక్రమలు నెలకొల్పాలని, నిర్మాణంలో వున్న నీటిపారుదల ప్రాజెక్టులను 1990 నాటికి పూర్తి చేయాలని కోరుతూ,అన్ని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ విద్యార్థుల తరగతులు బహిష్కరించినట్లు, జిల్లాలో ఇంకా గుంతకల్లు, గుత్తి, ధర్మవరం, కళ్యాణదుర్గం, ఉరవకొండలలోను, జిల్లాలోని ఇతర ప్రాంతాలలోను తరగతులు బహిష్కరణ జరిగినట్లు విద్యార్థి యువజన నిరుద్యోగ పోరాట కమిటీ కన్వీనర్ వై. విశ్వేశ్వర రెడ్డి, జిల్లా ఎ.ఐ.ఎస్.ఎఫ్. అధ్యక్షకార్యదర్శులు పి. నాగరాజు, పి. తేజోనాథ్‌లు తెలిపారు.

జిల్లా పరిషత్ చైర్మన్ ఘెరావో సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించిన పోరాట కమిటీ కన్వీనర్ వై. విశ్వేశ్వరరెడ్డి, ఎ.ఐ.ఎస్.ఎఫ్. కార్యదర్శులు తేజోనాథ్‌లు రాష్ట్రప్రభుత్వ పిచ్చిరుగ్లక్ విధానాలను తీవ్రంగా విమర్శించారు. జిల్లాలో వందల సంఖ్యలో టీచర్లు లేక పాఠశాలలు మూత పడుతుంటే, మరో వైపు వేలాది మంది ట్రైనింగ్ పూర్తి చేసిన వాడు నిరుద్యోగులుగా వున్నారని విమర్శించాడు. గత సంవత్సరం కూడా జిల్లా పరిషత్ వాడు పోస్టులు భర్తీ పేరిట 10,000 మంది నుండి అప్లికేషన్‌కు రు. 30లు చొప్పున 3 లక్షల రూపాయలు వసూలు చేసి, పరీక్షలు నిర్వహించకుండా నిరుద్యోగులను దోపిడీ చేశారని విమర్శించాడు. జిల్లా కేంద్రంలోనిడిగ్రీకాలేజీలో 50 మంది వరకు పర్మనెంటు లెక్చరర్లు లేని దాదాపు పరిస్థితి కొనసాగుతున్నదని, జిల్లాలోని అనేక జూనియర్, డిగ్రీ కాలేజీల పరిస్థితి అదే విధంగా వుందని వారు విమర్శించారు. గత సంవత్సరం అసిస్టెంట్ జూనియర్ లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయడానికి పరీక్షలు నిర్వహించి అప్లికేషన్ ఫీజుల పేరిట నిరుద్యోగులనుదోపిడీచేసి ప్రభుత్వం కొంటె చేయి చూపిందని వారు విమర్శించారు. ప్రభుత్వ తుగ్లక్ విధానం కారణంగా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుంటే నిరుద్యోగులకు సాధారణ పెట్టిస్తామనడం నిరుద్యోగులను అవమానించడమవుతుందని వారు విమర్శించారు. సమస్యలపై ప్రభుత్వము ఇదే వైఖరి అవలంబిస్తే భవిష్యత్తులో తీవ్ర పోరాటాలకు విద్యార్థులు సిద్ధంగా వుండాలని వారు పిలుపు నిచ్చారు.

పై కార్యక్రమాలకు ఎస్.కె.యూనివర్సిటీవిద్యార్థిచైర్మన్ క్రిష్ణయ్యసహాయ కార్యదర్శి మనోహరరెడ్డి డిగ్రీ జూనియర్ కాలేజీల చైర్మన్‌లు, జిలాన్, తిడుపతయ్య, విద్యార్థి నాయకులు నాగరాజు, మనోహరరెడ్డి, ఎ.ఐ.డి.ఎస్.ఓ నాయకులు గోవిందు,టీచర్ ట్రైనింగ్ సంఘం నాయకులు శ్రీరాములు, శ్రీనివాసులు తదితరుల నాయకత్వం వహించారు. పమ్మెలో భాగంగా పాలిటెక్నిక్ విద్యార్థులంతా ప్రభుత్వంతో తుదుప్పు తున్న ఒప్పందాలను అమలుపరచాలని కోరుతూ పాలిటెక్నిక్, విద్యార్థిచైర్మన్ బి.సత్యనారాయణరాజు,కార్యదర్శిమాధవ ప్రకాష్, పాలిటెక్నిక్ ఎ.ఐ.ఎస్.ఎఫ్. నాయకులు చిత్తరంజన్‌ల ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు తరగతులను బహిష్కరించారు.

గురువులకు శిక్షణ

అనంతపురం, ఆగస్టు 9 :

భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి అనంతపురంవారి ఆధ్వర్యమున శ్రీ సత్యసాయి బాలవికాస్ గురువుల శిక్షణ మరియు పునశ్చరణ తరగతులు జోనల్ స్థాయిలో (అనంతపురం, కడప, కర్నూలు) 31-7-88 1-8-88 తేదీలలో అనంతపురం శ్రీ సత్యసాయి కల్యాణ మండపములో జరిగింది. మొదటిరోజు షేడు సుబ్బయ్య పతకావిష్కరణ గావించిన పిమ్మట ఆనాటి సభకు డా. జె. హేమలత ప్రిన్సిపాల్ (శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లెర్నింగ్) అధ్యక్షత వహించారు. శ్రీ అనిల్ కుమార్ (శ్రీ సత్యసాయి సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు) ముఖ్య అతిథిగా పాల్గొని దీక్షోపన్యాసము చేశారు. శ్రీమతి ఎన్. రాణి రాష్ట్ర ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్) ప్రసంగించారు.

పరిచయ వాక్యాలు శ్రీమతి లక్ష్మీదేవమ్మ (రిజైర్డ్ డి.ఇ.వో.) పలికారు.

వందన సమర్పణ శ్రీ నాగరాజు గావించారు. శిబిరం ముగింపు సమావేశానికి శ్రీ జి.వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పూజ్యశ్రీ భూమానంద భారతి స్వాములు శిక్షణ పొందిన గురువులకు యోగ్యతాపత్రాలు అందజేశారు. పలువురు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలపై ప్రసంగించారు.

గురుపౌర్ణమి

అనంతపురం, ఆగస్టు 9 :

గురుపౌర్ణమి సందర్భంగా గతనెల 29వ స్థానిక శ్రీ విగ్నేశ్వర సహిత శ్రీ షిరిడీసాయిబాబా దేవాలయంలోని శ్రీ సత్యసాయి కల్యాణ మండపము నందు వ్యాసపారాయణము, ఏకాదశవార రుద్రాభిషేకములు, షిర్డీసాయి వ్రత వ్రతములు, సహస్రార్చన జరిగాయి. బ్రహ్మర్షి శ్రీ వేదమూర్తులైన ప్రసాద్ ఆధ్వర్యత్వమున గణపతి పూజలో చత కార్యక్రమాలు జరిగాయి. (వి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

1988 దీపావళి కథల పోటీ

మొత్తం బహుమతులు రు. 7,200/-

ముగింపు తేదీ : 10 సెప్టెంబరు, 1988

ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా దీపావళి కథల పోటీ నిర్వహిస్తున్నాము. గతంలో లాగే ఈ సంవత్సరం కూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఆరు కథలని అకారాది క్రమంలో ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి సంచిక, ఆ తరువాతి సంచికల్లో ప్రచురిస్తాము. అనంతరం పాఠకుల బాలట్ నిర్వహిస్తాము.

పోటీలో సంపాదకుని ఎన్నికలో వచ్చిన ఆరుకథలకీ ఒక్కొక్క దానికి రు. 700/- చొప్పున బహుమతి లభిస్తుంది. ఆ తరువాత పాఠకుల బాలట్‌లో మొదటి స్థానంలో వచ్చిన కథకి రు. 750/- అదనపు బహుమతిగా అంద జేస్తాము. బాలట్‌లో రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు. 650/- ; రు. 550/- వంతున అదనపు బహుమతులుగా ఇస్తాయి. మిగిలిన మూడు కథలకీ ప్రత్యేక బహుమతిగా ఒక్కొక్క దానికి రు. 350/- చొప్పున అందజేస్తాము.

పోటీలో సాధారణ ప్రచురణకి స్వీకరించిన కథలకి ఒక్కొక్క దానికి రు. 150/- వంతున వాటి ప్రచురణ జరిగిన తర్వాత ఇస్తాము.

నిబంధనలు

1. కథావస్తువు తెలుగువారి సామాజిక జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. కథ వ్రాతప్రతి పన్నెండు అరరాపు (ఎక్సర్‌సైజ్ నోట్ పుస్తకం పేజీకి రెట్టింపు) పేజీలకి మించి ఉండరాదు. కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్ పెన్‌తో రాయాలి. వ్రాత ప్రతిపై "1988 దీపావళి కథల పోటీకి" అని మొదటి పేజీ పైభాగంలో స్పష్టంగా రాయాలి.
3. అనువాదాలు, అనుసరణలు, కాపీ కథలు పంపరాదు. గతంలో ఇతర పత్రికలకి పరిశీలనకి పంపిన, ప్రచురింపబడిన, రేడియో, టి. వి. లలో ప్రసారం అయిన రచనలని పోటీకి పంప కూడదు. ఈ మేరకి రచయిత (త్రు)లు హామీ పత్రం రాసి వ్రాత ప్రతికి జతపరిచి పంపాలి. హామీ పత్రం లేని రచనలని పరిశీలించటం జరగదు. ఆంధ్ర పత్రిక సంస్థ ఉద్యోగులు, వారి బంధువులు ఈ పోటీలో పాల్గొనరాదు.
4. రచయిత (త్రు)లు కలం పేరుతో రాసినా, వారు తమ అసలు పే

'అడవిలో అర్ధరాత్రి'లో దివ్య, అరుణ

విదేశీ గుప్తధనం వెల్లడికి చట్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : విదేశీ అస్తులు, లెక్కలుపని బ్యాంకుఖాతాలు, విదేశీ బ్యాంకులలో దాచిన మొత్తాలను భారతీయులు వెల్లడిచేసేవిధంగా ఒక చట్టాన్ని తీసుకురావటం జరుగుతుందన్నది ఏడు ప్రతిపక్ష పార్టీలతో కొత్తగా ఏర్పాటైన ఫ్రంటు చేసిన వాగ్దానాలలో చోటు చేసుకున్నది.

ఫ్రంటు 71 సూత్రాల కార్యక్రమాన్ని ఆపార్టీ కన్వీనరు శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ సోమవారంనాడు జరిగిన విలేఖరుల సమావేశంలో విడుదల చేశారు.

ఫ్రంటు గనుక అధికారంలోకి వచ్చినట్లయితే ఈ ప్రతిపాదిత చట్టాన్ని గట్టిగా అమలు జరుపుతుందని ఆయన ప్రజలకు హామీ ఇచ్చాడు.

విదేశీబ్యాంకులలో భారత జాతీయుడు లేదా 'ప్రవాస భారతీయుడు కాని చట్టవిరుద్ధమైన థిపాటిట్లు చేసినట్లయితే అది జాతి వ్యతిరేకంగా పరిగణించడం జరుగుతుందని ఆయన ప్రకటించాడు.

ఎన్నికల ప్రణాళికలో పొందుపరచబడిన 71సూత్రాల కార్యక్రమంలో దూరదర్శన్, ఆకాశవాణికు స్వయం ప్రతిపత్తి కల్పించడం, రాష్ట్రాలకు వేర్వేరు టి.వి.ఛానెల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని కూడా వాగ్దానం చేయబడింది.

ఫ్రంటు వాగ్దానం

అన్ని స్థాయిల్లోనూ అవినీతిని రూపుమాపటం, పంజాబ్ సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనేందుకు సత్వరమే చర్యలు తీసుకోవటం, అన్ని కొనాలలో కేంద్ర, రాష్ట్ర సభ్యులను పునఃపరిశీలించటం వంటివి కూడా ఫ్రంటు వాగ్దానాలలో వున్నాయి.

ఊతీయ ఐక్యతను, సమగ్రతను, భద్రతను పటిష్టపరచేందుకు ఫ్రంటు కట్టుబడివుందని కూడా ఆ కార్యక్రమంలో నిర్దేశింపబడింది.

దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలించటం ద్వారా సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పడమే ఫ్రంటు ఆర్థికవిధాన లక్ష్యమని శ్రీ వి.పి. సింగ్ ప్రకటించాడు.

షెడ్యూలుకులాలు, తెగల వారిపైన మహిళలపైన అత్యాచారాలను నిరోధించేందుకు, మత వివాదాలు చోటుచేసుకోకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకునేందుకు ఫ్రంటు ప్రతిన బూనింది.

వ్యవసాయం, పరిశ్రమలకు ప్రాధాన్యత, వెనుకబడిన తరగతుల సంక్షేమం, పౌరహక్కుల పరిరక్షణ వంటివి కూడా ఫ్రంటు కార్యక్రమంలో వున్నాయి.

ప్రాజెక్టుల మంజూరుపై కేంద్రంపై ఒత్తిడి తెద్దాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9 : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల క్లియరెన్సు విషయంలోను భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వంపై రాజకీయపార్టీలు ఒత్తిడి తీసుకురావడానికి ప్రజా అందోళనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని అసెంబ్లీలో సి.పి.ఎం నాయకుడు శ్రీ ఎస్. రాఘవరెడ్డికోరాడు.

సోమవారం కొనసాగిన సభలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పద్దులపై జరిగిన చర్చలో శ్రీ రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం తరాలను లేవనెత్తుతున్నారని అడునెలల కొకసారి ప్రశ్నలు వేస్తున్నారని ఇందువల్ల ప్రాజెక్టుల వ్యయం పెరిగిపోతున్నదని అన్నాడు.

వివిధ రాష్ట్రాలలో ఇరిగేషన్ ప్రాజెక్టుల వల్ల ఎంతో మంది నిరాశ్రయులై లక్షలాది ఎకరాలు ముంపుకు గురవుతున్నప్పటికీ కేంద్రం అనుమతి ఇస్తున్నదని రాష్ట్రంలో మాత్రం క్లియరెన్సు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించాడు.

రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేవలం 300 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఏమూలకు సరిపోవని ప్రస్తుతం అమలు జరుగుతున్న ప్రాజెక్టులకు 5 వేల 300 కోట్ల రూపాయలు అవసరం ఉన్నదని మొత్తం రాష్ట్రంలోగల ప్రాజెక్టులకు 10 వేల కోట్ల రూపాయలు కావలసి ఉన్నదని ఈ విధమైన కేటాయింపులు చేస్తూంటే 30 సంవత్సరాలు అయినా ఈ ప్రాజెక్టులు పూర్తి కావని ఆయన అన్నాడు.

రాష్ట్రంలో ప్రాజెక్టులకు అవసరమైన 10 కోట్ల రూపాయలకు ఒకప్రణాళిక రూపొందించిన ప్రజా డబ్బు నేకరించాలని ఆయన అన్నాడు.

పోలవరం, ఇచ్చంపల్లి వంటి పెద్ద ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వం చేపట్టడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మిగిలిన ప్రాజెక్టులకు ఏడాదికి వేయి కోట్ల రూపాయలు చొప్పున కేటాయించి పది సంవత్సరాలలో పూర్తి చేయకపోతే రాష్ట్రానికి విముక్తిలేదని ఆయన అన్నాడు.

ప్రాజెక్టులకు కేటాయించిన నిధులను ఖర్చుచేయడంలేదని కడు వు ప్రాంతాలలో ప్రజలను ఆదుకోవలసిన ప్రాజెక్టులకు నిధులను తగ్గించకూడదని ఆయన అన్నాడు.

రాష్ట్రంలో వరదలవల్ల ఎంతో నష్టపోతున్నామని వరదలు నుంచి బయటపడాలంటే గోదావరి నదిపై ప్రాజెక్టులు నిర్మించుకోవాలని, విద్యుత్ రంగంపై ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించి థర్మల్ విద్యుత్‌కు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నాడు.

శాశ్వత కరువు నివారణకు చర్యలు తీసుకోవాలి

రాష్ట్రం శాశ్వత కరువుమండలంగా మారడం వల్లే ఇరిగేషన్ రంగానికి అధికంగా నిధులను కేటాయించాలనిఏడాదికి 1500 కోట్లరూపాయలు ఖర్చుచేయడానికి యంత్రాంగాన్ని సృష్టించు కోవలసిన అవసరమున్నదని సి. పి. ఐ. సభ్యుడు శ్రీ దేశిన చిన మల్లయ్య ఈ పద్దులపై జరిగినచర్చలోపాల్గొంటూ కోరాడు.

29 ప్రాజెక్టులకు 470 కోట్ల రూపాయలు కేటాయించి 215 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసారని ఇది రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వైఫల్యాన్ని స్పష్టచేస్తున్నారని ఆయన అన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను నిలబెట్టుకోలేక పోతున్నారని ఆయన అన్నాడు.



తమిళనాడు వర్కఖనలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, శ్రీమతి సోనియా తదితరులు త్యాగరాయ దేవాలయాన్ని సందర్శించి వస్తున్న దృశ్యం.

పెద్దనగరాలన్నింటా కూచిపూడి ఆర్ట్ అకాడమీ రజతోత్సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9 : భారతీయ ప్రాచీన నాట్యకళ కూచిపూడి నృత్యాన్ని ప్రపంచం నలుదికలా వ్యాపింపచేసిన కూచిపూడి ఆర్ట్ అకాడమీ రజతోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది.

ఈ అకాడమీ డైరెక్టర్ శ్రీవెంపటి చినసత్యం ఆదివారంనాడు పత్రికావిలేకరులతో మాట్లాడుతూ కూచిపూడి అకాడెమీ నెలకొల్పి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఢిల్లీ, హైదరాబాద్, బొంబాయి కలకత్తా, బెంగుళూరు నగరాలలో రజతోత్సవాలనునిర్వహిస్తున్నట్లు చెప్పాడు.

10వతేదీన శ్రీనివాసకళ్యాణం, 11వతేదీ బండాలిక, 12వతేదీన హరవిలాసం నృత్య నాటికలను ప్రదర్శిస్తున్నామని దాదాపు 50 మంది వివిధ రాష్ట్రాలకు చెందిన కూచిపూడినృత్య కళాకారులు ఈప్రదర్శనలలో పాల్గొంటున్నారని ఆయన తెలిపాడు.

మద్రాసులో నిర్వహించే నృత్య నాటిక ప్రదర్శనలను రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్ ప్రారంభిస్తారనిఆయన చెప్పాడు. ఇటీవల ఈ ప్రదర్శనలను ఢిల్లీలో నిర్వహించామని ఆయన తెలిపాడు.

మద్రాసులో కూచిపూడి ఆర్ట్ అకాడమీ భవనానికి మాజీ ముఖ్యమంత్రి ఎం.జి.ఆర్. 25 లక్షల రూపాయల విలువగల స్థలాన్ని 5 లక్షల రూపాయల కిచ్చారని ఆయన తెలిపాడు.

తమ అకాడెమీలో శిక్షణ పొందిన నర్తకీమణులు, నృత్య కళాకారులు వివిధ దేశాలలో కూచిపూడి నృత్య శిక్షణ సంస్థలను నెలకొల్పారని ఆయన చెప్పాడు.

హిందీ చలనచిత్రతారలు హేమమాలిని, రేఖ, తెలుగు సినీతారలు మంజుభార్గవి, చంద్రకళ, ప్రభ తదితరులు తమ అకాడమీలో కూచిపూడి నృత్యాన్ని నేర్చుకున్నారని ఆయన తెలిపాడు.

ఇప్పటివరకు 12 నృత్య నాటికలను తమ అకాడెమీ రూపకల్పనచేసిందని ఆయన తెలిపాడు.



16 నుంచి అసెంబ్లీవద్ద వైఎస్. నిరాహారదీక్ష

కడప, ఆగస్టు 9 : పైలవరం రిజర్వాయర్ నుండి చిత్రావతి డ్యాలెస్సింగ్ రిజర్వాయర్‌కు పంపింగ్ పథకం ద్వారా, నీటి వరదా చేసి చిత్రావతి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 20 టి. యం. సి. లకు పెంచుతామని ముఖ్యమంత్రి ఇటీవల వాగ్దానం చేసి, తరువాత దాని విషయమే ప్రస్తావించలేదని, పంపింగ్ పథకం కోసం ప్రభుత్వం ప్రాథమిక సర్వే కూడా పూర్తి చేసినా ఆ విషయంగా ఎటువంటి చర్యలు కైకొనలేదని, ఆగస్టు 15వ తేదీలోగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వకుంటే తాము 16వ తేదీ నుండి అసెంబ్లీ ఎదుట నిరాహారదీక్షను ప్రారంభిస్తామని, పులివెందుల కాసన సభ్యులు డా. వై. యస్. రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని హెచ్చరించారు.

పైలవరం నుండి 45 కిలోమీటర్ల దూరం, దాదాపు 300 మీటర్ల ఎత్తు వున్న చిత్రావతి రిజర్వాయరు పంపింగ్ ఏర్పాటు ఖర్చులో కూడుకొన్నదని రాష్ట్ర కార్మిక మంత్రి వ్యాఖ్యానించడం విడ్డూరంగా వుందని, మహబూబ్ నగర్‌లో 58 కిలోమీటర్ల పొడవు 6.600 మీటర్ల ఎత్తున పంపింగ్ పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతి ఎలా ఇవ్వగలిగారని ఆయన సూటిగా ప్రశ్నించాడు.

పులివెందులలో ఇటీవల జరిగినరైతు సదస్సులో ప్రసంగిస్తూ, తాము నిరాహార దీక్ష చేపట్టే సమయానికే పులివెందులలో ఒక గ్రామ పంచాయతీకి చెందిన పన్నెండు మంది రైతులు నిరాహార దీక్షలో పాల్గొంటారని, తుమ్మలూరు విషయంగా డా. మైసూరారెడ్డి కూడా తమతో పాటు నిరాహార దీక్షలో పాల్గొంటారని శ్రీ వై. యస్. తెలిపాడు.

వై. సదస్య సంబంధంగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో రైతు సదస్సుకు 92 పంచాయతీల నుండి వెయ్యి మంది రైతు ప్రతినిధులు హాజరు కాగా అడుగుడు మండలాధ్యక్షులు సర్పంచులు రైతు సదస్సులో పాల్గొన్నారు. (వి)

పోస్టు మార్టం సౌకర్యం కల్పించాలి

తుంగతుర్తి, ఆగస్టు 9 : తుంగతుర్తి మండల కేంద్రంలో పోస్టుమార్టం సౌకర్యం లేనందు వల్ల పోలీసులు అనేకఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది, ఒకప్పటి తాలూకా కేంద్రమయిన తుంగతుర్తి పరిధిలో లక్షకు పైగా జనాభా వున్నప్పటికీ శవపరీక్ష సౌకర్యం ఇంతవరకు కల్పించలేదు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోస్టుమార్టం కోసం గది నిర్మించినప్పటికి అది నిరుపయోగంగానే మిగిలిపోయింది. శవపరీక్ష కోసం తుంగతుర్తికి 50 కి.మీ దూరంలో వున్న సూర్యాపేటకు వెళ్ళాల్సివస్తుంది.

కడప తుంగతుర్తిలో పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్రలో ప్రభుత్వరంగ సంస్థలకు లైసెన్సులు: వెంగళరావు

న్యూఢిల్లీ, ఆగస్టు 9.: 1987 జనవరి నుండి 1988 జూన్ వరకు ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలోని ప్రభుత్వ రంగంలో వున్న 14 పరిశ్రమలకు లైసెన్సు లివ్వడం జరిగిందని పరిశ్రమల మంత్రి శ్రీ జె వెంగళరావు నేడు రాజ్యసభలో వెల్లడించాడు.

దేశం మొత్తం మీద 1,409 పరిశ్రమలు నడుపుకోవడానికి అమోదం (నీటిలో 210 ప్రభుత్వ రంగంలోవి) తెలిపామని, 642 పారిశ్రామిక లైసెన్సులు(89 ప్రభుత్వ రంగంలో వున్నవి) మంజూరు చేశామని ఆయన తెలిపాడు.

దేశం మొత్తం మీద మహారాష్ట్రలో ఎక్కువ పరిశ్రమలు స్థాపించుకోవడానికి(205) అమోదం తెలిపామని, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్(146) గుజరాత్(100) తమిళనాడు(162), కర్ణాటక(111) ఉత్తర ప్రదేశ్. (165) లకు ఈ అవకాశం ఇచ్చామని శ్రీ వెంగళరావు వివరించాడు. అదే విధంగా లైసెన్సు పొందిన పరిశ్రమల్లో కూడా. మహారాష్ట్రదే అగ్రస్థానమని (128) శ్రీరావు తెలిపాడు.

గతంలో కంటే వైద్య పరికరాల తయారీ ఎక్కువగా జరుగుతోందని పరిశ్రమల మంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు. వీటి తయారీకి ఎమ్.ఆర్.టి.పి. ఫెరా చట్టాలనునుపయోగించి విదేశీ సంస్థలతో ఒప్పందం చేసుకోవడానికి అమోదపత్రాలు ఇచ్చామని శ్రీవెంగళరావు తెలిపాడు.

రిలయెన్స్‌కు లైసెన్సు ఇవ్వలేదు

రిలయన్స్ పెట్రో కెమికల్ సంస్థ నెలకొల్పదలచిన పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌కు లైసెన్సు ఇవ్వలేదని పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలిపాడు. అదేవిధంగా ఈ సంస్థకు చెందిన దిగుమతులను ఇంకానిర్ణయించలేదని ఆయన చెప్పాడు.

విదేశాలలోవున్న భారతీయులు మన దేశంలో పరిశ్రమలు స్థాపించుకోవడానికి 1985-88 మధ్య కాలంలో 158 అమోదన పత్రాలు ఇచ్చామని శ్రీ వెంగళరావు మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు. మొత్తం 323 దరకాస్తులురాగా వాటిలో పైన చెప్పిన 158కే అమోదం తెలిపామని, ఇటీవల మరో 5 దరకాస్తులురాగా వాటిని పెండింగ్‌లో వుంచామని శ్రీ రావు తెలిపాడు.

వైశ్యవాడు తేదీలను ప్రకటించాలి

హుస్నాబాద్, ఆగస్టు 9 : ఇటీవల ఒక పత్రికలో బి. ఇ. సుబ్రమణ్యం వైశ్యనాథు జరిపిస్తామని ప్రకటించాడు. సుబ్రమణ్యం తీసుకున్న నిర్ణయం హర్షించదగినదని వెంటనే తేదీలను ప్రకటించవలసిందిగా దీమదేవరపల్లి మండల ఆర్య వైశ్య కార్యవర్గ సభ్యులు భూపతి అంజయ్య, చిదర్ శివకుమార్‌లు ఒక ప్రకటనలో కోరారు.

తుంగతుర్తిలో 5గురు మృతి

తుంగతుర్తి, ఆగస్టు 9 : నల్లగొండజిల్లా తిర్మలగిరి మండలంలో అతిసార వ్యాధిలో వాంతులు విరేచనాలతో బుధవారం మరణించాడు. అతులప్రాయుడు (10) పైదులనర్సయ్య (50) కొమ్ము లింగయ్య (40) సాయిబూబి(25) పచికంటిలక్ష్మి(20) మరణించారు.

తిరుమలగిరిలో అతిసార వ్యాధి ఉధృతమవుతుందని సమాచారం సలైమంది వరకు అనారోగ్యములో బాధపడుతున్నారని సర్పంచు శ్రీ సంకేపల్లి పద్మావతిరెడ్డి తెలిపారు. గ్రామ పంచాయితీలో సుమారు నాలుగువందల మంచినీటి బావులలో పౌడరు వేసినట్లు తెలిపారు. వ్యాక్సిన్ మందు సరఫరా చేసి చాలా మంది ప్రజలకు ప్రాథమిక హెల్త్ సెంటర్ డాక్టరు సహాయంతో ఇచ్చినట్లు తెలిపారు.

వ్యాధి నివారణకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

8 వేల సీల్ చేపల మృతి

స్టాక్‌హోం, ఆగస్టు 9 : ఉత్తరయూరప్‌లో జలచరాలలో ప్రత్యేకించిన 4700 సీల్‌చేపలు చనిపోయి ఒడ్డుకు చేరినట్లు కనుగొన్నారు. గత ఏప్రిల్‌లో ఇలా చేరిన 4700 చేపల గురించి వెనెస్కో ఒక పత్రిక పేర్కొంది. దీనితోపాటు మరో 2 వేల సీల్‌చేపలు పశ్చిమజర్మనీలోని హాలెండ్ సముద్ర తీరానికి చేరాయని పత్రిక వివరించింది. గత వారం నార్వేగాన్ సముద్ర తీరంలో 1200 చేపలు కొట్టుకువచ్చినట్లు తెలిసింది. సముద్రగర్భ నిపుణులు ఈ చేపలు అంతరించడానికి గల కారణాలను పరిశోధిస్తున్నారు.

బల్గేరియాలో పర్యటించిన బాలలకు స్వాగతం

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : బల్గేరియాలోని సోఫియా పట్టణంలో గతనెల 10 నుండి 20 తేదీ వరకు "యూనెస్కో" ఆధ్వర్యంలో నిర్వహించబడిన బాలల అంతర్జాతీయ శాంతి సంప్రీతి సంఘ ఉత్సవాలలో పాల్గొని వచ్చిన 10 మంది బాల బాలికలకు బుధవారంనాడు అపూర్వ స్వాగతం లభించింది. బాలభవన్ సొసైటీ, బల్గేరియా సాంస్కృతిక సంస్థల సంయుక్త నిర్వహణలో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. మిత్ర దేశాల మధ్య ప్రజల స్నేహం, సంప్రీతి భావం ఎలా ఉండాలన్న విషయాలు ఈ ఉత్సవాలలో పిల్లలకు వివరించారని బాలభవన్ డైరెక్టర్ శ్రీమతి పద్మావతి. బల్గేరియా సాంస్కృతిక సంస్థ డైరెక్టర్ శ్రీమతి గియోర్‌చేవాలు పేర్కొన్నారు. ఆ పది మంది పిల్లలు తమ పర్యటన అనుభవాలను వివరించారు.

రైల్వే భద్రత పౌరవిమాన శాఖదట !

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : రైల్వే భద్రతా కమిషనర్లు పౌర విమానయానశాఖ అధ్వర్యంలో పని చేయాల్సివుంటుందనే వార్త లోక్‌సభలోని పలువురు సభ్యుల్ని ఆశ్చర్యపరచింది.

రైలు ప్రమాదాలు సంభవించినపుడు రైల్వేభద్రతా కమిషనర్లు సమర్పించే నివేదికలపై చర్చ జరుగుతున్న సమయంలో శ్రీ ఎ. శ్రీనివాసప్రసాద్ అనే సభ్యుడు వేసిన ప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానమివ్వాల్సివుండగా పౌర విమాన మంత్రి సమాధానమివ్వడంతో శ్రీ ప్రసాద్‌తోసహా పలువురు సభ్యులు ఆశ్చర్యపోయారు.

రైల్వేభద్రతా కమిషనర్లు తమశాఖ క్రిందికి వస్తారని, వారిని రైల్వేల నుండి స్వతంత్రులుగా వుంచడంకోసం తమ శాఖ క్రిందికి తెచ్చామని పౌర విమానయాన మంత్రి శ్రీ శివరాజ్ పాటిల్ తెలిపాడు.

కన్పించుటలేదు

జగన్నాథం కృష్ణమూర్తి, వయసు 17 సం.ఉ సుమారు 4.9" ఎత్తు, బక్కపల్చగా దాదాపుగా, మూగపిల్లవాడు, కుడికన్ను కొంచెం పెద్దదిగా వుంది కంటిక్రింద మచ్చలాగా వుంటుంది. ఇంటినుండి వెళ్లిపోయి సంవత్సరం పైన కావచ్చింది. ఈ పైన గుర్తుదొరగల ఫోటోలోని (8 సం. వయసుది) పిల్లవాని అచూకీతెలిపి అప్పజెప్పిన తగిన బహుమతి ఇవ్వబడును

తండ్రి : జగన్నాథం లాభపులు, టీవర్‌మన్ గూడ్సుయార్డ్ ట్రాఫిక్ రైల్వే, ఆఫీసు, విజయవాడ, తల్లి: జగన్నాథం ఆదిలక్ష్మి, నెహ్రూనగర్, కృష్ణలంక, దసరదుర్గమ్మ కొత్తవీధి దగ్గర, విజయవాడ,

రేపటి నుండి 14వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

సుదర్శన్ 70mm ఏ/సి ప్రతిరోజూ 4 ఆటలు
రాఘవేంద్ర ఏ/సి మల్కాజ్‌గిరి 10-30 1-30 5-30 8-30
ఆనంద్ ఏ/సి నికింద్రాబాద్ 11-15 2.15 6-15 9-15
శోభన ఏ/సి బాలానగర్ 11.00 2-15 6.00 9.00
మేనక లాల్‌దర్వాజ
యాదగిరి 70mm సంతోషనగర్ 11-00 2-15 6-00 9-00
మీరా ఏ/సి కైరతాబాద్ 9-00
కోణార్క్ 70mm ఏ/సి దిల్‌సుఖ్‌నగర్ 11-45 3-00 6-45 9-45
శ్రీరమణ ఏ/సి అమీర్‌పేట 9-45
సరోజ్ ఏ/సి హైదరాబాద్ 11-45 3-00
సత్యం 70mm ఏ/సి అమీర్‌పేట 6-45 9-45
శ్రీదేవి ఏ/సి చిలకలగూడ 12-00 3-00 7-00 10-00
జ్యోతి ఏ/సి మచిలీపట్నం ప్రతి రోజూ 4 ఆటలు 15-8-88 సోమవారంనుండి
కుమార్ 70mm ఏ/సి కాచిగూడ (రోజూ మ. 1.00 గంటకు)
మంజూ ఏ/సి నికింద్రాబాద్ రోజూ ఉ. 11-00 గంటలకు
జెమిని ఏ/సి వరంగల్
నవీన్ వరంగల్
అశోక్ ఏ/సి హనుమకొండ
శ్రీనివాస ఏ/సి ఖమ్మం
రాఘవమహల్ ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్ : నేటినుండి సుదర్శన్ 70ఎంఎం ఏ/సిలో 11-00గంటల నుండి మ. 1గంట వరకు సా. 4-00 నుండి 5.00 గంటల వరకు కలదు.

- నైజాం : శ్రీ వెంకట్రావు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : 68092, 68037

బుధవారం 10-8-88

ఉ. 7-00 ఉదయం ప్రసారాలు
9-00 పాఠశాల
మ. 12-45, 4-00 యు. జి. సి. ప్రోగ్రాం
సా. 6-00 శ్రీ ఎ. వి. ఎన్. కృష్ణారావు గాత్రం
6-25 హెల్త్ క్విజ్
6-35 లలిత గీతాలు
6-45 రైతుల కార్యక్రమం
7-00 బాల సంగీత సుధ
చేబ్రోలు రాయప్రోలు స్వర్ణ భేరీ సంగీత కాకాండికి
7-30 తెలుగు వార్తలు
7-45 డ్రిల్లింగ్ కార్పొరేషన్ ఎం. డి.తో ఇంటర్వ్యూ
8-05 చిత్రహార్
8-40 హిందీ వార్తలు
9-00 అమీర్ ఖుస్రూ
9-30 ఇంగ్లీష్ వార్తలు
9-45 సంసాద్ సమాచార్
10-00 అవరణ శాస్త్రం
10-30 పార్లమెంటు వార్తలు
10-40 స్వామి శివానంద
11-15 ప్రముఖ వార్తలు